
EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్

2009

అందరికీ విద్య

# సారాంశం

## అసమానతలను అధిగమించడం: పాలన ఎందుకు ముఖ్యం



UNESCO

United Nations
Educational, Scientific and
Cultural Organization

# అసమానతలను అధిగమించడం: పాలన ఎందుకు ముఖ్యం

# సారాంశం

యునెస్కో ప్రచురణ

ఈ నివేదిక అంతర్జాతీయ సముదాయం తరపున యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన స్వతంత్ర ప్రచురణ. ఇది నివేదిక బృందం సభ్యులు. అనేక మంది ఇతరులు, సంస్థలు, ఏజెన్సీలు, ప్రభుత్వాల సమిష్టి కృషితో రూపొందింది.

ఈ ప్రచురణలో ఉపయోగించిన హోదాలు, విషయ సమర్పణ ఏదైనా దేశం, భూభాగం, నగరం, ప్రాంతం లేదా వాటి ప్రభుత్వాలు లేదా సరిహద్దులు లేదా ఎల్లల గుర్తింపు గురించి యునెస్కో తరపున ఏ విధమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నట్లు సూచించవు.

ఈ సారాంశంలో వ్యక్తీకరించిన అభిప్రాయాలు, సమర్పించిన వాస్తవాలు, వాటి ఎంపిక విషయంలో EFA గ్లోబల్ మానిటరింగ్ టీమ్‌దే బాధ్యత. అవి యునెస్కోవి కాకపోవచ్చు. వాటిపై ఆ సంస్థ కట్టుబడిలేదు.

EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ టీమ్

డైరక్టర్
కెవిన్ వాట్కిన్స్

సమేర్ అల్- సమర్రై, నికోల్ బెల్లా, ఆరోన్ బెన్నవోట్, ఫిలిప్ మార్క్ బోవాలీబ్నిట్జ్, మారియేలా బొనొమో, ఫదీలా కైలాడ్, అలీనస్ క్లీనస్, సింథియా గుట్మాన్, యానాహాస్, జూలియా హీన్, కీట్ హించ్ లిఫ్, డిడెరిక్ డెజోంగ్, లైలా లూపిన్, ఇసబెల్లె మెర్కోవిచ్, పాట్రిక్ మాంజురిడెన్, క్లాడీన్ ముకీస్వా, యుల్రికా పెప్లర్ బ్యారీ, పౌలా రాజ్కిక్, పౌలీన్ రోజ్, సుహోద్వరీన్

ఈ నివేదిక గురించి అధిక సమాచారం కోసం దయచేసి సంప్రదించండి.
ద డైరక్టర్
EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ టీమ్
కె/ఆ యునెస్కో,
7, ప్లేస్ డిఫోంటెనాయ్, 75352, ప్యారిస్-07, ఎస్‌పి, ఫ్రాన్స్
ఈమెయిల్: efareport@unesco.org
ఫోన్: +33 1 45 68 10 36
ఫ్యాక్స్: +33 1 45 68 56 41
www.efareport.unesco.org
ED.2008/WS/51

**EFA గ్లోబల్ మానిటరింగ్ ఇంతకు ముందు నివేదికలు**
2008: ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ బై 2015 - విల్ వి మేక్ ఇట్?
2007: స్ట్రాంగ్ ఫౌండేషన్స్ - ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్
2006: లిటరసీ ఫర్ లైఫ్
2005: ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - ద క్వాలిటీ ఇంపరేటివ్
2003/4: జెండర్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్-ద లీప్ టు ఈక్వాలిటీ
2002: ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - ఈజ్ వరల్డ్ ఆన్ ట్రాక్?

యునైటెడ్‌నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్
ద్వారా 2008లో ప్రచురించబడింది.
7, ప్లేస్ డిఫాంటెనాయ్, 75352 ప్యారిస్ - 07 ఎస్‌పి, ఫ్రాన్స్
గ్రాఫిక్ డిజైన్: సిల్వైన్ బెయన్స్
లేఅవుట్: సిల్వైన్ బెయన్స్
మొదటి ముద్రణ: 2008

© యునెస్కో 2008
న్యూఢిల్లీలో ప్రచురించబడింది
ఇడి-2008 / డబ్ల్యుఎస్ / 51

# ముందుమాట

2015 నాటికి అందరికీ విద్య (EFA) సాధించాలని అనేక ప్రపంచ దేశాలు నూతన శతాబ్ది ఆరంభ సమయంలో నిబద్ధత చూపినప్పుడు, EFA లక్ష్యాలు కాలపరీక్షకు తట్టుకొని నిలబడగలుగుతాయన్న నమ్మకంతోనే వారు అలా చేశారు.

అవి మార్పు చూపడం ఆరంభించాయి. సార్వత్రిక ప్రాథమిక విద్య, లైంగిక సమానత్వం దిశలో ప్రపంచంలోని అనేక పేద దేశాలలో గణనీయమైన ఫలితాలు నమోదయ్యాయి. అయితే గమ్యం ఇంకా దూరంగానే ఉంది. చాలా దేశాలలో ప్రగతి చాలా నెమ్మదిగా, అనేక అసమానతలతో ముందుకు సాగుతోంది. కీలకమైన కొన్ని లక్ష్యాలను సాధించలేకపోవచ్చునే ప్రమాదం పొంచి ఉన్నట్లు ప్రస్తుతం స్పష్టంగా తెలుస్తోంది. ఆ ప్రమాదాన్ని పారదోలడం ముఖ్యం. ఎందుకంటే విద్య కేవలం ప్రాథమిక మానవ హక్కు మాత్రమే కాదు, అది మాతా శిశు ఆరోగ్యాన్ని, వ్యక్తిగత ఆదాయాలను, పర్యావరణ నిరంతరాయ అభివృద్ధిని, ఆర్థిక పెరుగుదలను మెరుగుపరచడానికి ప్రగతిని సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలవైపు నడపించడానికి ఎంతో కీలకమైనది.

EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ ఏడవ ఎడిషన్ ప్రభుత్వాలకు, దాతలకు, అంతర్జాతీయ సముదాయాలకు ఒక హెచ్చరిక చేస్తోంది. ప్రస్తుత తీరుతెన్నులతో 2015 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించలేము. చాలా మంది పిల్లలకు ఎంత నాసిరకం విద్య లభిస్తోందంటే స్కూళ్ల నుండి బయటపడే వరకు కూడా వారికి కనీస అక్షరాస్యత సంఖ్యాజ్ఞన నైపుణ్యాలు ఒంటబట్టడం లేదు. సంపద, లింగం, స్థలం, జాతి, ఇతర ప్రతికూలతల సూచికలలో లోతుగా పాతుకుపోయిన అసమానతలు విద్య ప్రగతికి ప్రధాన అవరోధాలుగా ఉన్నాయి. ప్రపంచదేశాల ప్రభుత్వాలు అందరికీ విద్య గురించి చిత్తశుద్ధితో ఉన్నట్లయితే ఈ అసమానతలను ఎదుర్కోవడంలో అవి మరింత చిత్తశుద్ధిని కనబరచాలి.

పెరుగుతున్న అసమానతలను తొలగించడంకోసం సమానత్వాన్ని EFA ఎజెండాకు కేంద్రబిందువుగా చేయాలని ఈ నివేదిక అంటోంది. ఆర్థిక, పాలన సంస్కరణలకు కీలక పాత్ర ఉంది. వర్ధమానదేశాలు ప్రాథమిక విద్యపై తగినంత ఖర్చు పెట్టడంలేదు. దాతలు తమ వాగ్దానాలను నిలబెట్టుకోవడంలేదు. విద్యకు అందుతున్న సహాయం పెరగకపోవడం అనేది అనేక దిగువ ఆదాయ దేశాలలో విద్యకుగల అవకాశాలను దెబ్బతీసే ఆందోళనకరమైన అంశం. EFAను సాధించాలంటే దీనిలో తప్పక మార్పు రావాలి. అయితే సమానత్వం లేకుండా ఆర్థిక నిధులు అందజేయడంవల్ల అణగారిన, బలహీన వర్గాలకు ప్రయోజనం లభించదు. ప్రపంచంలో బడికి పోని పిల్లలు, 77 కోట్ల 60 లక్షల మంది వయోజన నిరక్షరాస్యులకు అందరికీ విద్య వల్ల ప్రయోజనం లభించాలంటే విద్యా విధానంలో పేదల పక్షపాత వైఖరిని తప్పక పాటించాలి.

ప్రతికూలతల చక్రాన్ని ఛేదించి, అందుబాటును మెరుగుపరిచి, ప్రమాణాలను మెరుగుపరిచి, పాల్గొనడం, జవాబుదారీతనాలను పెంపొందించే ప్రభుత్వ విధానం, ప్రభుత్వ సంస్కరణలను కొన్నింటిని ఈ నివేదిక సమర్పిస్తుంది.

సెప్టెంబర్ 2008లో సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలపై ఐక్యరాజ్యసమితి ఉన్నత స్థాయి కార్యక్రమంలో ప్రపంచ నాయకులు, భాగస్వాములు పేదరిక నిర్మూలన లక్ష్యాలు సాధించడంలో విద్య పోషించే కీలకపాత్రను నొక్కిచెప్పి, అదనపు వనరులను అందజేస్తామని హామీలు ఇచ్చారు. ప్రపంచ బాలలందరికీ విద్య అనేది వాస్తవంగా మారుతోన్నప్పుడు ప్రభుత్వాలు, దాతలు ఈ నిబద్ధతలపై వెనుకడుగు వేయరాదు.

EFA లక్ష్యాల దిశగా జరుగుతోన్న ప్రగతిని యేటా గమనించే నివేదిక, నేటి ప్రపంచంలో విద్యస్థితిగతులపై సమగ్ర సమీక్ష అందజేస్తుంది. పిల్లలు, యువత, వయోజనులందరికీ చదువుకోవడానికి సమాన అవకాశాలను అందించడం కోసం క్లిష్టమైన సమస్యల విశ్లేషణను నేర్చుకున్న, పాఠాలను, సిఫారసును దేశ, అంతర్జాతీయ విధాన రూపకర్తలకు ఈ నివేదిక అందజేస్తుంది. 2015 దిశలో మనం సగం దూరం దాటేశాము. డయాగ్నోసిస్ స్పష్టంగా ఉంది. అత్యంత సమస్యాత్మకమైన విద్యాసవాళ్ల వ్యూహాలు సుస్పష్టంగా ఉన్నాయి. ఈ అధికారిక వార్షిక నివేదిక ప్రచురించడం ద్వారా యునెస్కో, EFA దిశగా జరుగుతున్న ప్రయత్నాలను సమన్వయం చేయవలసిన బాధ్యతగల ఐక్యరాజ్య సమితి సంస్థగా, 2015 గమ్యంవైపు సరైన దిశలో నడిపించడానికి తగిన సమాచారాన్ని అందించి, విధానాన్ని ప్రభావితం చేస్తుంది.

కొయిషిరో మత్సురా

# EFA నివేదిక 2009

# ముఖ్యాంశాలు

## ప్రధాన సందేశాలు

- 2000లో డకార్‌లో అంతర్జాతీయ సముదాయం EFA లక్ష్యాలపట్ల తన నిబద్ధతను ప్రకటించినప్పటి నుండి వాటిలో కొన్నింటి సాధన దిశలో గణనీయమైన ప్రగతి కనబడింది. రాజకీయ నాయకత్వం, ఆచరణాత్మక విధానాలు మార్పు తేగలవని ప్రపంచంలో కొన్ని అతిపేద దేశాలు నిరూపించాయి. అయితే డకార్ లక్ష్యాల సాధనలో ప్రపంచం ఇంకా వెనుకబడే ఉంది. పిల్లలను బడికి పంపడం, ప్రాథమిక విద్య, ఆ తరువాతి చదువుల విషయంలో ఇంకా చేయవలసినదెంతో ఉంది. విద్య నాణ్యతపట్ల, నేర్చుకోవడం పట్ల మరింత దృష్టిసారించాలి.

- ఆదాయం, లింగం, ప్రదేశం, జాతి, భాష, వైకల్యం, ఇతర ప్రతికూలతల సూచికల ఆధారంగా నెలకొన్న అసమానతలను ఎదుర్కోవడంలో ప్రభుత్వాల వైఫల్యం EFA లక్ష్యాల సాధన దిశలో ప్రగతిని నీరుగార్చింది. సమర్థవంతమైన విధాన సంస్కరణల ద్వారా ఈ అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోనట్లయితే EFA వాగ్దానాలు కల్లలవుతాయి.

- సుపరిపాలన విద్యలో జవాబుదారీతనాన్ని పటిష్టపరచి, పాల్గొనడాన్ని పెంపొందించి, అసమానతలను తగ్గిస్తుంది. అయితే పాలన సంస్కరణల ప్రస్తుత ధోరణులు సమానత్వానికి తగిన ప్రాధాన్యాన్ని జోడించడంలో విఫలమవుతున్నాయి.

## ఆరు EFA లక్ష్యాలపై ప్రగతి

### లక్ష్యం 1 - బాల్యం ఆరంభంలో సంరక్షణ - విద్య

- పిల్లల్లో పోషకాహార లోపమనేది ప్రపంచమంతటా వ్యాపించిన ఒక మహమ్మారి. ప్రతి ముగ్గురు 5 సంవత్సరాలలోపు పిల్లల్లో ఒకరు దీనికి గురవుతున్నారు. ఇది వారి నేర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. పిల్లల్లో పోషకాహార లోపం, అనారోగ్యం సమస్యను ఎదుర్కోవడంలో మందగమనంతో సాగుతున్న ప్రగతి - ముఖ్యంగా - ఉపసహారా ఆఫ్రికా, దక్షిణాసియాలలో - సార్వత్రిక ప్రాథమిక విద్య దిశగా ప్రగతికి అవరోధం కలిగిస్తోంది.

- ప్రీ-స్కూలు సంవత్సరాలలో పిల్లల క్షేమాన్ని సూచించే ప్రగతి సూచికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుత పోకడలు కొనసాగినట్లయితే శిశుమరణాలు, పోషకాలు విషయంలో సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలలో పేర్కొన్న అభివృద్ధి లక్ష్యాలను ఎంత మాత్రం సాధించలేము.

- ప్రపంచంలో విద్యను అందించడంలో ఉన్న భారీ తారతమ్యాలు ప్రపంచంలోని అతిపేద, అతి ధనిక పిల్లలను విభజిస్తూనే ఉంటాయి. 2006లో అభివృద్ధి చెందిన దేశాలల్లో ప్రీ-ప్రైమరీ స్కూల నమోదు నిష్పత్తులు సగటున 79% ఉండగా, వర్థమాన దేశాలలో 36% ఉన్నాయి. ఉప సహారా ఆఫ్రికాలో ఇది కేవలం 14%గా నమోదైంది.

- ప్రపంచంలోనున్న తేడాలు దేశాల లోపల ముఖ్యంగా అతి సంపన్న, అతిపేద పిల్లల మధ్య తేడాలను మరింత పెంచాయి. కొన్ని దేశాలలో 12% అతి సంపన్న కుటుంబాలకు చెందిన పిల్లలకు, ప్రీ-స్కూల్ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశాలు ఐదు రెట్లు ఎక్కువగా ఉన్నాయి.

### లక్ష్యం 2 - సార్వత్రిక ప్రాథమిక విద్య

- వర్థమాన దేశాలలో సగటు నికర నమోదు నిష్పత్తులు డకార్ నుండి పెరుగుతున్నాయి. 1999 నుండి 2006 మధ్య ఉపసహారా ఆఫ్రికాలో సగటు నికర నమోదు నిష్పత్తి 54% నుండి 70% కి పెరిగింది. డకార్ ముందటి దశాబ్దంలో వార్షిక పెరుగుదలతో పోలిస్తే ఇది ఆరురెట్లు ఎక్కువ. దక్షిణ, పశ్చిమ ఆసియాలలో కూడా ఇది 75% నుండి 86% నికి పెరిగింది.

- 2006లో దాదాపు 7 కోట్ల 50 లక్షల మంది పిల్లలు. 55% బాలికలు బడికి వెళ్లలేదు. ఇది ఉపసహారా ఆఫ్రికా జనాభాలో దాదాపు సగం. ప్రస్తుత పోకడలను బట్టి చూస్తే సార్వత్రిక ప్రాథమిక విద్యకు లక్ష్యంగా నిర్థారించిన 2015 నాటికి కూడా లక్షలాది మంది పిల్లలు బడికి వెళ్లలేరు. 2006లో బడికి వెళ్లని 134 దేశాలకు చెందిన దాదాపు 2/3 వంతు మంది పిల్లల ఆధారంగా అంచనాలు వేయగా 2015 నాటికి ఈ దేశాలలోనే బడికి వెళ్లని పిల్లల సంఖ్య 2 కోట్ల 90 లక్షలు ఉంటుందని తేలింది.

- పేద కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాలు, మురికి వాడలు, ఇతర అణగారినసముదాయాలకు చెందిన పిల్లలు చక్కటి నాణ్యమైన విద్యను పొందడంలో ప్రధాన అడ్డంకులను ఎన్నింటినో ఎదుర్కొంటున్నారు. అనేక దేశాలలో 20% అతి సంపన్న కుటుంబాలకు చెందిన పిల్లలు ఇప్పటికే సార్వత్రిక ప్రాథమిక విద్య హాజరును సాధించగా, 20% అతిపేద కుటుంబాల పిల్లలకు అది ఇంకా అందని పండే.

- ప్రాథమిక విద్యలో పోకడలు ప్రభుత్వ విధానాలను బట్టి మారుతుంటాయి. అనర్హమైన ప్రదేశాలలో స్కూళ్ల నిర్మాణం, టీచర్ల భర్తీని పెంచడం, స్కూలు ఫీజు రద్దు వంటి విధానాల పుణ్యమా అని ఇథియోపియా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా నమోదులను పెంచడం, పేదలను చేరుకోవడంలో గణనీయమైన ప్రగతి కనబరుస్తున్నాయి. నైజీరియా, పాకిస్థాన్‌లలో విద్యావిధానాన్ని సక్రమంగా అమలుచేయకపోవడంవల్ల ప్రగతికి అవరోధాలు ఎదురై లక్షలాది మంది పిల్లలు బడికి వెళ్లలేకపోతున్నారు.

- 2006లో ప్రపంచవ్యాప్తంగా కేవలం 51 కోట్ల 30 లక్షల మంది అంటే సెకండరీ స్కూలులో చేరే వయసున్న పిల్లలలో కేవలం 58% మాత్రమే సెకండరీ స్కూలులో చేరారు. ఇది 1999తో పోలిస్తే దాదాపు 7 కోట్ల 60 లక్షలు ఎక్కువ. ప్రగతి సాధిస్తున్నప్పటికీ, లభ్యత అనేది ఇంకా అనేక మంది ప్రపంచ బాలలకు పరిమితంగానే ఉంది. ఉపసహారా ఆఫ్రికాలో సెకండరీ స్కూలు వయసు పిల్లల్లో 75 శాతం మంది సెకండరీ స్కూళ్లలో నమోదుకాలేదు.

## లక్ష్యం 3 – యువత, వయోజనుల జీవితకాల విద్యావసరాలను తీర్చడం

- ప్రభుత్వాలు తమ విద్యావిధానాలలో యువత, వయోజనుల విద్యావసరాలకు తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వడంలేదు. యువత, వయోజనుల జీవితకాల విద్యావసరాలను తీర్చడంకోసం దృఢమైన రాజకీయ నిబద్ధత, అధిక ప్రభుత్వ నిధులు అవసరం. దానిని సమర్థంగా పర్యవేక్షించడం కోసం మరింత స్పష్టమైన నిర్వచనం, మెరుగైన డేటా కూడా అవసరం.

## లక్ష్యం 4 – వయోజన విద్య

- దాదాపు 77 కోట్ల 60 లక్షల మంది వయోజనులకు - లేదా ప్రపంచ వయోజన జనాభాలో 16 శాతం నికి కనీస అక్షరాస్యత నైపుణ్యాలువని అంచనా. వారిలో 2/3 వంతు మంది మహిళలే. అనేక దేశాలు ఇటీవలి సంవత్సరాలలో చాలా తక్కువ ప్రగతి సాధించాయి. ప్రస్తుత పోకడలు కొనసాగితే, 2015 నాటికి అక్షరాస్యత నైపుణ్యాలు లేని వయోజనుల సంఖ్య 70 కోట్లను దాటుతుంది.

- 1985-1994 మరియు 2000-2006 మధ్యకాలంలో విశ్వ వయోజన అక్షరాస్యత రేటు 76 శాతం నుండి 84 శాతం నికి పెరిగింది. అయితే 45 దేశాలలో వయోజన అక్షరాస్యత రేట్లు వర్ధమాన దేశాల సగటు 79% కన్నా తక్కువగా ఉన్నాయి, ముఖ్యంగా ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియాలలో ఈ స్థితి నెలకొంది. 2015 నాటికి వయోజన అక్షరాస్యత లక్ష్యాన్ని సాధించే దిశలో దాదాపు ఈ దేశాలన్నీ వెనుకబడే ఉన్నాయి. ఈ దేశాలలో 19 దేశాలలో అక్షరాస్యత రేట్లు 55 శాతం కన్నా తక్కువగా ఉన్నాయి.

- దేశంలోపల అక్షరాస్యత స్థాయిలో భారీ తేడాలను పేదరికం, ఇతర రకాల ప్రతికూల అంశాలతో తరచుగా ముడిపెడ్తుంటారు. మొత్తం మీద వయోజన అక్షరాస్యత రేట్లు తక్కువగా ఉన్న ఏడు ఉప-సహారదేశాలలో పేద కుటుంబాలకు ధనిక కుటుంబాలను మధ్య అక్షరాస్యతతో అంతరం 40 పర్సంటేజ్ పాయింట్లను మించి ఉంది.

## లక్ష్యం 5 – లింగం

- 2006లో డేటా కలిగిఉన్న 176 దేశాలలో 59 దేశాలు ప్రాథమిక, సెకండరీ విద్య రెండింటిలోను లైంగిక సమానత్వాన్ని సాధించాయి. 20 దేశాలలో పరిస్థితి 1999లో ఉన్న స్థితి కన్నా మెరుగైంది. ప్రాథమిక స్థాయిలో, దాదాపు 2/3 దేశాలు సమానత్వాన్ని సాధించాయి. కానీ ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియా, అరబ్ దేశాలలో సగానికి పైగా దేశాలు లక్ష్యాన్ని చేరుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా కేవలం 37 శాతం దేశాలు సెకండరీ స్థాయిలో లైంగిక సమానత్వాన్ని సాధించాయి.

- ప్రపంచ వ్యాప్తంగా మరింత అభివృద్ధి చెందిన ప్రాంతాలు, కరీబియా, పసిఫిక్ ప్రాంతాలలో తృతీయస్థాయి విద్య కోసం నమోదయ్యే వారిలో పురుషుల కంటె స్త్రీల సంఖ్య అధికంగా ఉంటోందని పోకడలను బట్టి స్పష్టంగా తెలుస్తోంది.

- పేదరికం, ఇతర రకాల సామాజిక సమస్యలు లైంగిక అసమానతలను ఎక్కువ చేస్తున్నాయి. ఉదాహరణకు, మాలీలో ధనిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లలతో పోలిస్తే, పేద కుటుంబాల బాలికలు నాలుగు రెట్లు తక్కువగా ప్రాథమిక పాఠశాలకు హాజరవుతున్నారు. సెకండరీ స్థాయికి వచ్చేసరికి ఈ తేడా ఎనిమిది రెట్లకు చేరుతోంది.

- బాలికలు బడికి వెళ్లినా, ఉపాధ్యాయుల వైఖరి, నకారాత్మక లైంగిక మూసను మరీమరీ నొక్కిచెప్పే లైంగిక పక్షపాతం గల పాఠ్యపుస్తకాలు వారి ప్రగతికి అడ్డంకిగా మారుతున్నాయి. పాఠశాల ఆధారిత ఈ అంశాలకు, విస్తృత సామాజిక ఆర్థిక సామాజిక అంశాలు తోడై స్కూళ్ల పనితీరును లింగాన్ని బట్టి ప్రభావితం చేస్తున్నాయి.

## లక్ష్యం 6 – నాణ్యత

- ధనిక, పేద దేశాలలోని విద్యార్థుల ఫలితాలలో భారీ తేడా ఉన్నట్లు అంతర్జాతీయ మదింపులు తెలుపుతున్నాయి. దేశాల లోపల కూడా ప్రాంతాలు, సముదాయాలు, పాఠశాలలు, తరగతి గదుల మధ్య అసమానతలు ఉన్నాయి. ఈ తేడాలు కేవలం చదువుపైనేగాక, సమాజంలో అవకాశాల విస్తృత పంపిణీపై కూడా ఎంతో ప్రభావం చూపుతున్నాయి.

- వర్ధమాన దేశాలలో నేర్చుకునే స్థాయి తక్కువగా ఉన్నవారి అనుపాతం చాలా ఎక్కువగా ఉంది. ఉపసహారా ఆఫ్రికాలో జరిగిన దక్షిణ, తూర్పు ఆఫ్రికా విద్య నాణ్యత పర్యవేక్షణ కన్సార్టియం (SACMEQ II) మదింపు ప్రకారం, నాలుగు దేశాలలోని ఆరవ గ్రేడు విద్యార్థులలో 25 శాతం కన్నా ఎక్కువ మంది ఆశించిన స్థాయిలో చదవడం నేర్చుకున్నారు. మిగతా ఆరు దేశాలలో అది కేవలం పదిశాతమే ఉంది.

- ప్రతి దేశంలో విద్య నేర్చుకునే స్థాయిలో తేడా ఉండడానికి ప్రధాన కారణం విద్యార్థి నేపథ్యం, విద్యావ్యవస్థ స్వరూపం, పాఠశాల వాతావరణం. అభివృద్ధి చెందిన దేశాలలో సర్వసాధారణంగా లభించే ఎన్నో కీలక వనరులు వర్ధమాన దేశాలలో ఇంకా లోటుగానే ఉంటున్నాయి - కనీస మౌలిక వసతులైనటు వంటి విద్యుత్తు, కుర్చీలు, పాఠ్యపుస్తకాలతో సహా.

- 2 కోట్ల 70 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు ప్రపంచంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వారిలో 80 శాతం మంది వర్ధమాన దేశాలలో ఉన్నారు. 1999-2006 మధ్య ప్రైమరీ పాఠశాలల్లో మొత్తం సిబ్బంది సంఖ్య 5% పెరిగింది. ఒక్క ఉపసహారా ఆఫ్రికాలోనే సార్వత్రిక విద్యార్థి నమోదును సాధించడం కోసం 2015 నాటికి 16 లక్షల కొత్త టీచర్ పోస్టులు సృష్టించి, భర్తీ చేయాలి. పదవీ విరమణలు, రాజీనామాలు, ఇతర నష్టాలు (ఉదా. హెచ్ఐవి/ఎయిడ్స్ కారణంగా) పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య 38 లక్షలకు పెరుగుతుంది.

- దేశాలు, ప్రాంతాల మధ్య విద్యార్థి/ఉపాధ్యాయుని నిష్పత్తిలో భారీ తేడాలు ఉన్నాయి. దక్షిణ, పశ్చిమ ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలో చెప్పుకోదగినంతగా ఉపాధ్యాయుల కొరత ఉంది. అయితే దేశంలోని వివిధ ప్రాంతాలలోనే టీచర్ల పంపిణీ అసమానతలతో ఉండడం వలన అత్యధిక తారతమ్యం అక్కడే ఉంది.

## విద్యకు నిధులు సమకూర్చడం

### *జాతీయ ఆర్థిక నిధులు*

- డేటా లభించిన దేశాలలో, అనేక దేశాలలో డకార్ తరువాత జాతీయ వ్యయం పెరిగింది. కొన్ని దేశాలలో ఖర్చు పెరగడంవల్ల EFA లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి కనబడుతోంది. అయితే 1999-2006 మధ్య డేటా లభించిన 105 దేశాలలో, 40 దేశాలలో జాతీయ ఆదాయంలో విద్యకు కేటాయించే వాటా తగ్గింది.

- ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఆదాయమున్న దేశాలు విద్యపై ఇంకా చెప్పుకోదగినంత తక్కువ ఖర్చు చేస్తున్నాయి. ఉపసహారా ఆఫ్రికాలో డేటా లభించిన 21 తక్కువ ఆదాయమున్న దేశాలలో, 11 దేశాలు తమ GNPలో 4 శాతం కంటే తక్కువ విద్యపై ఖర్చుపెడుతున్నాయి. విద్య పట్ల తక్కువ రాజకీయ నిబద్ధత ఉండడాన్ని ఇది ప్రతిబింబిస్తున్నట్లు అనిపిస్తుంది.

- విశ్వసంపదలో ఉన్న అసమానతలనే విద్యపై చేసే ఖర్చులో అసమానతలు ప్రతిబింబిస్తున్నాయి. 2004లో, ప్రపంచంలో విద్యపై ఖర్చుచేసినదాన్లో 55 శాతం కేవలం ఉత్తర అమెరికా, పశ్చిమ యూరోప్ ఖర్చు చేశాయి. అయితే ఆ దేశాలలో 5 నుండి 25 సంవత్సరాల వయసుగల జనాభా కేవలం పదిశాతమే. ఉపసహారా ఆఫ్రికాలో 5 నుండి 25 సంవత్సరాల వయస్సున్నవారు 15 శాతం ఉంటారు. కానీ విశ్వవ్యాప్తంగా జరిగే ఖర్చులో 2 శాతం మాత్రమే అక్కడ ఖర్చవుతోంది. జనాభాలో నాలుగోవంతు కంటే ఎక్కువ ఉన్న దక్షిణ, పశ్చిమ ఆసియాలు కేవలం 7 శాతం ఖర్చుపెడుతున్నాయి.

### *అంతర్జాతీయ సహాయం*

- కనీస విద్యకు ఆర్థిక సహాయ హామీలలో పెరుగుదల లేదు. 2006లో వర్ధమాన దేశాలకు లభించిన సహాయం 10 కోట్ల అమెరికన్ డాలర్లు. ఇది 2004లో ఉన్నదానికంటె కొంచెం తక్కువ. కనీస విద్యకు అందిన ఆర్థిక సహాయంలో సగం కేవలం కొద్ది మంది దాతల నుండి లభిస్తున్నది.

- తక్కువ ఆదాయ దేశాలకు కనీసవిద్యకు 2006లో లభించిన మొత్తం సహాయం 380 కోట్ల అమెరికన్ డాలర్లు. తక్కువ ఆదాయమున్న దేశాలలో సాధించవలసిన కనీస లక్ష్యాలను అందుకోవాలంటే అవసరమున్నట్లుగా అంచనా వేసిన 1100 కోట్ల అమెరికన్ డాలర్ల స్థాయికి పెరగడం కోసం ఈ సహాయాన్ని మూడింతలు పెంచాలి.

- EFA కోసం ద్వైపాక్షిక దాతల నుండి అదనపు సహాయాన్ని కూడగట్టడంలో ఫాస్ట్ ట్రాక్ ఇనిషియేటివ్ (FTI) విఫలమవుతోంది. దాని ఉత్ప్రేరకనిధి (కేటలిటిక్ ఫండ్)కి ప్రస్తుతమున్న సహాయహామీలు సహాయాన్ని కోరుతూ చేసిన విజ్ఞప్తులకు సమానంగా లేవు. FTI ఆమోదించిన ప్రణాళికలు గల దేశాలు 2010 నాటికి అవసరమైన ఆర్థిక నిధులలో 220 కోట్ల అమెరికన్ డాలర్ల లోటు ఎదుర్కొంటాయి.

- సహాయాన్ని అందించడం కోసం తయారైన కొత్త ఎజెండా ఆర్థిక సహాయం వాడకాన్ని మరింత ప్రభావపూరితంగా సమర్థవంతంగా చేస్తుందని ఆశిస్తున్నారు. అయితే ఇంతవరకు మిశ్రమ ఫలితాలే వెలువడ్డాయి; కొందరు దాతలు మాత్రమే జాతీయ వ్యవస్థలతో పనిచేస్తూ, ఇతర దాతలకు సహకరిస్తూ, జాతీయ యాజమాన్యాన్ని ప్రోత్సహించేందుకు అనుమతిస్తున్నారు. ఇతరులు ఇంకా నిరాసక్తత కనబరుస్తున్నారు

## ప్రముఖ విధాన సిఫారసులు

## EFA లక్ష్యాలను సాధించడం

### *బాల్యం ఆరంభంలో సంరక్షణ-విద్య*

- నగదు బదిలీ కార్యక్రమాలు, లక్ష్యిత ఆరోగ్య చొరవలు, ఆరోగ్య రంగాలలో మరింత సమానత్వంతో కూడిన ప్రభుత్వ వ్యయాలను ఉపయోగిస్తూ విద్య ప్రణాళికీకరణ - శిశు ఆరోగ్య సౌకర్యాల మధ్య **వారధులను పటిష్టపరచండి.**

- ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేవారు, బలహీన వర్గాల వారిని చేర్చుకోవడానికి ప్రోత్సాహకాలతో కూడిన ప్రణాళికీకరణలో **బాల్యం ఆరంభంలో సంరక్షణ, విద్యకు ప్రాధాన్యత కల్పించాలి.**

- పేద కుటుంబాలపై గురిపెట్టే వినూత్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగిస్తూ పిల్లల్లో పోషకాహార లోపాన్ని పరిష్కరించడం, ప్రజారోగ్య వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా **విస్తృత పేదరిక-నిర్మూలన నిబద్ధతలను పటిష్టపరచండి.**

### *సార్వత్రిక ప్రాథమిక విద్య*

- ప్రాథమిక విద్య అందుబాటులో, పాల్గొనడం, పూర్తి చేయడంలో ప్రగతి సాధించేలా చూడడం కోసం వాస్తవమైన ప్రణాళికీకరణ, తగినన్ని మధ్యకాలం నుండి దీర్ఘకాల ప్రణాళికా కేటాయింపుల కోసం బృహత్తరమైన **దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ధారించండి.**

- మరింత సమానత్వంతో కూడిన ఫలితాలను సాధించడం కోసం ఆచరణాత్మకమైన వ్యూహాల సహాయంతో అసమానతలను తగ్గించేందుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్ధారించడం ద్వారా బాలికలు, ప్రతికూల పరిస్థితులలో ఉన్న బృందాలు, సేవలు అందని ప్రాంతాల **సమానత్వానికి మద్దతు ఇవ్వండి.**

- **విద్య అందుబాటును విస్తృతపరుస్తూనే నాణ్యతను పెంచడంకోసం** ఈ కింది వాటిపై దృష్టి సారించాలి. బడిలో సాఫీగా ప్రగతి సాధించడం, నేర్చుకోవడం, పాఠ్యపుస్తకాల లభ్యత, నాణ్యతలను పెంచడం; ఉపాధ్యాయుల శిక్షణ, మద్దతును పటిష్టపరచడం; నేర్చుకోవడానికి అనువుగా ఉండే విధంగా తరగతి పరిమాణాన్ని ఉంచండి.

### విద్య నాణ్యత

- నాణ్యమైన విద్యకు **విధానపు నిబద్ధతను పటిష్టపరచండి,** విద్యార్థులందరికీ ప్రభావవపూరితమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించండి. ఇందుకు సరిపోను సౌకర్యాలు, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, ఉపయోగపడే పాఠ్యప్రణాళిక, స్పష్టంగా నిర్వచించిన ఫలితాలు ఉండాలి. ఈ నిబద్ధతకు దృష్టి ఉపాధ్యాయులపై నేర్చుకోవడంపై ఉండాలి.

- కనీసం నాలుగైదేళ్లపాటు ప్రాథమిక పాఠశాలకు హాజరయ్యే పిల్లలు, వారి భవిష్యత్తు సామర్థ్యాన్ని పెంపొందించుకొనేందుకు అవసరమయ్యే **కనీస అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానాన్ని పొందేలా చూడండి.**

- బోధనా పరిస్థితులు (మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, తరగతి పరిమాణం), ప్రక్రియలు (భాష, బోధనాకాలం), ఫలితాలను ప్రభావితం చేసే రంగాలలో **విద్యానాణ్యతను కొలిచి, పర్యవేక్షించి, మదింపు చేసే సామర్థ్యాన్ని పెంపొందించండి.**

- పిల్లలందరికీ తగిన బోధనా సమయం లభించేలా ప్రస్తుతమున్న విధానాలను, నిబంధనలను సవరించండి. ఆశించే బోధనా సమయం, యదార్థ బోధనా సమయానికి మధ్యగల తేడాను పాఠశాలలన్నీ తగ్గించేలా చర్యలు చేపట్టండి.

- ప్రాంతీయ, అంతర్జాతీయ విద్యామదింపుల్లో పాల్గొనండి. నేర్చుకున్న పాఠాలను జాతీయ విధానంగా మార్చండి. ప్రతిదేశ ప్రత్యేక అవసరాలను, ఆశయాలను ప్రతిబింబించేలా జాతీయ మదింపును అభివృద్ధి చేయండి.

### అసమానతలను అధిగమించండి - జాతీయ పాలనా సంస్కరణలకు పాఠాలు

- సంపద, ప్రదేశం, జాతి, లింగం, ఇతర ప్రతికూల పరిస్థితుల సూచకాల ఆధారంగా ఉండే **అసమానతలను తగ్గించేందుకు నిబద్ధులు కావాలి.** అసమానతలను తగ్గించడం కోసం స్పష్టంగా నిర్వచించిన లక్ష్యాలను నిర్ధారించి, వాటి సాధనలో ప్రగతిని ప్రభుత్వాలు పర్యవేక్షించాలి.

- స్పష్టమైన విధాన ఉద్దేశాలు, పౌర సమాజం, ప్రైవేటు రంగం, వంచితులైన వర్గాలతో చురుకుగా పనిచేయించడం ద్వారా మెరుగైన సమన్వయంతో విద్య లక్ష్యాలను సాధించడానికి, అసమానతలను తొలగించడానికి కావలసిన **రాజకీయ నాయకత్వాన్ని ప్రోత్సహించండి.**

- అందరికీ విద్య సాధించడంలో ప్రగతిని అడ్డుకుంటున్న లోతైన సాంఘిక అసమానతలు, **పేదరికాన్ని తగ్గించేందుకు విధానాలను బలపరచండి** - విద్యప్రణాళికీకరణను ప్రభుత్వాలు విశాలమైన పేదరిక నిర్మూలన వ్యూహాలతో సమీకృతం చేయాలి.

- **విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంచండి,** ప్రాంతాలు, సముదాయాలు, పాఠశాలల మధ్య నేర్చుకునే స్థాయిలో అసమానతలు తగ్గించడానికి కృషిచేయాలి.

- **విద్యపై జాతీయ వ్యయాన్ని పెంచాలి,** ముఖ్యంగా ఎంతో కాలంగా విద్యపై తక్కువ పెట్టుబడి పెట్టే వర్ధమాన దేశాలు.

- అసమానతలు తగ్గించడానికయ్యే ఖర్చును మరింత ఖచ్చితంగా అంచనా వేయండి. అత్యంత వంచితులైన వర్గాలను చేరడానికి ప్రోత్సాహకాలను రూపొందించడం ద్వారా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలకు విద్య అందించడానికి నిధులు సమకూర్చే **వ్యూహాలలో సమానత్వాన్ని కేంద్ర బిందువుగా చేయండి.**

- పేదరికం, విద్య లభ్యంతాని స్థాయిల ఆధారంగా నిధులు లభించేలా నిధుల కేటాయింపు సూత్రాలను రూపొందించి, **వికేంద్రీకరణలో సమానత్వంపట్ల నిబద్ధత ఉండేలా చూడండి.**

- **పాఠశాలల మధ్య పోటీ, ఎంచుకునే అవకాశం,** ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలకు కొన్ని పరిమితులు ఉంటాయని గుర్తించండి. ప్రభుత్వ విద్యావ్యవస్థ పనితీరులో లోపాలుంటే దానిని మెరుగుపరచడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలి.

- అన్ని ప్రాంతాలలో, పాఠశాలల్లో ముఖ్యంగా మారుమూల, సేవలు అందని సముదాయాలకు తగినంత మంది నాణ్యతగల ఉపాధ్యాయులు లభించేలా చూడడం కోసం ఉపాధ్యాయుల **భర్తీ, మోహరింపు, ప్రేరణలను పటిష్టపరచండి.**

### సహాయాన్ని అందించే దాతలు హామీలు నిలబెట్టుకోవడం

- **కనీస విద్యకు సహాయాన్ని పెంచండి** ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలలో ప్రాధాన్యతగల EFA రంగాలలో నిధుల కొరత తీర్చడం కోసం సుమారు 700 కోట్ల అమెరికన్ డాలర్లు అందించాలి.

- **దాత దేశాల సంఖ్య పెంచండి** EFA లక్ష్యాలకు ఒనగూరే ఆర్థిక మద్దతు దీర్ఘకాలం కొనసాగేందుకు కనీస విద్యకు సహాయపడే నిబద్ధతగల విరాళాలిచ్చే దేశాల సంఖ్యను పెంచండి.

- తక్కువ ఆదాయ దేశాలలో కనీస విద్య కోసం ఎక్కువ నిధులు కేటాయించడం ద్వారా **విద్యకు చేసే సహాయంలో సమానత్వానికి నిబద్ధులు కావాలి.** ఫ్రాన్స్, జర్మనీతో పాటు అనేక దాత దేశాలు తమ ప్రస్తుత సహాయ కేటాయింపులను సత్వరం సమీక్షించాలి.

- ఫాస్ట్ ట్రాక్ ఇనిషియేటివ్‌కు మద్దతు ఇవ్వడం - ఆమోదిత ప్రణాళికలు గల దేశాలు 2010లో ఎదుర్కొనే దాదాపు 220 కోట్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక లోటు తీర్చాలి.

- ప్యారిస్ ప్రకటనలో పేర్కొన్నట్లుగా లావాదేవీల ఖర్చును తగ్గించి చేసే సహాయం మరింత ప్రభావితపూరితంగా ఉండేలా చేయాలి, దీని కోసం మెరుగైన సమన్వయం, జాతీయ ఆర్థిక యాజమాన్య వ్యవస్థలను అధికంగా వాడడం, విదేశీ సహాయం వచ్చే తీరును ముందే పేర్కొనడం, జాతీయ ప్రాధాన్యతలను ఎక్కువ సహాయం చేయడం అవసరం.


# అధ్యయనం 1.
# అందరికీ విద్య: మానవ హక్కు, అభివృద్ధికి ఉత్ప్రేరకం

పేదరికం, అసమానతలు తగ్గించడం, మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడంలో విద్య కీలకపాత్ర పోషిస్తుంది.

2000 సంవత్సరంలో ప్రపంచ నాయకులు రెండు రకాల ప్రధాన అభివృద్ధి నిబద్ధతలకు ప్రకటించారు. మొదటిది, డకార్ కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్. దీని కింద 2015 నాటికి పిల్లలు, యువత, వయోజనులందరికీ విద్య కోసం బృహత్తరమైన ఆరు లక్ష్యాలను 164 దేశాలు నిర్ధారించాయి. రెండవది, 2015 నాటికి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు (MDGs); దీనికింద విద్య, మాతాశిశు ఆరోగ్యం, పోషకాహారం, వ్యాధులు, పేదరికం రంగాలలో ఎనిమిది విస్తృత శ్రేణి నిబద్ధతలను నిర్ధారించారు.

EFA లక్ష్యాలు, ఎంజిడిలు (బాక్స్ 1) పరస్పరం ఆధారపడి ఉన్నాయి. విద్య ఒక హక్కు మాత్రమేకాక, పేదరికం, అసమానతలు తగ్గించడం, మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అదే విధంగా విద్యలో ప్రగతి పేదరికం, ప్రతికూలతల తగ్గింపు, అధిక లైంగిక సమానత్వాల వంటి ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**2000-2006లో లాటిన్ అమెరికా కరీబియన్, దక్షిణ, పశ్చిమ ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలో చిత్రం.1 10 నుండి 19 సంవత్సరాల వయసు వారి తరగతులు.**




1, పేర్కొన్న వ్యవధిలో అత్యంత తాజా సమాచారం లభ్యమైన సంవత్సరం

మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లో చిత్రం 1.2 చూడుము.

అయితే ప్రస్తుత పోకడలతో ఈ విశ్వనిబద్ధతలలో చాలా వాటిని 2015 నాటికి సాధించలేమని EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2009 చెబుతోంది. విద్యలో ప్రగతి సాధిస్తున్నప్పటికీ అది నెమ్మదిగా, అసమానతలతో కూడుకుని ఉండడంవల్ల అనేక ముఖ్యమైన డకార్ వాగ్దానాలను నెరవేర్చడానికి అది అనువుగా లేదు. శిశు మరణాలు, పోషకాహారం వంటి రంగాలలో ఎంజిడిల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. విద్యలో ప్రగతి ఎంజిడిల ప్రగతికి గల అవరోధాలను తొలగిస్తుంది. అయితే సమానత్వాన్ని సాధించడానికి మరింత దృఢమైన నిబద్ధత ఇందుకు అవసరం.

EFA లక్ష్యాలు, MGDల ప్రగతిని దెబ్బతీస్తున్నటువంటి విద్యలోని అసమానతలను తొలగించడంలో వర్ధమాన దేశాలకు ఎదురయ్యే సమస్యలను 2009 నివేదిక ప్రధానంగా పేర్కొంది. నివేదిక విద్యావిధానం, సంస్కరణలు ఫైనాన్స్, యాజమాన్యంలో కీలక అంశాలను, ఈ అసమానతలు తొలగించడంలో అవి పోషించగల పాత్రను పరిశీలిస్తుంది.

### విద్య అవకాశం: భారీ తారతమ్యం

అంతర్జాతీయ దృక్కోణంతో చూస్తే, ధనిక, పేద దేశాల మధ్య అంతరం విశాలంగా ఉంది – పిల్లలు బడికి వెళ్లడంలోనే కాదు, బడిలో వారు నిజంగా ఏం నేర్చుకుంటున్నారనే దానిలోనూ ఈ తేడా కనబడుతుంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (OECD) దేశాలతో ఉపసహారా ప్రాంతాలలో నమోదు స్థాయిలను పోల్చిచూసినట్లయితే ఈ తేడా స్పష్టంగా కనబడుతుంది. OECD దేశాల్లో 7 ఏళ్ల వయసు వచ్చేసరికి పిల్లలందరూ ప్రాథమిక పాఠశాలల్లో ఉండగా, ఉపసహారా ఆఫ్రికా ప్రాంతాలలో 40 శాతం మంది పిల్లలే ఈ కోవలో ఉన్నారు. OECD దేశాలలో 20 ఏళ్ల వయసు వారిలో 30 శాతం మంది పోస్ట్-సెకండరీ ఎడ్యుకేషన్ పొందుతున్నారు. మాలీ, మొజాంబిక్ వంటి దేశాలలో ప్రైమరీ పాఠశాల విద్యను పూర్తిచేసే అవకాశం కేవలం కొంతమంది పిల్లలకు దక్కుతుండగా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డమ్‌లలో పిల్లలు తృతీయ స్థాయి విద్యకు చేరుకుంటున్నారు.

ప్రపంచంలో ఉన్నత, దిగువ ఆదాయ దేశాల మధ్య విద్యలో గల ఈ అసమానతలు దేశాల మధ్య ఉన్న ప్రధాన అసమానతలను కప్పిపుచ్చుతున్నాయి. ఆదాయం, లింగం, జాతి, ప్రాంతం, ఇతర అంశాల ఆధారిత అసమానతలు పిల్లలు విద్య పొందే అవకాశాలను అడ్డుకుంటున్నాయి. 20 శాతం అతి సంపన్న కుటుంబాలకు చెందిన పిల్లలతో పోలిస్తే దక్షిణ, పశ్చిమ ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలో 20 శాతం అతి పేదకుటుంబాలకు చెందిన పిల్లలలో కేవలం సగం మంది మాత్రమే 9 వతరగతి వరకు చేరుకోగలుగుతున్నారు (చిత్రం 1) కీలకమైన EFA లక్ష్యాలను సాధించడం కోసం జాతీయ ప్రభుత్వాలు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు సమానత్వంపై దృష్టిసారించాలి.

## విద్య అందించే విస్తృత ప్రయోజనాలకు తలుపులు తెరవడం

విస్తృతమైన MGDల మార్గంలో ప్రపంచాన్ని నడిపించడంలో విద్యలో పటిష్టమైన ప్రగతి ప్రముఖ పాత్ర పోషించగలదు. ఇది ముఖ్యంగా మూడు రంగాలకు వర్తిస్తుంది:

- **ఆర్థిక పెరుగుదల ద్వారా పేదరికాన్ని ఎదుర్కోవడం** పేదరికాన్ని తగ్గించడానికి సమానత్వం కూడిన ఆర్థిక పెరుగుదల మూలమంత్రం. విద్యకు ఉన్నత ఆర్థిక పెరుగుదల, ఉత్పాదకతలకు మధ్యగల సంబంధాన్ని చూపించే దృఢమైన రుజువులు ఉన్నాయి. 1960 నుండి 2000 మధ్య పరిస్థితులపై 50 దేశాలపై జరిపిన అధ్యయనం, పాఠశాలకు మరో సంవత్సరం అదనంగా హాజరుకావడంవల్ల వార్షిక జిడిపి పెరుగుదల 0.37 శాతం పెరిగిందని. మెరుగైన మేధావికాస నైపుణ్యాలతో కలిపి చూడగా ఈ అంకె 1 శాతం నికి పెరిగిందని వెల్లడించింది. మరొక సంవత్సరం అదనంగా బడికి వెళ్లడంవల్ల వ్యక్తిగత ఆదాయాలు 10 శాతం పెరగవచ్చని మరొక అధ్యయనం తెలిపింది. విద్యలో అసమానతలు ఆదాయంలో గల అసమానతలను ప్రతిబింబిస్తాయి. భారతదేశం, ఇండొనేషియా, ఫిలిప్పీన్, వియత్నాంలో వేతనాలలో పెరుగుతున్న అసమానతలను తృతీయ స్థాయి విద్యలోనూ, తక్కువ విద్య పొందే స్థాయిలలోనూ పెరుగుతున్న అంతరాలతో ముడిపెట్టడం జరిగింది. విద్య విస్తృతాధారం కలిగి, పేదలందరికీ విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పుడు అది విస్తృతాధారంగల ఆర్థికాభివృద్ధి సృష్టించడానికి తోడ్పడి, పేదరికాన్ని తగ్గిస్తుంది.

- **పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మరణాలను తగ్గించడం** విద్యకు, ప్రజారోగ్యానికి మధ్య సంబంధాలు అందరికీ తెలిసినవే. విద్య అది ప్రాథమిక విద్య అయినా, సెకడంరీ స్థాయి విద్య అయినా శిశుమరణాల రేటు తగ్గిస్తుంది. ఉదాహరణకు తల్లిదండ్రుల విద్యాస్థాయిలు పెరిగేకొద్ది పిల్లలు మరుగుజ్జులయ్యే అవకాశాలు బాగా తగ్గుతాయని బంగ్లాదేశ్, ఇండోనేషియాలలో జరిపిన కుటుంబ సర్వేల డేటా వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో ఇతర కారకాలను నియంత్రించినప్పుడు ప్రైమరీ విద్యను పూర్తి చేసిన ఒక తల్లి పిల్లలలో మరుగుజ్జతనాన్ని 22% తగ్గిస్తుందని తేలింది. ప్రాథమిక విద్య, సెకండరీ విద్య హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ రంగాలన్నింటిలో విద్య, విశాలమైన అభివృద్ధి లక్ష్యాల మధ్య గట్టి పరస్పర సంబంధముంది.

విద్యకు ఉన్నత ఆర్థిక పెరుగుదల, ఉత్పాదకతలకు మధ్యగల సంబంధాన్ని చూపించే దృఢమైన రుజువులు ఉన్నాయి.



విజయానికి బీజాలు నాటడం: జింబాబ్వేలో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్ల గురించి బోధించడం

© Giacomo Pirozzi/PANOS

## BOX -1 బాక్స్ 1 : EFA లక్ష్యాలు - విద్య ఎంజిడిలు

**EFA లక్ష్యాలు:**

1. బాల్యం ఆరంభంలో సమగ్ర సంరక్షణ విద్యలకు విస్తరించడం, మెరుగుపరచడం ముఖ్యంగా బలహీన అణగారిన వర్గాల పిల్లల కోసం
2. 2015 నాటికి పిల్లలందరికీ ముఖ్యంగా బాలికలకు, ప్రతికూల పరిస్థితులలో ఉన్న పిల్లలకు, జాతిపరంగా అల్పసంఖ్యాకుల పిల్లలకు మంచి నాణ్యతగల ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను అందుబాటులోకి తెచ్చి, పూర్తి చేయించాలి.
3. తగినంత నేర్చుకునే, జీవన-నైపుణ్యాల కార్యక్రమాలకు సమానంగా అందుబాటులోకి తేవడం ద్వారా యువత, వయోజనులందరి నేర్చుకునే అవసరాలు తీరేలా చూడడం.
4. 2015 నాటికి వయోజన అక్షరాస్యత రేటులో 50 శాతం పెరుగుదల సాధించడం. ముఖ్యంగా మహిళల అక్షరాస్యత రేటును మెరుగుపరచడం. వయోజనులందరికీ కనీస విద్యను పొందడానికి, విద్యను కొనసాగించడానికి సమాన లభ్యత
5. 2005లోగా ప్రాథమిక, సెకండరీ లైంగిక తారతమ్యాలను తొలగించడం, 2015 నాటికి లైంగిక సమానత్వాన్ని సాధించడం. నాణ్యమైన కనీస విద్యను బాలికలను సంపూర్ణంగా, సమానంగా అందుబాటులోకి తేవడంపై దృష్టిసారించడం.
6. అందరు గుర్తింపు పొందిన, కొలవగల విద్యాఫలితాలను సాధించేలా చూడడం కోసం ముఖ్యంగా అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, అవసరమైన జీవననైపుణ్యాలలో ఫలితాల సాధనకోసం విద్య నాణ్యతకు సంబంధించిన అన్ని అంశాలను మెరుగుపరచడం, ప్రతిభను పాటించేలా చూడడం.

**విద్యకు సంబంధించిన ఎంజిడిలు**

లక్ష్యం 2: సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడం.

ఉద్దేశం 3 బాలబాలికలందరు ప్రైమరీ పాఠశాల విద్యను తప్పక పూర్తిచేసేట్లు చూడడం

లక్ష్యం 3: లైంగిక సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళలను సాధికారులను చేయడం

ఉద్దేశం 4 సాధ్యమైనంతవరకు 2005 నాటికి ప్రాథమిక, సెకండరీ విద్యలో లైంగిక అసమానతలను తొలగించడం, 2015 నాటికి అన్ని స్థాయిలలో లైంగిక అసమానతలను తొలగించడం.

- **ప్రజాస్వామ్యం, పౌరసత్వాలను ప్రోత్సహించడం:** విద్య ప్రజలకు అక్షరాస్యత, ఇతర నైపుణ్యాలను సమకూర్చి వారు సమాజంలో పాల్గొనేలా, ప్రభుత్వాన్ని జవాబుదారీతనంతో మెలిగేలా చేసేవారిగా చేస్తుంది. పేద, బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులు అయినప్పుడు, విద్య, ఆరోగ్యం, జలవనరులను నిర్వహించే గ్రామసభ, స్థానిక సంస్థల సమావేశాలలో తరచుగా పాల్గొనగలుగుతారు. బహుళ పార్టీ ప్రజాస్వామ్యానికి మద్దతు కూడగట్టడంలో, నిరంకుశత్వాన్ని సవాలు చేయడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఉప-సహారా ఆఫ్రికా నిరూపించింది. అంతర్జాతీయ విద్యార్థి మదింపు కోసం OECD కార్యక్రమం (PISA) ఇటీవల జరిపిన విద్య మదింపు ప్రకారం, విజ్ఞాన శాస్త్ర విద్య విద్యార్థులలో పర్యావరణ సమస్యలపై అవగాహనను పెంపొందించి, నిరంతరాయ అభివృద్ధి కోసం బాధ్యత కలిగి ఉండాలనే భావనను అధికం చేస్తుందని తేలింది. ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేసి, మార్పు కోరడం కోసం ప్రజలు వీటిని పనిముట్లుగా ఉపయోగించవచ్చు.

ఈ సారాంశ నివేదిక విద్యస్థితిగతులపై అసమానతలను ఎదుర్కోవడంలో విధానాలు, సంస్కరణలు ఏ విధమైన ప్రగతి సాధిస్తున్నాయనే దానిపై విహంగ వీక్షణాన్ని అందిస్తుంది. అధ్యయనం 2, ఆరు EFA లక్ష్యాలు, మొత్తం మీద విద్య దిశగా సాధించిన ప్రగతిని ప్రపంచ, ప్రాంతీయ జాతీయ అసమానతల ప్రధానంగా ప్రస్తావిస్తూ పర్యవేక్షిస్తుంది. అధ్యయనం 3, విద్య పాలన సమస్యలను సమీక్షించి ఈ సంస్కరణలు అసమానతలకు ఎదుర్కొంటున్నాయా లేదా, ఎలా ఎదుర్కొంటున్నాయి అనేది గుర్తించే ప్రయత్నం చేస్తుంది. అధ్యయనం 4, విద్యకు అంతర్జాతీయ సహాయంలో పోకడలను పరిశీలించి, సహాయాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారనేది మెరుగుపరిచే ప్రయత్నం చేస్తుంది. అధ్యయనం 5 EFA సాధించడం కోసం విధాన సిఫారసులతో ముగుస్తుంది.

విద్యకు, విశాలమైన అభివృద్ధి లక్ష్యాలకు మధ్య గట్టి పరస్పర సంబంధముంది



హోండురాస్‌లో అక్షరాస్యత కార్యక్రమాలకు హాజరు

© Neil Cooper/PANOS

# అధ్యాయం 2.
# డకార్ లక్ష్యాలు: ప్రగతి, అసమానతలను పర్యవేక్షించడం

ఈ అధ్యాయం గత నివేదికలో ప్రచురించిన మధ్యకాలిక మదింపును ఫాలో అప్ చేస్తూ EFA లక్ష్యాల దిశగా ప్రగతిని పరిశీలిస్తుంది. 2006 డేటా ఆధారంగా అనేక రంగాలలో సాధించిన అసాధారణ ప్రగతిని ప్రముఖంగా పేర్కొంటుంది. ముఖ్యంగా అనేక పేద దేశాలు సాధించిన ప్రగతిని తెలుపుతుంది. అయితే కొన్ని ప్రాంతాలు 2015 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యతో సహా అనేక కీలక లక్ష్యాల సాధనలో వెనుకబడిఉన్నాయి. ఆదాయం, లింగం, ఇతర ప్రతికూల సూచికలకు సంబంధించి లోతుగా పాతుకుపోయిన అసమానతలు EFA లక్ష్యాల దిశగా ప్రగతిని వెనక్కివట్టి లాగుతున్నాయి.

### బాల్యం ఆరంభంలో సంరక్షణ-విద్య: ఇంకా ఎంతో దూరం వెళ్లాల్సి ఉంది.

లక్ష్యం 1: EFAను సాధించే మార్గం ప్రాథమిక పాఠశాల కంటె ఎంతో ముందే మొదలవుతుంది. ప్రారంభ సంవత్సరాలలో ఏం జరుగుతుందనేది ఆ తరువాత విద్యలోనూ, జీవితంలోనూ విజయం సాధించడానికి ఎంతో కీలకమైనది. బాల్యం ఆరంభంలో సంరక్షణ-విద్య (ECCE) కార్యక్రమాలు ఎన్నో రకాలుగా ప్రాముఖ్యత కలిగిఉన్నాయి. అవి ఆరోగ్యం, పోషకాహారం రంగాలలో చేయూతనందిస్తాయి. మేధా వికాసానికి వీలుకల్పించి, పిల్లలు నేర్చుకోవడానికి, ప్రతికూల పరిస్థితులను అధిగమించడానికి అవసరమైన కనీస వనిముట్లు అందిస్తాయి. అలాగే సమాజానికి అవి కలిగించే విస్తృత ప్రయోజనాలలో అధిక ఉత్పాదకత, ఆదాయం, మెరుగైన ఆరోగ్యం, అధిక సమానావకాశాలు ఉంటాయి. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా పిల్లల అభివృద్ధిని ఆరోగ్యం, పౌష్టికాహార సమస్యలు కుంటుపరుస్తున్నాయి. ప్రీ-స్కూలు అవకాశాలు పరిమితంగానూ, అసమానతలతోనూ ఉన్నాయి.

### *శిశు ఆరోగ్యం, పోషకాహారం: నెమ్మదిగా సాగుతున్న అసమానతలతో కూడిన ప్రగతి*

అత్యధిక దేశాలలో శిశు సంక్షేమానికి సంబంధించిన అనేక సూచికలు మెరుగవుతున్నాయి. కొన్ని కేసులలో శిశు మరణాలను తగ్గించడం, రోగ నిరోధక టీకాల వ్యాప్తిని పెంచడం. హెచ్ఐవి/ఎయిడ్స్ గల వారికి చికిత్స చేయడంలో గణనీయమైన ప్రగతి సాధించాం. దృఢమైన జాతీయ విధానాలకు అంతర్జాతీయ చొరవలు, సహాయం తోడ్పడంతో ఈ మార్పు సాధ్యమైంది. అయినప్పటికీ సాధించవలసిన దానితో పోలిస్తే ప్రస్తుత ప్రయత్నాలు చాలా తక్కువనే చెప్పాలి. శిశు మరణాలు, వ్యాధుల నివారణలో నత్తనడకన సాగుతున్న ప్రగతి విద్యావకాశాలను మెరుగుపరచడంలో సాధిస్తున్న నత్వర ప్రగతిని తక్కువ చేసి చూపుతున్నది.

*శిశు మరణాలు: నత్తనడకన ప్రగతి, భారీ అసమానతలు*

ప్రతి సంవత్సరం దాదాపు 1 కోటి మంది పిల్లలు ఐదు సంవత్సరాలు నిండేలోపే చనిపోతున్నారు. ఈ మరణాల్లో అత్యధిక భాగం పేదరికం కారణంగా జరుగుతున్నాయి. ఎండిజి 4 ప్రకారం, ప్రభుత్వాలు ఈ మరణాలను 2015 నాటికి మూడింటా రెండువంతులు తగ్గిస్తామని ప్రతినబూనాయి. 1990లో 5 సంవత్సరాల లోపు పిల్లలు 30 లక్షల మంది చనిపోగా, 2006లో కొంత ప్రగతి కనిపించింది. పావువంతు మరణాలు తగ్గాయి. బంగ్లాదేశ్, ఇథియోపియా, మొజాంబిక్, నేపాల్ తదితర దేశాలు ఐదేళ్లలోపు మరణాలను 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ తగ్గించాయి. పొంగుకు టీకాలు ఇవ్వడంవల్ల ప్రపంచవ్యాప్తంగా మరణాలు 60 శాతం తగ్గించిందని అంచనా.

అయితే, ప్రయత్నాన్ని ముమ్మరం చేయనట్లయితే, ఈ ఎంజిడిని సాధించడం దుర్లభమే. ఐదు సంవత్సరాలలోపు మరణాల్లో సగం సంభవించే ఉపసహారా ఆఫ్రికా లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన రేటులో కేవలం నాలుగోవంతు శిశుమరణాలనే తగ్గించింది. ఐదేళ్లలోపు మరణాలలో మూడో వంతు సంభవిస్తున్న దక్షిణాసియా అవసరమైన రేటులో కేవలం 1/3 వంతు సాధించి కాస్త మెరుగైన స్థితిలో ఉంది. బంగ్లాదేశ్, నేపాల్‌లు భారత్ కంటే మెరుగైన ఫలితాలు సాధించాయి. భారతదేశం, ఆర్థికాభివృద్ధి, ఆదాయాల పెరుగుతున్నప్పటికీ శిశుమరణాల్లో సాధించవలసిన రేటులో కేవలం 1/3 వంతునే సాధించగలిగింది. శిశుమరణాలలో భారతదేశం బంగ్లాదేశ్ స్థాయిని చేరుకుని ఉంటే, 2006లో 2,00,000 శిశుమరణాలు తగ్గేవి. ప్రగతి స్థాయి ఏదైనప్పటికీ అత్యంత పేదశిశువులే ఎక్కువగా నష్టపోతున్నారని ఇటీవలి అధ్యయనాలు సూచిస్తున్నాయి. ధనిక కుటుంబాలతో పోలిస్తే శిశుమరణాలు అతి పేద కుటుంబాలలో చాలా ఎక్కువగా ఉన్నాయి. నైజీరియాలో, నగటు మరణాలు తగ్గినప్పటికీ, ఈ అంతరం పెరుగుతూనే ఉంది.

*పోషకాహార లోపం పిల్లల సామర్థ్యాన్ని దెబ్బతీసి, ప్రగతిని కుంటుపరుస్తుంది:* యుపిఇకి ప్రధాన అడ్డంకి శిశుపోషకాహార లోపం: ఇది ప్రపంచవ్యాప్త మహామ్మారి ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో మూడోవంతు మంది దీనికి గురవుతున్నారు. యేటా 35 లక్షల మంది శిశువులు దీనివల్ల చనిపోతున్నారు. పోషకాహారలోపం వల్ల కలిగే దీర్ఘకాలిక పర్యవసానాలలో శారీరక, మానసిక సామర్థ్యాలు, నేర్చుకునే సామర్థ్యం దెబ్బతినడం వంటివి ఉన్నాయి. ఫిలిప్పీన్స్ జరిగిన అధ్యయనంలో పోషకాహార లోపం గల పిల్లలు ఆలస్యంగా ప్రారంభిస్తారని, నేర్చుకునే సామర్థ్యం తగ్గిపోవడంవల్ల పాఠశాలల్లో వారు వెనుకబడతారని తేలింది.

సమగ్ర మాతాశిశు ఆరోగ్య చొరవలతో ఈ సమస్యను కొన్ని దేశాలు విజయవంతంగా ఎదుర్కొంటున్నాయి. ఇథియోపియా, యునైటెడ్

**శిశు పోషకాహార లోపం యుపిఇకి ప్రధాన అడ్డంకి ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో మూడోవంతు మంది దీనికి గురవుతున్నారు. యేటి 35 లక్షల మంది శిశువులు దీనివల్ల చనిపోతున్నారు.**


రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాలోని ప్రజారోగ్య కార్యక్రమాలు వీటికి ఉదాహరణలు. అయితే, శిశు పోషకాహార లోపాన్ని తగ్గించడంలో మొత్తం మీద సాధించిన ప్రగతి చాలా పరిమితంగానే ఉంది. చాలా దేశాలలో పరిస్థితి దిగజారుతోంది. (చిత్రం 2) కేవలం ఉపసహారా ఆఫ్రికాలోనే 1990-2003 మధ్య పోషకాహార లోపం గలవారి సంఖ్య 16 కోట్ల 90 లక్షల నుండి 20 కోట్ల 60 లక్షలకు పెరిగింది. పెరుగుతున్న ధరలు పేద కుటుంబాలపై అధిక ప్రభావం చూపుతాయి కనుక అంతర్జాతీయ ఆహార సంక్షోభంవల్ల పరిస్థితి మరింత దిగజారవచ్చు.

### *మంచి నాణ్యతగల ECCE లభ్యత: సమానత్వానికి పునాది*


మెక్సికో ఈక్వెడార్‌లలో బాల్యం ఆరంభంలో సంరక్షణతో పాటు సాంఘిక రక్షణ కార్యక్రమాలు గణనీయమైన ఫలితాలు నమోదు చేశాయి.

అభివృద్ధి చెందిన, వర్థమాన దేశాల మధ్య మూడేళ్ల లోపు పిల్లలకు అందే రెగ్యులర్ ఆరోగ్య సందర్శనలు, రోగనిరోధక టీకాలు, పోషకాహార సలహాలు వంటి సేవలలో ఎన్నో తేడాలు ఉన్నాయి. వర్థమాన దేశాలలో కుటుంబాలే ప్రధాన సంరక్షకుని పాత్ర పోషిస్తుండడంతో అవి పరిమితంగా ఉండడమే కాక తరచుగా వాటి మధ్య సమన్వయం లోపిస్తుంది. కొన్ని పేదదేశాలలో ప్రభుత్వాలు పటిష్టమైన మాతాశిశు సంరక్షణ అంశాలతో పాటు రూపొందించిన విస్తృతాధార సామాజిక రక్షణ కార్యక్రమాలు చక్కటి ఫలితాలు ఇస్తున్నాయి. మెక్సికోలో ఆపర్చునిడేడ్స్ అనే షరతులతో కూడిన నగదు బదిలీ కార్యక్రమం 2007లో 370 కోట్ల అమెరికన్ డాలర్ల బడ్జెట్‌తో 50 లక్షల కుటుంబాలకు లభ్యమైంది. ఈక్వెడార్ బోనోడె డెసార్రోల్లా హ్యూమనో క్లిష్ట పరిస్థితులలో ఉన్న మహిళలకు బేషరతుగా నగదు బదిలీలను అందిస్తుంది. ఇది పిల్లలలో చక్కటి అవయవ సమన్వయాన్ని, దీర్ఘకాల జ్ఞాపకశక్తిని కల్పించి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచిందని ఇటీవలి మదింపులు చూపాయి. నెలకు దాదాపు 15 అమెరికన్ డాలర్లకు సమానమైన బదిలీలవల్ల స్కూలు నమోదు రేట్లు 75 శాతం నుండి 85 శాతం పెరిగాయి. నిరుపేదలలో బాలకార్మికులను పదిహేను పర్సంటేజి పాయింట్లు తగ్గించాయి.

చిత్రం. **2:** తక్కువ జనన బరువు, ఒక మోస్తరు నుండి తీవ్ర మరుగుజ్జదనం ద్వారా చూపించే వాస్తవ పోషకాహార లోపం వర్థమాన దేశాలలో ఇది ప్రబలంగా ఉంది ముఖ్యంగా దక్షిణాసియాలో




1. సులభమైన అత్యంత తాజా సంవత్సరపు డేటా
2. మధ్య, తూర్పు యూరోప్, కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్
3. EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లో చిత్రం 2.4 చూడుము.




### *3 సంవత్సరాల వయసు నుండి నియత ప్రీ-స్కూలు లభ్యత: అసమాన విస్తరణ, భారీ అసమానతలు*

ప్రపంచ వ్యాప్తంగా ప్రీ-స్కూలు సౌకర్యాల లభ్యత క్రమేణా పెరుగుతోంది. 2006లో ECCE కార్యక్రమాలలో 13.90 కోట్ల మంది పిల్లలు నమోదయ్యారు. 1999లో వారి సంఖ్య 11.2 కోట్లు మాత్రమే. అయితే దేశం లోపల, ధనిక, పేద దేశాల మధ్య ఎంతో తేడాలు ఉన్నాయి. 2006లో, ప్రీ-ప్రైమరీ స్కూల నమోదు నిష్పత్తి (GER) ధనిక దేశాలలో 79 శాతం ఉండగా వర్థమాన దేశాలలో 36 శాతం ఉంది. ఉపసహారా ఆఫ్రికా, అరబ్ దేశాలలో దీనివ్యాప్తి చాలా తక్కువ. 2006లో, డేటా లభించిన ఉపసహారా ఆఫ్రికాలోని 35 దేశాలలో 17 దేశాలలో GER 10 శాతం కంటె తక్కువ ఉంది. మూడింటిలో 20 శాతం కన్నా తక్కువ ఉంది.

దేశ నగటు ఆదాయం పెరగడంతోపాటు ప్రీ-ప్రైమరీ విద్యలో పాల్గొనడం పెరుగుతుంది. అయితే ఇది ఆటోమేటిక్‌గా జరగదు. అధిక ఆదాయంకల ఎన్నో అరబ్ దేశాల కంటె పేద దేశాలైన ఘనా, కెన్యా, నేపాల్‌లలో నమోదు నిష్పత్తులు ఎక్కువగా ఉన్నాయి. దేశాలు ECCEని ప్రాధాన్యత రంగంగా భావిస్తున్నాయా లేదా అనే అంశంపైనే ఫలితాలు ఆధారపడి ఉన్నాయి. తక్కువ ఆదాయమున్న దేశాలలో నిధుల కొరత ఉన్నప్పటికీ దృఢమైన ప్రభుత్వ విధానాలు మార్పు తెస్తున్నాయి. ప్రస్తుతం మొత్తం విద్యారంగానికి అందే అంతర్జాతీయ సహాయంలో కేవలం 5 శాతం మాత్రమే ECCEకి లభిస్తుంది. అంతర్జాతీయ సహాయం ఇంకెంతో ప్రభావపూరిత పాత్ర పోషించే వీలుంది.

దేశాలలోపల ప్రీ-ప్రైమరీ విద్య లభ్యతలో గుర్తించదగిన తేడాలు ఉన్నాయి. ECCE ద్వారా పేద, గ్రామీణ కుటుంబాలకు చెందిన పిల్లలు అత్యధికంగా లాభపడే వీలుంది. కానీ దీని అవసరం అధికంగా ఉన్న వర్గాలకు చెందిన పిల్లలు అతి తక్కువగా వీటిని పొందుతున్నారని అంతర్జాతీయ ఆధారాలు సూచిస్తున్నాయి. ఆదాయం, ప్రాంతం, సాంఘిక-సాంస్కృతిక బృందాల ఆధారంగా ఉండే అసమానతలు స్పష్టంగా తెలుస్తున్నాయి.

- **ఆదాయం:** అత్యంత సంపన్న కుటుంబాలతో పోలిస్తే అతి పేదకుటుంబాలకు చెందిన పిల్లలు ప్రీ-ప్రైమరీ విద్యకు చాలా తక్కువగా హాజరవుతున్నారు. సిరియన్ అరబ్ రిపబ్లిక్‌లో అత్యంత ధనికులైన 20 శాతం జనాభాకు చెందిన పిల్లలకు అత్యంత పేదలైన 20 శాతం జనాభా పిల్లల కంటే బాల్యం కార్యక్రమంలో పాల్గొనే అవకాశం 5 రెట్లు ఎక్కువగా ఉంది. ఇందుకు కారణం సౌకర్యాలు లేకపోవడం, అధిక ధర, నాణ్యత సరిగా లేదని గుర్తించగలిగే తల్లిదండ్రులు.

- **ప్రాంతం:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు చాలా దేశాలలో స్పష్టంగా ఉన్నాయి. భౌగోళిక అసమానతలు కూడా. కోట్ డి ఐవరీలో హాజరు రేట్లు అబిడ్జాన్‌లో 19 శాతం ఉండగా, మారుమూల ఈశాన్య ప్రాంతంలో 1 శాతం కన్నా తక్కువ ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో మురికివాడవాసులు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

- **సాంఘిక-సాంస్కృతిక బృందం:** ECCE లభ్యత, అందులో పాల్గొనడంపై భాష, జాతి, మతం అన్నీ ప్రభావం చూపుతాయి.

ECCEని ఎక్కువ సమానత్వంతో కూడినదిగా చేసేందుకు పోరాడే వాటిలో కేవలం వర్థమాన దేశాలు మాత్రమే లేవు. OECD దేశాలలో కూడా ప్రీ-స్కూలు లభ్యతలో భారీ అసమానతలు ఉన్నాయి. ఉదా. ఫ్రాన్స్, కొన్ని స్కాండినేవియా దేశాలలో ప్రీ-ప్రైమరీ విద్యలో దాదాపు అందరు పిల్లలు చేరగా, అమెరికాలో ఆ రేటు 60 శాతమే. అనేక ధనిక దేశాలకు భిన్నంగా, అమెరికాలో ECCEపై జాతీయ ప్రమాణాలుగానీ నియంత్రణా వ్యవస్థగానీ లేకపోవడంవల్ల నాణ్యతలోనూ, లభ్యతలోనూ ఎంతో అంతరముంది. పేదలను ఉద్దేశించిన హెడ్‌స్టార్ట్ వంటి కేంద్ర ప్రభుత్వ చొరవలు మిశ్రమ ఫలితాలను ఇస్తున్నాయి. ఎన్నో మిగతా దేశాలలోవలెనే అమెరికాలో కూడా ప్రీ-స్కూలుపై అవలంబిస్తున్న ప్రస్తుత దృక్పథాల కారణంగా పిల్లలందరు జీవితాన్ని సమానంగా ప్రారంభించలేకపోతున్నారు.

## UPE దిశలో ప్రగతి:
### మలుపురాయి వద్ద దేశాలు

*లక్ష్యం 2: 2015 నాటికి పిల్లలందరికీ ముఖ్యంగా బాలికలకు, ప్రతికూల పరిస్థితులలో ఉన్న పిల్లలకు, జాతిపరంగా అల్పసంఖ్యాకుల పిల్లలకు మంచి నాణ్యతగల ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను అందుబాటులోకి తెచ్చి, పూర్తి చేయించాలి.*


2015 నాటికి UPEని సాధిస్తామన్న ప్రభుత్వాలు మిగిలిన ఏడేళ్ల కాలంలో తమ ప్రతిజ్ఞ నిలబెట్టుకుంటాయా? ప్రస్తుత మార్గంలో వెళ్లినట్లయితే నిలబెట్టుకోలేవు. ప్రగతి చాలా మందకొడిగా, అసమానతలతోను నిండి ఉంది. ఇలా గమ్యం చేరడం కష్టం.

1999 కంటె 2006లో ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే వారి సంఖ్య 4 కోట్లు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా సాధించిన నమోదు పెరుగుదలను మొత్తం ఉపసహారా ఆఫ్రికా, అరబ్ దేశాలు, దక్షిణ, పశ్చిమాసియాలే సాధించాయి. మిగతా ప్రాంతాలలో స్కూలులో చేరేవారి సంఖ్య కొద్దిగా తగ్గింది. దీనికి ప్రధాన కారణం బడికి వెళ్లే వయసుగల జనాభా తగ్గడం.

ప్రాథమిక విద్యకు సరిపోయే అధికార వయో వర్గానికి చెందిన పిల్లలు ఎంత వరకు నమోదు అవుతున్నారనే దానిని ప్రాథమిక నికర నమోదు నిష్పత్తి చూపిస్తుంది. వర్థమాన దేశాలన్నింటికీ చెందిన సగటు NER 1999 నుండి పెరిగింది. ఈ పెరుగుదల 1990లో ఉన్న రేటుకు రెట్టింపుగా ఉంది. అది 2006లో 85% కి చేరింది. (చిత్రం 3) ప్రాథమిక విద్యకు ఎన్నో దేశాలలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం దీనికి ప్రధాన కారణం. ఉపసహారా ఆఫ్రికాలో సగటు వార్షిక NER డకార్‌కి ముందటి దశాబ్దంతో పోలిస్తే 1999-2006 మధ్య 6 రెట్లు పెరిగి, 70 శాతం కి చేరింది. దక్షిణ, పశ్చిమ ఆసియాలలో కూడా ఇది 75 శాతం నుండి 86 శాతం కి వేగంగా పెరిగింది.

కొన్ని అద్భుత విజయగాథలు కూడా ఉన్నాయి. ఇథియోపియా తన NERని రెట్టింపు చేసి, పాఠశాల విద్య లభ్యతను నాటకీయంగా పెంపొందించి అసమానతలను తగ్గించింది. దీనికి అది చేపట్టిన బృహత్తరమైన గ్రామీణ పాఠశాల నిర్మాణ కార్యక్రమం కొంత వరకు కారణం. అంతర్యుద్ధం ఉన్నప్పటికీ నేపాల్‌లో 1996-2004 మధ్య NER 65 శాతం నుండి 79 శాతం కి పెరిగింది (బాక్స్ 2). అరబ్ దేశాలలో 1999 అత్యంత తక్కువ NER గల నాలుగు దేశాలు - జిబోటీ, మారిటానియా, మొరాకో, యెమన్‌లు చక్కటి ప్రగతి సాధించాయి. బడిఫీజులు రద్దు చేయడం, బళ్లు, ఉపాధ్యాయులు, పాఠ్యసామగ్రిపై ప్రభుత్వ ఖర్చు పెంచడం, అసమానతలను తగ్గించడానికి ప్రోత్సాహకాలను ఇవ్వడంతో కూడిన ప్రభుత్వ విధానాలు ఇందులో ప్రధాన పాత్ర పోషించాయి. అలాగే అంతర్జాతీయ సహాయం కూడా.

చిత్రం 3: 1999, 2006లో ప్రాంతాల వారీగా ప్రాథమిక విద్యలో నికర నమోదు నిష్పత్తులు, వెయిటెడ్ సగటు




మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్టు, 2009లో పట్టిక 2.3 చూడండి.

పేద, గ్రామీణ కుటుంబాలకు చెందిన వంచితులైన బాలలు ఇసిసిఇ ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందే అవకాశం ఉన్నప్పటికీ హాజరు రేట్లు అతి తక్కువగా ఉన్నాయి.

## బాక్స్ 2: UPE సాధన దిశలో దూసుకెళ్తున్న నేపాల్

2006లో ముగిసిన హింసాత్మకమైన అంతర్యుద్ధ ఉన్నప్పటికీ నేపాల్ UPE దిశలో 2000 నుండి నిరంతరాయి ప్రగతి సాధించింది. 2001-2006 మధ్య NER 81శాతం నుండి 86శాతం కి పెరిగింది. రిటెన్షన్ స్థాయి మెరుగైంది. 5వ తరగతి వరకు కొనసాగేరేటు 1999లో 57 శాతం ఉండగా, 2005లో 79%కి చేరింది. డకార్‌కు ముందు బడికి వెళ్లని పిల్లల సంఖ్య 10 లక్షలు ఉండగా 2006లో 7 లక్షలకు తగ్గింది. సత్వర ఫలితాలు సాధించడం కోసం ప్రభుత్వ విధానాల సంస్కరణలు తోడ్పడతాయనడానికి నేపాల్ అనుభవం ఒక ఉదాహరణ. ఇందుకు కీలక కారకాలలో స్థానిక జవాబుదారీతనాన్ని పటిష్టం చేయడం, ప్రతికూల పరిస్థితులలో ఉన్న పిల్లలకు స్కాలర్‌షిప్‌ల ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం, మౌలికసదుపాయాల విస్తరణ, నాణ్యతపై దృష్టిసారింపు, ప్రభావపూరితమైనదాతల మద్దతు ఉన్నాయి.

### *బడికి వెళ్లని పిల్లలు: గమ్యం*

చాలా దూరం 1999లో బడికి వెళ్లని పిల్లల కన్నా 2006లో బడికి వెళ్లని పిల్లల సంఖ్య 2.8 కోట్లు తక్కువ. 1990లతో పోలిస్తే డకార్ తరువాత నాటకీయమైన ప్రగతి సాధించినట్లు స్పష్టమవుతుంది. అయితే ప్రైమరీ పాఠశాల వయసు గల 7.5 కోట్ల మంది పిల్లలు ఇంకా బడికి వెళ్లడం లేదు. వారిలో 55 శాతం మంది బాలికలు. పాఠశాలకు వెళ్లని జనాభా కొన్ని ప్రాంతాలు, దేశాలలో కేంద్రీకృతమై ఉంది. మొత్తం బడికి వెళ్లని పిల్లలలో దాదాపు నగం (47 శాతం) ఉపసహారా ఆఫ్రికాలో ఉన్నారు. బడికి వెళ్లని పిల్లల సంఖ్య పది లక్షలను దాటిన దేశాలు ఎనిమిది1 ఉన్నాయి. ఇవి 1999 తరువాత మిశ్రమ ఫలితాలు సాధించాయి.

ప్రస్తుత పోకడలు కొనసాగితే 2015 నాటికి భవిష్యత్తు అంచనాలలో చేర్చిన 134 దేశాలలో బడికి వెళ్లని పిల్లల సంఖ్య 2.9 కోట్లకు కొద్దిగా తక్కువ ఉంటుంది.

బడికి వెళ్లని పిల్లల భవిష్యత్తు అంచనాలు ఆందోళనకరంగా కనబడ్తున్నాయి. ప్రస్తుత పోకడలు కొనసాగితే 2015 నాటికి భవిష్యత్తు అంచనాలలో చేర్చిన 134 దేశాలలో బడికి వెళ్లని పిల్లల సంఖ్య 2.9 కోట్లకు కొద్దిగా తక్కువ ఉంటుంది. 2015 నాటికి బడికి వెళ్లని పిల్లల సంఖ్య నైజీరియాలో (76 లక్షలు) అత్యధికంగా ఉంటుంది.2 ఆ తరువాత స్థానాల్లో పాకిస్థాన్ (37 లక్షలు), బుర్కినోఫాసో, ఇథియోపియా (ఒక్కొక్కటి 11 లక్షలు), నైగర్, కెన్యా (ఒక్కొక్కటి 9 లక్షలు) ఉంటాయి. ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో బడికి వెళ్లని పిల్లలు ఉన్న కేవలం 3 దేశాలు - బంగ్లాదేశ్, బ్రెజిల్, భారతదేశం-2015 నాటికి 97 శాతం కంటె ఎక్కువ NER సాధించే దిశలో ఉన్నాయి. (చిత్రం 4)

గత పోకడల ఆధారంగా ఈ భవిష్యత్తు అంచనాల నుండి ఈ సంఖ్యలు రాబట్టారు. అయితే పోకడలే భవిష్యత్తు కాదు. అవి ప్రభుత్వ విధాన చొరవలపై ఆధారపడి ఉంటాయి. పిల్లలను బడికి పంపడంలో తక్కువ ఆదాయమున్న దేశాలైన ఇథియోపియా, నేపాల్, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా తమకన్నా ధనిక దేశాలైన నైజీరియా, పాకిస్థాన్‌ల కంటె మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయి. 1999లో 30 లక్షల మంది బడికి వెళ్లని పిల్లల సంఖ్య కలిగిన యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా ఏడు సంవత్సరాలలో అంటే 2006 నాటికి ఈ సంఖ్యను ఒక లక్ష యాభైవేలకు తగ్గించింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ విధాన చొరవలే. బడికి వెళ్లని పిల్లలో 1/8 వంతు కలిగిన నైజీరియా, పాకిస్థాన్ రెండింటిలోనూ బలహీన ప్రభుత్వాలు ఉండడం వల్ల నిధుల కేటాయింపు, సౌకర్యాల సృష్టిలో ఉన్నతస్థాయి అసమానతలను చవిచూస్తున్నాయి.


### *ప్రాథమిక పాఠశాలల ద్వారా ముందంజ: డ్రాపువుట్, రిపిటీషన్, మనుగడ రేట్లు*

అనేక వర్ధమాన దేశాలలో ప్రైమరీ స్కూలు విద్యలో రిపిటీషన్ ఎక్కువగా ఉంది అంటే సాఫీగా స్కూలు చదువు పూర్తిచేయడమనేది చాలా అరుదుగా జరుగుతోంది. చాలా మంది పిల్లలు చదివిన తరగతులనే మళ్లీ చదువుతున్నారు. డేటా లభించిన 31 ఉపసహారా ఆఫ్రికా దేశాలలో, 11 దేశాలలో 1వ తరగతి రిపిటీషన్ రేట్లు, తొమ్మిది దేశాలలో 2వ తరగతి రిపటీషన్ రేట్లు 20 శాతం పైగా ఉన్నాయి. బరుండి, కేమరూన్, కామొరోస్ దేశాలలో 1వ తరగతి రిపిటీషన్ రేట్లు 30 శాతం మించాయి. చదివిన తరగతినే మళ్లీ చదివేవారివల్ల ప్రభుత్వాలపై వ్యయభారం పెరుగుతోంది.

1. బంగ్లాదేశ్, బుర్కినఫాసో, ఇథియోపియా, భారతదేశం, కెన్యా, నైగర్, నైజీరియా, పాకిస్థాన్

2. ప్రొజెక్షన్లలో చేర్చిన 134 దేశాలలో, 2006లో ప్రపంచవ్యాప్తంగా బడికి వెళ్లని 7.5 కోట్ల మంది పిల్లలలో 2/3 ఉన్నారు. (4.8 కోట్లు)

**చిత్రం 4: ఎంపిక చేసిన దేశాల వారీగా 2006లో బడికి వెళ్లని పిల్లల సంఖ్య అంచనాలు, 2015 నాటి పోకడలు.**




1. లభ్యమైన సమాచారం మేరకు 2006లోబడికి వెళ్లని పిల్లల సంఖ్య 5,00,000 కంటె ఎక్కువ ఉన్న దేశాలను ఇందులో చేర్చారు.

మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2009లో పట్టిక 2.5 చూడుము

రిపిటీషన్ వ్యయం మొజాంబిక్ విద్య బడ్జెట్‌లో 12% ఉండగా, బురుండీ ప్రభుత్వ వ్యయంలో 16% ఉంది. తరగతి రిపిటీషన్‌వల్ల లాటిన్ అమెరికా కరీబియన్ ప్రభుత్వాలు ప్రతిసంవత్సరం 1200 కోట్ల అమెరికన్ డాలర్లు ఖర్చు చేస్తున్నాయి. రిపిటీషన్ కుటుంబాలపై ముఖ్యంగా పేదకుటుంబాలపై భారం వేస్తోంది.

UPEని సాధించడం కోసం దేశాలు నమోదును అధికం చేసి, ఎక్కువ మంది ప్రైమరీ స్కూలు విద్యను పూర్తి చేసేలా చూడాలి. పిల్లలు స్కూలులో చేరేలా చూడడం, వారు ప్రైమరీ విద్యను పూర్తి చేసేలా చేయడం అనేవి జంట సవాళ్లు. 2000 సంవత్సరం నుండి కొన్ని దేశాలలో నమోదు రేట్లు నాటకీయంగా పెరిగినప్పటికీ మనుగడ రేట్లు మెరుగువడలేదు. అంటే బడిలో చేరిన వారందరూ ప్రాథమిక విద్యను పూర్తి చేయలేదు. సార్వత్రిక నమోదు దిశలో మెడగాస్కర్ నాటకీయమైన ప్రగతి సాధించింది. కానీ ప్రాథమిక పాఠశాల చివరి తరగతిలో నాటకీయంగా మనుగడ రేటులో తగ్గుదల కనబడింది. నేపాల్ మాత్రం వేగంగా నమోదు రేట్లను పెంచగలగడమేకాక పటిష్టమైన మనుగడ రేట్ల పెరుగుదలను సాధించగలిగింది. ఆఖరి తరగతిలో చేరినవారందరూ ప్రాథమిక విద్యను పూర్తి చేస్తారనుకోరాదు. సెనగల్‌లో ప్రాథమిక పాఠశాల వయసు విద్యార్థులలో కేవలం 30 శాతం మంది మాత్రమే మొత్తం ప్రాథమిక విద్యను పూర్తి చేయగలుగుతున్నాయి.

### *అవకాశాలలో అంతరాలు*

ధనిక, పేద దేశాలలో అవకాశాలలో తీవ్ర అంతరాలు ఉన్నాయి. కెనడా, జపాన్ వంటి ధనిక దేశాలలో 25 నుండి 34 సంవత్సరాల వయసు జనాభాలో సగానికన్నా ఎక్కువ మంది తృతీయ స్థాయి విద్యకు చేరుతారు. బంగ్లాదేశ్, గ్వాటెమాలా వంటి పేదదేశాలలో ఇందుకు భిన్నంగా సగం మంది పిల్లలు ప్రాథమిక పాఠశాల విద్యను కూడా పూర్తిచేయడం లేదు. ఫ్రాన్స్‌లో తృతీయ స్థాయి విద్యలో చేరే పిల్లల సంఖ్య బెనిన్ లేదా నైగర్‌లో ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేసిన పిల్లల సంఖ్యకు రెట్టింపు ఉంది.


ఆదాయం, ప్రాంతం, భాష, లింగం, జాతి వంటి అంశాల ఆధారంగా దేశంలో గల అసమానతలు కూడా విద్యకు అవకాశాలను నిర్ధారించి, UPE దిశలో ప్రగతికి అడ్డుపడ్తున్నాయి.

- **ఆదాయ-ఆధారిత అసమానతలు** ఇండోనేషియా, పెరూ, ఫిలిప్పీన్స్, వియత్నాం వంటి ప్రపంచంలోని అతిపేద దేశాలలోని అతి సంపన్న కుటుంబాలు UPEని చేరుకోగా నిరుపేదలు వెనుకబడి ఉన్నారు. డేటా వెల్లడించిన ఆసక్తికరమైన విషయమేమిటంటే ఒక దేశం సగటు సంపద లేదా మొత్తం మీద పాఠశాల హాజరుస్థాయిలతో నిమిత్తం లేకుండా 20 శాతం అతి సంపన్న కుటుంబాలలో పుట్టిన పిల్లల హాజరురేట్లు ఒకే విధంగా ఉన్నాయి.
ఉదాహరణకు నైజీరియా జాతీయ సగటు చాలా తక్కువగా ఉన్నప్పటికీ భారత్, నైజీరియాలలో 20% అతి సంపన్న కుటుంబాల పిల్లల హాజరు రేట్లు ఒకే విధంగా ఉన్నాయి. అతిపేద కుటుంబాల పిల్లలలో అధిక సంఖ్యలో బడికి వెళ్లడం లేదు కనుక డకార్ లక్ష్యాల సాధనకు చేపట్టే ప్రయత్నాలు ఈ వర్గంపై దృష్టి సారించాలి.

- **గ్రామీణ-పట్టణ అసమానతలు** అనేక దేశాలలో పట్టణ పిల్లల కంటే గ్రామీణ బాలలు బడికి హాజరయ్యే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. వారు బడి మానేసే అవకాశాలు కూడా అధికంగా ఉన్నాయి. సెనగల్‌లో బడికి హాజరయ్యే పట్టణ పిల్లల సంఖ్య,

**చిత్రం 5:**

**అవకాశాలలో అసమానతలు: ఒఇసిడి దేశాలలో తృతీయ స్థాయి విద్యకు చేరే జానాభా, వర్ధమాన దేశాలలో ప్రాథమిక విద్య పూర్తిచేసే అవకాశం**




1. ఈ దేశాలలో సంబంధించిన డేటాలో ప్రాథమిక విద్యలో ఆఖరి తరగతిలో చేరడం వరకు మనుగడరేటును సూచిస్తున్నాయి, అది ఎప్పుడూ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన రేటుకు సమానంగానో, ఎక్కువగానో ఉంటుంది.
మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2009 చిత్రం 2.19 చూడుము.

గ్రామీణ పిల్లల సంఖ్యకు రెట్టింపు ఉంది. పేదరికం, బాలకార్మిక వ్యవస్థపై దాని ప్రభావం, పోషకాహార లోపం ఇందుకు కారణమవుతున్నాయి.

సెనగల్‌లో బడికి హాజరయ్యే పట్టణ పిల్లల సంఖ్య, గ్రామీణ పిల్లల సంఖ్యకు రెట్టింపు ఉంది.

- **మురికి వాడల వాసులు ఎదుర్కొంటున్న అసమానతలు:** సాధారణంగా మురికి వాడలలో నివసించే వారిలో పేదరికం స్థాయి, పిల్లల్లో అనారోగ్యం స్థాయి అధికంగా ఉంటాయి. వారిలో చాలా తక్కువ మంది చదువుకోగలుగుతారు. బెనిన్, నైజీరియాలలో మురికి వాడవాసుల హాజరురేట్లు పట్టణ పిల్లల కన్నా ఇరవై పర్సంటేజ్ పాయింట్లు తక్కువ ఉన్నాయి. బంగ్లాదేశ్, గ్వాటెమాలాతో పాటు ఆరు దేశాలలో మురికివాడల పిల్ల హాజరు రేట్లు గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల హాజరు రేట్ల కన్నా తక్కువగా ఉన్నాయి.
- **భాష-ఆధారిత అసమానతలు:** వివిధ భాషలకు చెందిన సముదాయాల మధ్య పాఠశాల హాజరు, పాఠశాల విద్య పూర్తి చేయడానికి సంబంధించి ఎన్నో అసమానతలు ఉన్నాయి. మాతృభాషలో బోధన ద్వారా స్కూలు హాజరును పెంచవచ్చని ఇటీవలి అధ్యయనాలు తెలిపాయి.

### *UPE మూడు అడ్డంకులు: బాలకార్మికులు, అనారోగ్యం, వైకల్యం*

UPE సాధించడంలో ప్రతిదేశం తనదైన ప్రత్యేక సవాళ్ల ఎదుర్కొంటోంది. అత్యంత సాధారణమైన మూడు అడ్డంకులు ఇవి:

- **బాల కార్మికులు:** సార్వత్రిక నమోదు, ప్రాథమిక విద్య పూర్తిచేయడంలో దిశలో ప్రగతి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో ముడిపడి ఉంది. 2004లో 21.8 కోట్ల మంది బాలకార్మికులు ఉన్నారు.3 వారిలో 16.6 కోట్ల మంది 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయసువారు. ఇది విద్యాహక్కు ఉల్లంఘన మాత్రమేకాక అంతర్జాతీయ బాలకార్మిక ఒప్పందం ఉల్లంఘన కూడా. పాఠశాలలో ఆలస్యంగా చేరడం, పాఠశాలల్లో హాజరు తగ్గడం, తొందరగా బడిమానేయడానికి బాలకార్మిక వ్యవస్థకు మధ్య సంబంధం ఉంది. బాలకార్మిక వ్యవస్థకు కారణాలు సంక్లిష్టమైనవి: బడికి దూరంగా ఉండడం, బడి ఫీజు, విద్య నాణ్యత తక్కువగా ఉండడం, కుటుంబ పేదరికం పిల్లలను పనివైపు నెడ్తున్నాయి. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం, స్కూలు ఫీజు రద్దు చేయడం, పాఠశాలలో భోజన కార్యక్రమాలు. ఆర్థిక ప్రోత్సాహకాల వంటి ఆచరణాత్మక చర్యలు అవసరం. కెమరూన్, ఘనా, కెన్యా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా దేశాలలో స్కూలు ఫీజును రద్దు చేయడం బాలకార్మికుల సంఖ్యను తగ్గించడానికి దోహదపడింది.
- **UPEకి ఆరోగ్యపరమైన అడ్డంకులు:** ప్రపంచమంతటా లక్షలాది మంది పిల్లలు ఆకలి, సూక్ష్మ పోషక పదార్థలోపం, ఇన్‌ఫెక్షన్ పర్యవసానాలతో బాధపడ్తున్నారు. ఇవన్నీ పాఠశాల హాజరు, నేర్చుకోవడం, పాఠశాల చదువును పూర్తి చేసే అవకాశాలను తగ్గిస్తాయి. పాఠశాల వయసు పిల్లలలో 6 కోట్ల మంది అయోడిన్ లోపంతో బాధపడ్తున్నారు. అది వారి మేధా వికాసాన్ని దెబ్బతీస్తోంది. ఏకాగ్రతపై ప్రభావం చూపే రక్తహీనతతో 20 కోట్ల మంది బాధపడ్తున్నారు. పాఠశాలలపై దృష్టిసారించే ప్రజారోగ్య కార్యక్రమాలు మార్పు తేగలవు. కెన్యాలో, ఇంటస్టైనల్ హెల్మెంతిస్‌పై నిర్వహించిన పాఠశాల ఆధారిత చికిత్స ప్రచార కార్యక్రమం ద్వారా ఇన్‌ఫెక్షన్ రేట్లు తగ్గడమేకాక పాఠశాలలకు గైర్హాజరీ నాలుగోవంతు తగ్గింది. UPE దిశలో ప్రగతికి నానాటికి పెద్ద అడ్డంకిగా మారుతున్న హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు ప్రజారోగ్య ప్రచార కార్యక్రమాలు తోడ్పడతాయి.
- **వికలాంగ విద్యార్థులు:** మే 2008 నుండి అమల్లోకి వచ్చిన వైకల్యంగల వ్యక్తుల హక్కులపై ఐక్యరాజ్య సమితి ఒప్పందం వికలాంగుల విద్య హక్కుకు మద్దతును అందించే సరికొత్త చట్టబద్ధ పనిముట్టుగా మారింది. అయినప్పటికీ బడికి వెళ్లని వారిలో వైకల్యం గల పిల్లల సంఖ్య అధికంగా ఉంటోంది. 6 నుండి 11 సంవత్సరాల వయసు వికలాంగ బాలలకు, వైకల్యంలేని బాలలకు మధ్య స్కూలు హాజరు రేట్లలో గల తేడాను పరిశీలించినట్లయితే, అది భారత్‌లో పది పర్సంటేజ్ పాయింట్లు, ఇండోనేషియాలో 60 పర్సంటేజ్ పాయింట్లు ఉంది. స్కూలు దూరంగా ఉండడం, స్కూలులో సదుపాయాల లేఅవుట్, డిజైన్, సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత వికలాంగ బాలలు పాఠశాలకు హాజరుకావడంలో అడ్డంకులుగా ఉన్నాయి. వికలాంగుల పట్ల నకారాత్మక దృక్పథం కూడా పెద్ద అవరోధంగా ఉంది. సౌకర్యాలను అందుబాటులోకి తేవడం కోసం, వికలాంగులపట్ల ప్రజల ధోరణులను మార్చడానికి ప్రజానాయకత్వం అవసరం. ఇందుకు చక్కటి ఉదాహరణ ఉగాండా. ఈ దేశంలో వికలాంగుల మానవ హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారు. సంకేత భాషను అధికారిక భాషగా గుర్తించారు. బధిరవిద్యార్థులు నేర్చుకోవడానికి అందే తగిన మద్దతుతో స్థానిక పాఠశాలలకు హాజరవుతారు.

**బాక్స్ 3: UPE సాధించడం – చక్కటి పనితీరు కనబరిచిన వారి నుండి నేర్చుకోవలసిన పాఠాలు**

UPE దిశలో ప్రగతిని వేగిరపరచడానికి నమూనా ఏదీ లేకపోయినప్పటికీ చక్కటి పనితీరు కనబరచిన వారి అనుభవం నుండి నేర్చుకోదగిన ఐదు పాఠాలను నివేదిక గుర్తించింది.

- రాజకీయ నిబద్ధత, ప్రభావపూరితమైన ప్రణాళికీకరణ ఊతంగా కలిగిన బృహత్తర లక్ష్యాలను నిర్ధారించడం.
- సమానత్వాన్ని సాధించడంపై దృష్టిసారించడం; పేద, ఇతరత్రా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనే పిల్లలు గురయ్యే వ్యవస్థాత్మక అసమానతలు తగ్గించడం.
- సాఫీగా ముందంజవేయడం, నేర్చుకునే ఫలితాలపై దృష్టిపెట్టి లభ్యతను విస్తరిస్తూ నాణ్యతను పెంచడం.
- పేదరిక వ్యతిరేక నిబద్ధతలను పటిష్టపరచడం, పేద కుటుంబాలకు మద్దతు అందించడం.
- సమానత్వ సమస్యలను పరిష్కరిస్తూ అన్ని రంగాలలో పాలనను పటిష్టం చేయడం.

3. 15 సంవత్సరాల లోపు పిల్లలు విద్యను పొందనీయకుండా ఉన్న లేదా వారి శారీరక, మానసిక అభివృద్ధికి ప్రమాదకరంగా ఉన్న ఫుల్ టైమ్ పని చేసేవారిని అంతర్జాతీయ కార్మిక సంస్థ బాలకార్మికులుగా గుర్తిస్తుంది.




యునైటెడ్ కింగ్డమ్‌లో ఆటలో పాల్గొంటున్న వికలాంగ బాలుడు

## సెకండరీ విద్య, ఆ తరువాతి చదువు: కొన్ని విజయాలు

మొత్తంమీద సెకండరీ విద్యలో నమోదు పెరుగుతోంది. 1999లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల మంది సెకండరీ విద్యలో నమోదుకాగా 2006లో ఈ సంఖ్య 51.3 కోట్ల విద్యార్థులకు పెరిగింది. ప్రపంచ నగటులో సెకండరీ NERలో ప్రాంతాల మధ్య, దేశాల మధ్య భారీ అంతరాలు ఉన్నప్పటికీ అది 52% నుండి 58%కి పెరిగింది.

అభివృద్ధి చెందిన దేశాలు, మార్పుచెందుతున్న అనేక దేశాలు సార్వత్రిక నమోదుకు దగ్గరవుతున్నప్పటికీ, వర్ధమాన దేశాలలో మిశ్రమ పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. 2006లో ఉపసహారా ఆఫ్రికాలో సెకండరీ విద్య NER కేవలం 25 శాతం కాగా, దక్షిణ, పశ్చిమ ఆసియాలలో ఇది 45 శాతం ఉంది. అనేక విద్యావ్యవస్థలలో ముఖ్యంగా తూర్పు ఆసియా, లాటిన్ అమెరికా, కరీబియన్, అరబ్ దేశాలు, ఉపసహారా ఆఫ్రికాలో దిగువ సెకండరీ స్థాయి నుండి ఎగువ సెకండరీ స్థాయికి మారేటప్పుడు చాలా మంది బడిమానేస్తున్నారు. ప్రపంచస్థాయిలో 2006లో దిగువ సెంకడరీ విద్యలో నగటు GER (78 శాతం) ఎగువస్థాయి GER (53 శాతం) కన్నా చాలా ఎక్కువగా ఉంది.

సెంకడరీ విద్యలో, దేశాల మధ్య అసమానతల కంటే దేశం లోపల గల అసమానతలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. సెకండరీ నమోదు, మనుగడ రేట్లను ఆదాయం, భాష సంబంధిత అసమానతలు నిర్ధారిస్తున్నాయి. అనేక వర్ధమాన దేశాలలో అతిపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సెకండరీ విద్యను పూర్తిచేసే అవకాశాలు చెప్పుకోదగినంత తక్కువగా ఉంటున్నాయి. మొజాంబిక్‌లో 16 నుండి 49 సంవత్సరాల వయసుగల పోర్చుగీసు మాట్లాడే వారిలో 43 శాతం సెకండరీ పాఠశాలలలో కనీసం ఒక తరగతి పూర్తిచేస్తుండగా కేవలం ప్రాంతీయ భాషను మాత్రమే మాట్లాడగలిగిన వారు 6 శాతం నుండి 16 శాతం మంది మాత్రమే సెకండరీ పాఠశాలలలో ఒక తరగతి పూర్తి చేస్తున్నారు.

డకార్ సమావేశం అనంతరం తృతీయ స్థాయి వేగంగా విస్తరించింది. ప్రపంచ వ్యాప్తంగా 1999లో 5.1 కోట్ల మంది విద్య తృతీయ స్థాయికి విద్య కోసం నమోదు చేసుకోగా 2006లో ఇది 14.4 కోట్లకు పెరిగింది. వర్ధమాన దేశాలలో అనేక కొత్త ప్రదేశాల్లో తృతీయ స్థాయి విద్యా సంస్థలు వెలిశాయి దానితో తృతీయ స్థాయి విద్యార్థుల సంఖ్య 1999లో ఉన్న 4.7 కోట్ల నుండి 2006లో 8.5 కోట్లకు పెరిగింది. ఇటువంటి సత్వర పెరుగుదలలో కూడా అసమానతలు ఉన్నాయి. ఉత్తర అమెరికా, పశ్చిమ యూరోప్‌లో తృతీయ స్థాయి GPRలు 70 శాతం ఉండగా లాటిన్ అమెరికాలో 32 శాతం, అరబ్ దేశాలలో 22 శాతం, ఉపసహారా ఆఫ్రికాలో 5 శాతం ఉన్నాయి. అంతేకాక విస్తృతమైన ఈ అంతరాలు సమీకరణంలోని పరిమాణాలనే చూపుతున్నాయి. పరిణామపరంగా ఉన్న అంతరాలు కూడా ముఖ్యమైనవి. డాలర్లలో చూస్తే 2004లో ఫ్రాన్స్, విశ్వవిద్యాలయ విద్యార్థి పెట్టిన ఖర్చు పెరూ లేదా ఇండోనేషియా చేసిన ఖర్చు కన్నా 16 రెట్లు ఎక్కువ.

### బాక్స్ 4: యువత, వయోజనుల జీవితకాల విద్యావసరాలను తీర్చడం

లక్ష్యం 3: తగినంత నేర్చుకునే, జీవన-నైపుణ్యాల కార్యక్రమాలకు సమానంగా అందుబాటులోకి తేవడం ద్వారా యువత, వయోజనులందరి నేర్చుకునే అవసరాలు తీరేలా చూడడం.

లక్ష్యం 4: 2015 నాటికి వయోజన అక్షరాస్యత రేటులో 50 శాతం పెరుగుదల సాధించడం. ముఖ్యంగా మహిళల అక్షరాస్యత రేటును మెరుగుపరచడం. వయోజనులందరికీ కనీస విద్యను పొందడానికి, విద్యను కొనసాగించడానికి సమాన లభ్యత

వయోజన విద్యాకార్యక్రమాల అవసరాలు తీరడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది బడికి వెళ్లని యువతకు, 77.6 కోట్ల మంది వయోజనులకు కనీస అక్షరాస్యత నైపుణ్యాలు లేవు. వారి జీవితకాల విద్యాభ్యాసం, లేదా నైపుణ్యాల శిక్షణ అందుబాటులో లేవు. అనేక ప్రభుత్వాలు వ్యూహాలు, విధానాలలో అనియత విద్యకు ప్రాధాన్యాన్ని ఇవ్వడం లేదు. ప్రస్తుతమున్న కార్యక్రమాలను సమన్వయపరచడానికి చాలా తక్కువగా కృషిచేస్తున్నాయి. వయోజన విద్యా కార్యక్రమాల కోసం ప్రభుత్వ నిధులను చాలా తక్కువగా కేటాయిస్తున్నాయి.

'వయోజన విద్య', 'జీవన నైపుణ్యాలు', 'అనియత విద్య' గురించి అభిప్రాయాలు తరచుగా అస్పష్టంగా ఉండడంవల్ల వాటిని అన్వయించవలసిన అవసరం ఉంది. EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2008 ముప్పై అనియత విద్యావ్యవస్థలను సవివరంగా పరిశీలించి వాటిలో దేశాల వారీగా విస్తృత తేడాలను కనుగొంది. మెక్సికో, నేపాల్, సెనగల్ వంటి కొన్ని దేశాల అనియత విద్యను వయోజన విద్యగా భావిస్తున్నాయి. బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి దేశాలు విస్తృత కోణంతో దీనిని చూస్తు నియత విద్యకు తోడుగా వెనులుబాటును, కార్యక్రమ వైవిధ్యానికి ప్రాధాన్యాన్ని ఇచ్చే విద్యగా పరిగణిస్తున్నాయి. విభిన్న దృక్పథాలు ఈ లక్ష్యాన్ని శాస్త్రీయంగా పర్యవేక్షించడాన్ని సవాలుగా మారుస్తున్నాయి.

జీవన కాలవిద్య కోసం ఉద్దేశాన్ని మరింత స్పష్టం చేయవలసిన అవసరం, డేటా సరఫరాను అవసరం, పెంచవలసిన దృఢమైన రాజకీయ నిబద్ధతను చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది. మరింత ప్రభావపూరితమైన డేటా సేకరణ దిశలో మొదటి అడుగుగా, వయోజన విద్య అవసరాలను విభిన్న స్టేక్ హోల్డర్లు ఎలా నిర్వచిస్తున్నారు, ఏయే గ్రూపులపై దృష్టిపెడ్తున్నారు. ఏయే రకాల నైపుణ్యాలు నేర్పుతున్నారు. కార్యక్రమాలు ఎలా అమలుచేస్తున్నారు, ప్రస్తుత నిధుల వనరులతో అవి మనగలుగుతాయా అనే వాటిపై మెరుగైన సమాచారం అవసరం.

## వయోజన అక్షరాస్యత: ఇంకా నిర్లక్ష్యానికి గురవుతోంది

*లక్ష్యం 4: 2015 నాటికి వయోజన అక్షరాస్యత రేటులో 50% మెరుగుదల సాధించడం, ముఖ్యంగా మహిళల అక్షరాస్యత రేటును మెరుగుపరచడం. వయోజనులందరికీ కనీస విద్యను పొందడానికి, విద్యనుకొనసాగించడానికి సమాన లభ్యత.*

నేటి ప్రపంచంలో జీవించడానికి చదవడం, రాయడం తెలియడం ఎంతో అవసరం. జీవితకాల విద్యకు అది కీలక సాధనం. శిశు మరణాలను తగ్గించడానికి, ఆరోగ్య అవకాశాలను మెరుగుపరచడానికి, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఇది తలుపులు తెరుస్తుంది. అయితే అక్షరాస్యత లక్ష్యం నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంది. 77.6 కోట్ల వయోజనులు-ప్రపంచ జనాభాలో 16 శాతం మందికి విద్యా హక్కు లభించడం లేదు. వారిలో దాదాపు 2/3 వంతు మంది మహిళలు. నిరక్షరాస్యులలో అత్యధికులు దక్షిణ, పశ్చిమ ఆసియా, తూర్పు ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు. అక్షరాస్యతపై విశ్వప్రగతి నివేదిక ప్రోత్సాహకరంగా లేదు. 1985-1994

**77.6 కోట్ల వయోజనులకు విద్యా హక్కు లభించడం లేదు. వారిలో దాదాపు 2/3 వంతు మంది మహిళలు.**

అంకెలలో చూసినట్లయితే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వయోజన నిరక్షరాస్యులలో 80% కేవలం 20 దేశాలలో ఉన్నారు. వారిలో సగం మంది బంగ్లాదేశ్, చైనా, భారత్‌లలో ఉన్నారు.

మరియు 2000-2006 మధ్య అక్షరాస్యత నైపుణ్యాలు లేని వయోజనుల సంఖ్య దాదాపు 10 కోట్లు తగ్గిపోయింది. ఇందుకు ప్రధాన కారణం చైనాలో గణనీయమైన తగ్గుదల. అయితే ఉపసహారా ఆఫ్రికా, అరబ్ దేశాలు, పసిఫిక్ ప్రాంతంలో నిరక్షరాస్య వయోజనుల సంఖ్య జనాభా పెరుగుదలతో పాటు పెరిగింది. ఇటీవలి సంవత్సరాలలో విశ్వప్రగతి నెమ్మదించింది. ప్రస్తుత పోకడల ప్రకారం 2015 నాటికి 70 కోట్ల మందికి పైగా వయోజనులకు కనీస అక్షరాస్యత నైపుణ్యాలు ఉండవు (చిత్రం 6).

అంకెలలో చూసినట్లయితే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వయోజన నిరక్షరాస్యులలో 80% కేవలం 20 దేశాలలో ఉన్నారు. వారిలో సగం మంది బంగ్లాదేశ్, చైనా, భారత్‌లలో ఉన్నారు. 1985-1994 నుండి అల్జీరియా, చైనా, ఈజిప్ట్, భారత్, ఇండోనేషియా, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, టర్కీలలో గణనీయమైన తగ్గుదల ఉన్నప్పటికీ ఇతర దేశాలలో ప్రగతి అంతగా లేదు.


1985 - 1994 మరియు 2000-2006 మధ్యకాలంలో విశ్వ వయోజన అక్షరాస్యత రేటు 76 శాతం నుండి 84 శాతం కి పెరిగింది. దాదాపు అన్ని ప్రాంతాలలో స్థాయిలు మెరుగుపడడంతో పాటు 68% నుండి 79% కి గణనీయమైన పెరుగుదల నమోదైంది. కాని ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియా, అరబ్ దేశాలు, కరిబియన్ ప్రాంతాలలో ప్రాంతీయ వయోజన అక్షరాస్యత రేట్లు వర్ధమాన దేశాల సగటు కన్నా తక్కువగానే ఉన్నాయి.

డేటా లభించిన 135 దేశాలలో 45 దేశాలలో ముఖ్యంగా ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియాలో వయోజన అక్షరాస్యత రేట్లు వర్ధమాన దేశాల సగటు (79 శాతం) కన్నా తక్కువగా ఉన్నాయి. ఈ గ్రూపులో 19 దేశాలు 55 శాతం కన్నా తక్కువగా అతి తక్కువ అక్షరాస్యత రేట్లను కలిగి ఉన్నాయి. ఈ దేశాలలో పేదరికం తీవ్రంగా ఉంది. కనీసం మూడొంతుల జనాభా రోజుకు 2 అమెరికన్ డాలర్ల కన్నా తక్కువ ఖర్చుతో జీవిస్తున్నారు. ప్రస్తుత పోకడల ప్రకారం, నలభై ఐదు దేశాలలో కొన్ని దేశాలు మాత్రమే 2015 నాటికి వయోజన అక్షరాస్యత లక్ష్యాన్ని చేరుకోగలుగుతాయి.

విశ్వవ్యాప్తంగా, అక్షరాస్యత నైపుణ్యాలు లేని యువత (15 నుండి 24 సంవత్సరాల వయసు) సంఖ్య 1985-1994లో 16.7 కోట్లు ఉండగా అది 2000-2006లో 13 కోట్లకు తగ్గింది. ఉపసహారా ఆఫ్రికా మినహా మిగతా ప్రాంతాలన్నింటిలో నిరక్షరాస్యులైన యువత సంఖ్య తగ్గింది. ఉపసహారా ఆఫ్రికాలో మాత్రం బడికి వెళ్లేవారి, విద్య పూర్తి చేసే వారి సంఖ్య తక్కువగా ఉండడం కారణంగా నిరక్షరాస్యులైన యువత సంఖ్య 70 లక్షలు పెరిగింది. ప్రపంచమంతటా అక్షరాస్యులైన యువత రేటు ఈ సమయంలో 84 శాతం నుండి 89 శాతం కి పెరిగింది. దక్షిణ, పశ్చిమాసియా, ఉపసహారా ఆఫ్రికా, కరిబియన్, అరబ్‌దేశాలలో గణనీయమైన పెరుగుదల ఉంది.

నిరక్షరాస్యత, తక్కువ అక్షరాస్యత రేట్లు పేదదేశాలకు మాత్రమే పరిమితం కాలేదు. నెదర్లాండ్స్‌లో 15 లక్షల మంది వయోజనులు ఆచరణరీత్యా నిరక్షరాస్యులని వర్గీకరించారు. ఇందులో దాదాపు 10 లక్షల మంది స్థానిక డచ్ భాష మాట్లాడుతారు. స్థానిక డచ్ భాష మాట్లాడే వారిలో నాలుగో వంతు మంది పూర్తిగా నిరక్షరాస్యులే. 2004-2005లో చేసిన ఒక మూల్యాంకనం ప్రకారం ఫ్రాన్స్‌లోని పట్టణ ప్రాంతాలలో పనిచేసే వయసు (18 నుండి 65) గల వయోజనులలో 9 శాతం అంటే 30 లక్షలకు పైగా ప్రజలకు బడికి వెళ్లినప్పటికీ అక్షరాస్యత సమస్యలు కలిగి ఉన్నారు. వారిలో 59% మంది పురుషులు. ఫ్రాన్స్‌లో అక్షరాస్యత సమస్యలు ఎదుర్కొంటున్న వారిలో అత్యధికులు 45 సంవత్సరాలు దాటినవారు, వారిలో సగం మంది గ్రామీణ లేదా జనసాంద్రత పలుచగా ఉన్న ప్రాంతాలలో జీవిస్తున్నారు.

**చిత్రం.6: 2015 నాటికి లింగం, ప్రాంతం వారీగా ఊహించిన వయోజన నిరక్షరాస్యులు (వయసు 15+)**




మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లో పట్టిక 2.11 చూడుము

*అక్షరాస్యత, అసమానత, మినహాయింపు*

దేశాలలో ఉండే ప్రధాన అసమానతలకు జాతీయ అక్షరాస్యత రేట్లు ముసుగేసి ఉంచుతున్నాయి. అక్షరాస్యత రేట్లలో అసమానతలు లింగం, పేదరికం, నివసించే ప్రాంతం, జాతిపై ఆధారపడి ఉంటాయి.

- **లింగం** ఆధార వయోజన అక్షరాస్యతలో అసమానతలు చాలా విస్తారంగా ఉన్నాయి. ముఖ్యంగా అతి తక్కువ అక్షరాస్యత రేట్లు ఉన్న దేశాలలో లింగం, పేదరికం తరచుగా పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. గాంబియాలో అతిపేద మహిళలలో అక్షరాస్యత రేటు 12 శాతం ఉండగా, ధనిక పురుషులలో 53 శాతం ఉంది.

- తక్కువ వయోజన అక్షరాస్యత రేట్లున్న ఏడు ఉపసహారా ఆఫ్రికా దేశాలలో **అతి పేద, అతి సంపన్న** కుటుంబాలలో అక్షరాస్యత తేడా 40 శాతం పర్సంటేజ్ పాయింట్లకన్నా ఎక్కువ. భారతదేశంలో అతిపేద రాష్ట్రాల్లో అతి తక్కువ అక్షరాస్యత ఉంది.

- అక్షరాస్యత రేట్లు ఎల్లప్పుడు పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో, గ్రామీణ సమాజాల్లో తక్కువగా ఉంది. ఇథియోపియాలో అక్షరాస్యతలో ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. అడీస్ అబాబాలో 83 శాతం, గ్రామీణ అమ్హారా ప్రాంతంలో 23 శాతం ఉంది.

- ఇతర జనాభాతో పోలిస్తే **ఆదివాసి** (ఇండోజీనస్) ప్రజలలో అక్షరాస్యత స్థాయి తక్కువగా ఉంటుంది.

## లైంగిక తారతమ్యాలను, విద్యలో అసమానతలను మదింపు చేయడం


*లక్ష్యం 5: 2005లోగా ప్రాథమిక, సెకండరీ విద్యలో లైంగిక తారతమ్యాలను తొలగించడం, 2015 నాటికి లైంగిక సమానత్వాన్ని సాధించడం. నాణ్యమైన కనీస విద్యను బాలికలను సంపూర్ణంగా, సమానంగా అందుబాటులోకి తేవడంపై దృష్టిసారించడం.*

ప్రపంచం లైంగిక సమానత్వం దిశలో ప్రగతి సాధిస్తున్నప్పటికీ, అనేక దేశాలలో ఇంకా గమ్యం సుదూరంగానే ఉంది. 2006లో, డేటా లభించిన 176 దేశాలలో 59 దేశాలు మాత్రమే ప్రాథమిక, సెకండరీ విద్య రెండింటిలోనూ సమానత్వం సాధించాయి. 1999 ఈ దేశాల సంఖ్య 20కి పైగా ఉంది. అయితే సగానికి పైగా దేశాలు సమానత్వాన్ని సాధించలేదన్నది ఆందోళన కలిగించే విషయం.

*ప్రాథమిక విద్య: గణనీయమైన ప్రగతి ఉన్నప్పటికీ కొన్ని ఇంకా లైంగిక సమానత్వానికి సుదూరంగానే ఉన్నాయి.*

డేటా లభించిన 187 దేశాలలో దాదాపు 2/3 దేశాలు 2006 నాటికి ప్రాథమిక స్థాయిలో లైంగిక సమానత్వాన్ని సాధించాయి. మిగతా 71 దేశాలలో చాలా దేశాలు 1999 నుండి ప్రగతి సాధించాయి. (చిత్రం 7). దక్షిణ, పశ్చిమ ఆసియాలో అనేక దేశాలు గణనీయమైన ప్రగతి సాధించాయి. ఈ దేశాలలో GPR లోని GPI 1999-2006 మధ్యకాలంలో 0.84 నుండి 0.95కి పెరిగింది. (మరో మాటలో చెప్పాలంటే, నమోదైన ప్రతి 100 బాలలలో 84 నుండి 95 మంది బాలికలకు) భూటాన్, భారతదేశం, నేపాల్ ప్రాథమిక విద్యలో సమానత్వాన్ని సాధించాయి లేదా దరిదాపుల్లో ఉన్నాయి. కానీ పాకిస్థాన్‌లో ప్రాథమిక స్థాయిలో నమోదైన ప్రతి 100 మంది బాలురకు

**చిత్రం: 7 2006లో ప్రాంతాల వారీగా ప్రాథమిక సెకండరీ స్థూల నమోదు నిష్పత్తులలో లైంగిక అసమానతలలో మార్పులు**




మూలం: *గ్లోబల్ మానిటరింగ్ రిపోర్టు 2009లో* చిత్రం 2.33, అనెక్స్ స్టాటిస్టిక్ పట్టిక చూడుము

కేవలం 80 మంది బాలికలే నమోదవుతున్నారు. ఉపసహారా ఆఫ్రికాలో లైంగిక సమానత్వం దిశలో ప్రగతి నెమ్మదిగా, అసమానతలతో సాగుతోంది. సగటు ప్రాంతీయ GPI 1999లో ఉన్న 0.85 నుండి 2006లో 0.89కి పెరిగింది. కానీ మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, చాద్-కోట్ డి ఐవోర్, నైగర్, మాలీలలో ప్రతి 100 మంది బాలురకు 80 కన్నా తక్కువ మంది బాలికలు నమోదవుతున్నారు. మరోపక్క ఘనా, కెన్యా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాతో పాటు అనేక దేశాలు ప్రాథమిక విద్యలో సమానత్వాన్ని సాధించాయి. ఈ ప్రగతి సాధిస్తున్నప్పటికీ ఉపసహారా ఆఫ్రికా దక్షిణ, పశ్చిమ ఆసియా, అరబ్ దేశాలలో సగానికి పైగా దేశాలు ఇంకా లైంగిక సమానత్వాన్ని సాధించవలసి ఉంది. 2006 లో వీటిలో అనేక దేశాలు ఈ లక్ష్యానికి సాధించడంలో చాలా వెనుకబడి ఉన్నాయి.

అనేక దేశాలలో, ప్రాథమిక పాఠశాలల్లో చేరిన తరువాత బాలికలు బాలురకంటె మెరుగైన పనితీరు కనబరిచారు. చదివిన తరగతినే మళ్లీ చదవడం బాలికల్లో తక్కువగా ఉంది. వారు చివరి తరగతికి చేరుకునే అవకాశాలు, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేసే అవకాశాలు అధికంగా ఉన్నాయి. 2006 డేటా లభించిన 146 దేశాలలో 114 దేశాలలో బాలురకన్నా తక్కువ మంది బాలికలు చదివిన తరగతినే మళ్లీ చదివారు. ఆఫ్ఘనిస్తాన్‌లో, 2005లో బడికి వెళిన ప్రతి 100 బాలురకు 70 కంటే తక్కువ మంది బాలికలు వెళ్లేవారు. అయితే ప్రాథమిక పాఠశాలలో చదివిన తరగతినే మళ్లీ చదివిన వారిలో బాలికలు 14 శాతం ఉంటే డేటా లభించిన 115 దేశాలలో 63 దేశాలలో 2005లో బాలబాలికలు ఇద్దరూ సమాన సంఖ్యలో ఆఖరి తరగతి వరకు చేరారు. లైంగిక అసమానతలు ఉన్న మిగిలిన 52 దేశాలలో 36 దేశాలలో ఆఖరి తరగతి చేరిన వారిలో బాలికల సంఖ్య ఎక్కువగా ఉంది.

ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియా అరబ్ దేశాలలో సగానికి పైగా దేశాలు 2006లో లైంగిక సమానత్వాన్ని సాధించడంలో చాలా వెనుకబడి ఉన్నాయి.

4: లైంగిక సమానత్వ సూచిక (జిపిఐ) పేర్కొన్నట్లుగా స్త్రీ, పురుష నమోదు నిష్పత్తి. ప్రతి 100 మంది బాలురకు 97 నుండి 103 మంది బాలికలు నమోదైనట్లయితే లైంగిక సమానత్వం సాధించినట్లు. జిఇఆర్‌లో జిపిఐ 0.97 నుండి 1.03 మధ్య ఉంటుంది.

## సెకండరీ, తృతీయ స్థాయి విద్యలో లైంగిక తారతమ్యాలు: విభిన్న స్థాయిలు, విభిన్న పోకడలు

సెకండరీ పాఠశాలల్లో పెరిగేవారి సంఖ్య పెరగడంతో, ఉపసహారా ఆఫ్రికా మినహా మిగతా ప్రాంతాలన్నింటిలో లైంగిక అంతరాలు తగ్గుముఖంపట్టాయి. 2006 నాటికి డేటా లభించిన దేశాలలో కేవలం 37 శాతం దేశాలు సెకండరీ విద్యలో లైంగిక సమానత్వం సాధించాయి. ప్రపంచ వ్యాప్తంగా లైంగిక తారతమ్యాలు గల దేశాలలో సగం వాటిలో బాలికలపట్ల పక్షపాతం కనబడుతుండగా మిగతా సగంలో బాలురపట్ల ముందున్నారు.

అభివృద్ధి చెందిన, మార్పు చెందుతున్న దేశాలు సాధారణంగా సెకండరీ స్థాయిలో లైంగిక సమానత్వం సాధించాయి. అయితే వర్ధమాన దేశాలలో 2006 నాటికి సెకండరీ స్థాయిలో చేరే ప్రతి 100 మంది బాలురకు 94 మంది బాలికలే చేరుతున్నారు. ఇది విశ్వసగటు కన్నా తక్కువ; అరబ్ దేశాలు, దక్షిణ, ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలో చేరే వారి సంఖ్య తక్కువగా ఉంటుంది. GPRలు కూడా తక్కువగా ఉంటాయి. లాటిన్ అమెరికా, కరీబియన్ ప్రాంతాలలో చాలా దేశాలలో సెకండరీ స్థాయి విద్యలో అప్పర్‌సెకండరీ స్థాయిలో బాలురకంటే బాలికలు ఎక్కువగా చేరుతున్నారు. సామాజిక ఆర్థిక పరిస్థితులు, వృత్తిపరమైన పద్ధతులు, పాఠశాలల్లో లైంగిక గుర్తింపు వంటి కారణాలవల్ల లాటిన్ అమెరికన్ బాలురు పాఠశాలలకు దూరంగా ఉంటున్నారు.

దేశాల స్థాయిలో, డేటా లభించిన 142 దేశాలలో సగానికి పైగా దేశాలలో సెకండరీ స్థాయిలో లైంగిక తారతమ్యాలు తగ్గాయి. చాలా దేశాల్లో ప్రగతి ప్రస్ఫుటంగా ఉంది. బెనిన్, కాంబోడియా, చాద్, గాంబియా, గినీ, నేపాల్, టోగో, ఉగాండా, యెమెన్‌లలో GPI లు 20 శాతం కన్నా అధిక రేటుతో పెరిగాయి. GPI లైంగిక సమానత్వ లక్ష్యాన్ని గడువుకు ముందే బంగ్లాదేశ్ సాధించడంలో ప్రభుత్వ విధానం, సంస్కరణలు కీలకపాత్ర వహించాయి (బాక్స్ 5). చాలా దేశాలలో సెకండరీ స్థాయి బళ్లలో బాలికలు చేరడం తగ్గిపోగా, అర్జెంటీనా, ఎల్‌సాల్వడార్, జార్జియా, రిపబ్లిక్ ఆఫ్ మాల్డోవా, ట్యునీషియా వంటి కొన్ని దేశాలలో లైంగిక తారతమ్యాలలో బాలురు వెనుకబడి ఉన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా, తృతీయ స్థాయి విద్యలో పురుషుల కన్నా మహిళలు ఎక్కువగా చేరుతున్నారు. విశ్వవ్యాప్తంగా GPI 1999లో 0.96 ఉండగా, 2006లో అది 1.06 అయింది ప్రాంతాల మధ్య భారీ తేడాలు ఉన్నాయి. అభివృద్ధి చెంతుతున్న ప్రాంతాలలో పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయి. కరీబియన్ (1.69), పసిఫిక్ (1.31) మహిళలు అధికరేట్లలో పాల్గొంటుండగా, దక్షిణ, పశ్చిమ ఆసియా (0.76), ఉపసహారా ఆఫ్రికా (0.67) తృతీయ స్థాయి విద్యలో తక్కువ మంది మహిళలు పాల్గొంటున్నారు. కొన్ని దేశాలలో అయితే 2006లో ప్రతి 100 మంది పురుషులకు 30 కన్నా తక్కువ మంది మహిళలు చేరారు.

**బాక్స్-5 బంగ్లాదేశ్ విజయం:**
**2005 నాటికి లైంగిక సమానత్వం సాధించడం**

2005 నాటికి ప్రాథమిక సెకండరీ విద్య రెండింటిలోనూ లైంగిక సమానత్వం సాధించిన అతికొద్ది దేశాలలో బంగ్లాదేశ్ ఒకటి. దక్షిణ, పశ్చిమ ఆసియాలోని శ్రీలంక తరువాత ఈ విజయం సాధించింది. బంగ్లాదేశ్ మాత్రమే సుపరిపాలన చక్కటి పాత్ర పోషించింది. అలాగే స్టైపండ్ కార్యక్రమాలు కూడా. వాటివల్ల పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. సకారాత్మక ప్రభావం ఉంటుంది. దానివల్ల శిశుమరణాలు, తగ్గుతాయి. పోషకాహారం మెరుగవుతుంది. మహిళలకు మెరుగైన వేతనం గల ఉద్యోగాలు లభిస్తాయి.

### దేశాలలోపల లైంగిక తారతమ్యాలు

ప్రాథమిక విద్యలో లైంగిక తేడాలకు, పేదరికానికి మధ్య గట్టి సంబంధం ఉన్నట్లే సెకండరీ స్థాయిలో కూడా గట్టి సంబంధం ఉంది. ఉదాహరణకు మాలీలో అతి పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలతో పోలిస్తే అతి సంపన్న కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు ప్రాథమిక విద్యలో చేరే అవకాశం 4 రెట్లు ఎక్కువగా ఉంది. సెకండరీ స్థాయిలో అది ఎనిమిది రెట్లు ఉంది.


బాలికలను ప్రతికూల పరిస్థితులలో ఉండడానికి విస్తృతమైన సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలకు ఆదాయ తేడాలు తోడ్పడుతున్నాయి. వివిధ దేశాలలో చేసిన పరిశోధన ప్రకారం ఆదివాసీ, భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గం, నిమ్నకులం, భౌగోళికంగా మారుమూల ప్రాంతాలలో ఉండే బృందాలలో జన్మించడంవల్ల ప్రతికూల పరిస్థితులు అధికమవుతున్నాయి. గ్వాటెమాలాలో ఇతర జనాభా బృందాలతో పోలిస్తే ఆదివాసీ బాలికలు బడికి వెళ్లే అవకాశం చాలా తక్కువ. ఏడు సంవత్సరాల వయసులో ఆదివాసీ కానీ బాలికలు 75 శాతం మంది బడికి వెళ్లగా, ఆదివాసీ బాలికలు 54 శాతం మాత్రమే వెళ్లగలిగారు. ఇటువంటి అసమానతలను ఎదుర్కోవడానికి బాలికలకోసం ప్రత్యేకంగా ఉద్దేశించిన చర్యలు చేపట్టాలి. దానికి రాజకీయ నాయకత్వం, చట్టాలు నిబద్ధత చూపాలి.

### విద్యలో లైంగిక సమానత్వం: సాధించడం చాలా కష్టం

2005 నాటికి ప్రాథమిక, సెకండరీ విద్యలో లైంగిక అసమానతలను తొలగించాలనే లక్ష్యంతో పాటు EFA లైంగిక లక్ష్యాలు ముఖ్యంగా బాలికలకు సంపూర్ణ, సమాన అవకాశాలను కల్పించాలని; చక్కటి నాణ్యతగల కనీస విద్యను అందించడం, ఉత్తమ ఫలితాలను సాధించడంతో 2015 నాటికి విద్యలో లైంగిక సమానత్వాన్ని సాధించాలని ఆశిస్తున్నాయి. సమానత్వం లక్ష్యంకన్నా దీన్ని సాధించడం సవాలుతో కూడుకుందని విద్యాఫలితాలు, స్కూలు పద్ధతులపై అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

*విద్యాఫలితాలు, విషయ ఎంపిక: లైంగిక తేడాలు ఇంకా కొనసాగుతున్నాయి:* పాఠశాలల్లో బాలికలు, బాలుర ఫలితాలలో ఎంతో తేడా ఉంటోంది. ఈ తేడా మొత్తం మీద ఫలితాల్లోనే కాక సబ్జెక్టు వారీగా కూడా ఉంటోంది. విద్యార్థి మదింపుల్లోనే లైంగిక తేడాలు విస్తృత శ్రేణిలో కనబడుతున్నాయి. మొదటగా విభిన్న దేశాలలో అక్షరాస్యత, భాషాకళలలో బాలికలు బాలురకన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. రెండవది, ప్రాథమిక విద్య, సెకండరీ విద్య రెండింటిలోనూ గణితంలో చారిత్రకంగా బాలికలపై బాలురదే పైచేయి అయినప్పటికీ, ఈ సబ్జెక్టులో కూడా బాలికలు బాలురకు సమాన స్థాయికి చేరారని లేదా వాళ్లను మించిపోయారని ఇటీవలి మదింపులు తెలుపుతున్నాయి. మూడవది, విజ్ఞానశాస్త్రంలో బాలురు ఇప్పటికీ బాలికలకన్నా మెరుగ్గా ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తరచుగా గణాంకాల్లో పెద్దగా కనబడడంలేదు. చివరగా, తృతీయ స్థాయి విద్యలో కొన్ని సబ్జెక్టులలో పురుషుల ఆధిపత్యమే కొనసాగుతోంది. ముఖ్యంగా సైన్స్, ఇంజనీరింగ్‌లలో పురుషులదే పైచేయిగా ఉంటోంది. డేటా లభించిన దేశాలలో సగం వాటిలో స్త్రీల కోర్సులుగా చిరకాలంగా పరిగణింపబడ్తోన్న విద్య, ఆరోగ్యం, సంక్షేమం వంటి రంగాలలో 2/6 వంతు కన్నా ఎక్కువ మంది మహిళలు ఉన్నారు.

మాలీలో అతి పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలతో పోలిస్తే అతి సంపన్న కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు ప్రాథమిక విద్యలో చేరే అవకాశం 4 రెట్లు ఎక్కువగా ఉంది. సెకండరీ స్థాయిలో అది ఎనిమిది రెట్లు ఉంది.



జిబౌటీలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని అందించే ప్రోత్సాహం, మద్దతు

© Giacomo Pirozzi/PANOS

*పరీక్షలలో బాలికలు ఎందుకు విభిన్నమైన ఫలితాలను సాధిస్తున్నారు?* విద్య యొక్క ఫలితాలలో బాలురకు, బాలికలకు మధ్య తేడా ఉండడానికి కారణాలు క్లిష్టమైనవి. విద్యావ్యవస్థలు ఎలా నిర్వహించబడ్తున్నాయి, తరగతి గదిలో ఏం జరుగుతుంది అనేవి విద్యభ్యాసంలో లైంగిక తారతమ్యాలను వివరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయులు బాలబాలికలతో వేర్వేరుగా వ్యవహారించినట్లయితే అది అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. జెండర్ స్టీరియోటైపింగ్‌ను నొక్కి చెబుతుంది. అదే విధంగా పాఠ్యపుస్తకాలు కూడా. చాలా దేశాలలో, పాఠ్యపుస్తకాలలో లైంగిక పక్షపాతం కొనసాగుతోంది. వాటిలో బాలికలు మహిళలు తక్కువ చేసి చూపడంతో పాటు ఇంకా మూస పాత్రలలోనే చూపుతున్నారు. ఇక్కడ ప్రగతి చాలా మందగమనంతో సాగుతోంది. లైంగికతను కొట్టొచ్చినట్లుగా చూపే ఉదాహరణలు మొత్తం మీద మాయమైనప్పటికీ లైంగిక విద్యా సామగ్రి కొనసాగుతోంది.

## విద్యలో సమానత్వం, నాణ్యత రెండింటినీ పాటించేలా చూడడం

*లక్ష్యం 6: గుర్తింపు పొందిన, కొలవగల విద్యాఫలితాలను సాధించేలా అందరు చూడడం కోసం ముఖ్యంగా అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, అవసరమైన జీవననైపుణ్యాలలో ఫలితాల సాధనకోసం విద్య నాణ్యతకు సంబంధించిన అన్ని అంశాలను మెరుగుపరచడం, ప్రతిభను పాటించేలా చూడడం.*

పిల్లలు తమ జీవితాలను మెరుగుపచుకోవడానికి, అవకాశాలను పెంపొందించుకోవడానికి, సమాజంలో పాల్గొనడానికి అవసరమైన కనీస జీవన నైపుణ్యాలు పొందేలా చూడడం EFA పరమోద్దేశం. వారు పొందే విద్య నాణ్యత ఇందుకు సాధనం.

## విద్యాఫలితాలలో అంతర్జాతీయ తారతమ్యాలు

అనేక దేశాలలో పాఠశాల నుండి పిల్లలు కేవలం కనీస నైపుణ్యాలతోనే బయటకు వస్తున్నట్లు ఇటీవలి అంతర్జాతీయ, ప్రాంతీయ, జాతీయ విద్యామదింపులు తెలిపాయి. వర్థమాన దేశాలలో విద్యనేర్చుకునే స్థాయిలు అతి తక్కువగా ఉన్నాయి. భారతదేశంలో 2007లో జరిపిన సర్వేలో 3వ తరగతి విద్యార్థులలో కేవలం సగం మంది మాత్రమే సాధారణ పాఠాన్ని చదవగలిగారు. 58 శాతం మాత్రమే తీసివేత లేదా భాగాహారం చేయగలిగారు. బోట్స్‌వానా, కెన్యా, దక్షిణాఫ్రికా, స్వాజిలాండ్‌లలో ఆరవ తరగతి విద్యార్థులలో 25 శాతం కన్నా తక్కువ మంది, లిసోథో, మలావీ, మొజాంబిక్, నమీబియా, ఉగాండా, జాంజియాల్లో 10 శాతం కన్నా తక్కువ మంది చదవడంలో ''ఆశించిన'' స్థాయి చేరుకున్నారని SACMEQ II[5] మదింపు ఫలితాలు సూచిస్తున్నాయి. క్లిష్టమైన నైపుణ్యాల సెట్ల మదింపు ఫలితాలు ఆందోళనకరంగా ఉన్నాయి. లాటిన్ అమెరికాలో ఇటీవల జరిపిన SERCE మదింపులో డొమినికన్ రిపబ్లిక్, ఈక్వడార్, గ్వాటెమాలాలో 3వ తరగతి విద్యార్థులలో సగం లేదా అంతకన్నా ఎక్కువ మంది చదవడంలో అతి తక్కువ స్థాయిని ప్రదర్శించారు.

అనేక దేశాలలో పాఠశాల నుండి పిల్లలు కేవలం కనీస నైపుణ్యాలతోనే బయటకు వస్తున్నారు.

అభివృద్ధి చెందిన, వర్థమాన దేశాల మధ్య తేడా కొట్టొచ్చినట్లు కనబడుతోంది. PISA 2006 ఫలితాల ప్రకారం విజ్ఞానశాస్త్రంలో ఫలితాలు బ్రెజిల్, ఇండోనేషియా, ట్యూనీషియాలలో 60 శాతం విద్యార్థులు సాధ్యమైనంత అతి తక్కువ ర్యాంకింగ్ స్కోర్‌చేయగా, కెనడా, ఫిన్లాండ్‌లో 10 శాతం కన్నా తక్కువ మంది విద్యార్థులు ఈ తరహా ఫలితాలు సాధించారు. ప్రోగ్రెస్ ఇన్ రీడింగ్ లిటరీసీ స్టడీ (PIRLS) 2006 మదింపు ప్రకారం యూరోప్ వెలుపలనున్న మధ్య తక్కువ ఆదాయ దేశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులు చదవడంలో అంతర్జాతీయ సగటు కన్నా చాలా తక్కువ స్కోరు చేశారు. ఈ విద్యామదింపులు కేవలం పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకే వర్తిస్తాయి - బడికి వెళ్లని పిల్లల ఫలితాలను కూడా చేరిస్తే తారతమ్యాలు మరింత పెరుగుతాయి.

## జాతీయ సగటులకు ఆవల: ఫలితాలలో భారీ అసమానతలు

విద్యాఫలితాలలో అంతరాలు దేశాలలోపల మరింత ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. వీటిని తరచుగా పేదరికం, ఇతర రకాల ప్రతికూలతలతో ముడిపెడ్తుంటారు. ప్రతి స్థాయిలోనూ అసమానత ఉంది; ప్రాంతాల మధ్య, సముదాయాల మధ్య, స్కూళ్ల మధ్య, తరగతుల మధ్య దక్షిణాఫ్రికాలో నాలుగవ తరగతిలో అగ్రశ్రేణి విద్యార్థులు దిగువశ్రేణి 5% విద్యార్థులతో పోలిస్తే చదవడంలో ఐదు రెట్లు ఎక్కువ స్కోరు చేశారని PIRCS 2006 అధ్యయనం తెలిపింది. ఫలానా దేశంలో విద్యాఫలితాలలో ఉన్న అసమానతలను విద్యార్థి నేపథ్యం, విద్యావ్యవస్థ, స్కూలు నేపథ్యాల ఆధారంగా వివరించవచ్చు.

- **విద్యార్థి నేపథ్యం:** విద్యార్థికి సొంతంగా ఉండే సామర్థ్యంతో పాటు విద్యార్థి సాధించే ఫలితం లింగం, ఇంట్లో మాట్లాడే భాష, తల్లిదండ్రుల వృత్తి, విద్య, కుటుంబం పరిమాణం, వలస హోదా వంటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ కారణాలన్నీ విద్యార్థి స్కూల్లో ఎంత నేర్చుకోగలడన్నదానిని ప్రభావితం చేస్తాయి.

- **విద్యావ్యవస్థ:** విద్యావ్యవస్థను నిర్వహించే తీరు విద్యాఫలితాలను చెప్పుకోదగినంతగా ప్రభావితం చేస్తుంది. ఇందుకు కారణాలలో పై తరగతులకు ప్రమోట్ చేయడానికి పాటించే విధానాలు, విద్యార్థులను వారి సామర్థ్యం బహుళ తరగతుల బోధన, పాఠశాలను వదిలి వెళ్లే సమయంలో పరీక్షల ఆధారంగా వర్గీకరిస్తున్నారా అనే అంశాలు ఉన్నాయి.

5. EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2009లోని అధ్యాయం 2 వివిధ అంతర్జాతీయ, జాతీయ విద్యా మదింపుల వివరాలు, పూర్తి పేర్లు తెలుపుతుంది.

ఉదాహరణకు ECCE అందజేయడం, పాఠశాలకు స్వేచ్ఛను పెంచడం వంటి విధానాలు సమానత్వాన్ని పెంచుతుండగా, సెలక్టివ్ అకాడమిక్ స్ట్రీమింగ్ వంటివి అధిక అసమానతలకు దారితీస్తాయి.

- **పాఠశాల నేపథ్యం:** కనీస మౌలిక సదుపాయాలు, వృత్తిపరమైన నాయకత్వం, స్ఫూర్తిగల ఉపాధ్యాయులు, తగినంత బోధనా సమయం, వనరులు, పనితీరు పెంపొందించే పర్యవేక్షణ, మూల్యాంకనం, సరిపోను నిధులపై ప్రభావపూరితమైన విద్యావాతావరణం ఆధారపడి ఉంటుంది. విద్యుత్తు, కుర్చీలు, బల్లలు, పాఠ్యపుస్తకాలు వంటి కీలక వనరులు అభివృద్ధి చెందిన దేశాలలో తప్పక లభ్యమవుతుండగా, వర్ధమాన దేశాలలో వాటికింకా కొరతగానే ఉంది. ఆరు ఉపసహారా దేశాలలో తరగతి గదిలో చదివే 6వ తరగతి విద్యార్థులలో సగం మంది దగ్గర ఒక్క పుస్తకం కూడా లేదు. కీలకమైన పాఠశాల వనరుల పంపిణీలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య తేడాలున్నాయి. లాటిన్ అమెరికాలో, ఇతర చోట్ల పేద విద్యార్థులు తగినన్ని వసతులులేని స్కూళ్లకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంది. ఇది ఇప్పటికే ఉన్న అసమానతలను మరింత పెంచుతుంది.

### ఉపాధ్యాయుల పంపిణీ, నాణ్యత

నాణ్యమైన విద్యను అందించే వారిలో ఉపాధ్యాయులు ముందువరసలో ఉంటారు. విద్యార్థులు బాగా చదువుకోవాలంటే, వారికి తగినంత మంది సుశిక్షితులైన స్ఫూర్తిగల ఉపాధ్యాయులు అందుబాటులో ఉండడంతో పాటు విద్యార్థులు/ఉపాధ్యాయుని నిష్పత్తి (PTR)లు హేతుబద్ధంగా ఉండాలి.

2006లో ప్రపంచ వ్యాప్తంగా 2.7 కోట్లకు పైగా ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వారిలో దాదాపు 80 శాతం వర్ధమాన దేశాలలో ఉన్నారు. 1999 నుండి 2006 మధ్యకాలంలో వారి సంఖ్య 5% పెరిగింది. ఉపసహారా ఆఫ్రికాలో ఈ సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య మిగతా చోట్ల కంటె ఎక్కువగా పెరిగింది. లాటిన్ అమెరికా, కరీబియా దేశాలలో కూడా ఉపాధ్యాయుల సంఖ్య పెరిగింది. 1999 నుండి ప్రపంచ వ్యాప్తంగా సెకండరీ స్కూలు టీచర్ల సంఖ్య 50 లక్షలు పెరిగి 2006లో 2.9 కోట్లకు చేరింది.

EFA లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వాలు భారీ స్థాయిలో ఉపాధ్యాయులను భర్తీ చేసి, శిక్షణ ఇవ్వాలి. 2015 నాటికి ప్రపంచ వ్యాప్తంగా మరో 1.8 కోట్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని అంచనా. ఉపసహారా ఆఫ్రికాలో అదనపు టీచర్ల (16 లక్షల) అవసరం అత్యధికంగా ఉంది. ఉపాధ్యాయుల పదవీవిరమణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య 38 లక్షలకు పెరుగుతుంది. రిటైర్మెంటు, ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో 40 లక్షల మంది ఉపాధ్యాయులు, దక్షిణ, పశ్చిమ ఆసియాలో 36 లక్షల ఉపాధ్యాయుల అవసరం ఉంది.

EFA లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వాలు భారీ స్థాయిలో ఉపాధ్యాయులను భర్తీ చేసి, శిక్షణ ఇవ్వాలి.

నేర్చుకొనే వాతావరణం నాణ్యంగా ఉండాలంటే తరగతిలో ఒక్కొక్క ఉపాధ్యాయునికి నలభై మందికి (40:1PTR) మించి విద్యార్థులు ఉండరాదనే దానిపై ఏకాభిప్రాయం ఉంది. PTRలలో జాతీయ, ప్రాంతీయ స్థాయిలో ఉన్న భారీ అసమానతలను ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ ఆసియా, ఉపసహారా ఆఫ్రికా, అసమానతలను తగ్గించడంలో చాలా ఎక్కువ ప్రగతి సాధించాయి. ప్రత్యేకించి ఆఫ్ఘనిస్తాన్, కెన్యా, రవాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా వంటి కొన్ని దేశాలలో PTRలలో పెరుగుదల భారీగా ఉంది. ఆఫ్ఘనిస్తాన్, చాడ్, మొజాంబిక్, రవాండాలలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ PTRలు 60 శాతం ని మించిపోయాయి. ఇందుకు భిన్నంగా, లాటిన్ అమెరికా, కరీబియన్, ఉత్తర అమెరికా, పశ్చిమ యూరోప్‌లో తక్కువ నమోదు మరియు/లేదా పెరిగిన టీచర్ల సంఖ్య కారణంగా ప్రాథమిక పాఠశాలల్లో PTRలు తగ్గిపోయాయి. సెకండరీ విద్యలో అత్యధిక PTR ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియాల్లోనే కనబడింది.

అనేక దేశాలలో శిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉంది. 2006లో మొత్తం టీచర్ల సంఖ్యలో ప్రాథమిక విద్యలో శిక్షణ పొందిన టీచర్ల సగటు వాటా దక్షిణ, పశ్చిమ ఆసియాలో 68 శాతం ఉండగా, అరబ్ దేశాలలో 100 శాతం ఉంది. డేటా లభించిన 40 దేశాలలో సగం వాటిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల శాతం 1999–2006 మధ్య పెరిగింది. బహామాస్, మయన్మార్, నమీబియా, రవాండా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అనుపాతాన్ని 50 శాతం కి పైగా పెంచాయి. అయితే బంగ్లాదేశ్, నేపాల్, నైగర్‌లతో పాటు 1/3 వంతు పైగా దేశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల శాతం తగ్గిపోయింది.

ప్రాంతం, ఆదాయం, స్కూలు రకాన్ని బట్టి ఉండే భారీ అసమానతలను జాతీయ PTRలు తరచుగా కప్పివేస్తాయి. నైజీరియాలో బయేల్సా రాష్ట్రంలో PTRలు లాగోస్‌లో కన్నా ఐదు రెట్లు ఎక్కువగా ఉండేవి. సంపన్న కుటుంబాల పిల్లలు మెరుగైన PTRలు, సుశిక్షితులైన టీచర్ల అధిక అనుపాతం ఉండే పాఠశాలలకు హాజరవుతుంటారు. ప్రభుత్వ సహాయం అందే పాఠశాలా కాదా అనేది PTRలలో తారతమ్యాలకు కారణమవుతోంది. ఉదాహరణకు బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలో సగటు PTRలు 64:1 ఉండగా ప్రభుత్వేతర పాఠశాలల్లో PTRలు 40:1 గా ఉన్నాయి.

బోధన, నేర్చుకోవడాన్ని దెబ్బతీసే ఇతర కారణాల్లో టీచర్ల గైర్హాజరీ, ఉపాధ్యాయులలో స్ఫూర్తి లోపించడం (తక్కువ వేతనాలు, పనిపరిస్థితులకు సంబంధించినవి) ఉపాధ్యాయుల మరణాల రేట్లపై హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రభావం ఉన్నాయి.

### అందరికీ విద్య: సంయుక్త ఫలితాలను కొలవడం

ప్రతిఒక్క EFA లక్ష్యం ముఖ్యమైనది అయినప్పటికీ అన్నిటికన్నా ముఖ్యమైనది సర్వతోముఖ ప్రగతి. EFA అభివృద్ధి సూచిక (EDI) మొత్తం మీద EFI ప్రగతిని చూపడానికి దోహదపడ్తుంది. అది అత్యంత సులువుగా లెక్కించదగిన నాలుగులక్ష్యాలపై దృష్టిసారిస్తుంది. అవి: UPE, వయోజన విద్య, లైంగిక సమానత్వం-సమానత్వం, విద్య నాణ్యత. 2006తో ముగిసిన పాఠశాల సంవత్సరానికి మొత్తం నాలుగు లక్ష్యాలపై డేటా కలిగిఉన్న 129 దేశాల EDI తాజానివేదిక కోసం లెక్కించవచ్చు. అతి బలహీన దేశాలుగా పేర్కొన్న అత్యధిక దేశాలలో ఘర్షణ లేదా ఘర్షణ అనంతర పరిస్థితులను ఎదుర్కొనే దేశాలతో సహా అనేక దేశాలను చేర్చలేదు.

చేర్చిన 129 దేశాలలో:

- యాభై ఆరు – 2005లో కన్నా ఐదు దేశాలు ఎక్కువ 0.95 లేదా అంతకన్నా ఎక్కువ సగటు EDI విలువలతో నాలుగు లక్ష్యాలు సాధించాయి లేదా సాధించడానికి సమీపంలో ఉన్నాయి. ఉన్నతస్థాయి ఫలితాలు సాధించిన అనేక దేశాలు ఎక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతాలలో ఉన్నాయి.
- నలభై ఆరు దేశాలలో, ఎక్కువగా లాటిన్ అమెరికా, కరీబియా దేశాలు (18), అరబ్ దేశాలు (9), ఉపసహారా ఆఫ్రికా దేశాలు (9), తూర్పు ఆసియా, పసిఫిక్ దేశాలు (5) 0.80 నుండి 0.94 శ్రేణిలోన్న EDI విలువలతో EFA సాధనలో మధ్య స్థాయిలో ఉన్నాయి. ఈ

దేశాలలో ప్రాథమిక పాఠశాలలో పాల్గొనే వారి సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వయోజన అక్షరాస్యత, విద్యానాణ్యత వంటి రంగాలలో లోటుపాట్ల వలన మొత్తం మీద ఫలితాలు తగ్గిపోయాయి.

- ఇరవై తొమ్మిది దేశాలు - EDI నమూనాలో ఉన్న వాటికన్నా ఐదో వంతు ఎక్కువ దేశాలు - 0.80 EDI విలువలతో వెనుకబడి ఉన్నాయి. ఈ దేశాలలో ఉపసహారా ఆఫ్రికా దేశాల సంఖ్య అత్యధికంగా ఉంది. బుర్కినఫాసో, చాడ్, ఇథియోపియా, మాలీ, నైగర్‌లో EDI విలువ 0.60 కన్నా తక్కువగా ఉన్నాయి. అరబ్ దేశాలలో నాలుగు, దక్షిణాసియాలోని ఆరు దేశాలలో ఐదింటితో పాటు ఇతర ప్రాంతాలు కూడా ఈ కోవలో ఉన్నాయి. ఈ దేశాలలో చాలా దేశాలు లెక్కించిన మొత్తం నాలుగు లక్ష్యాలలో తక్కువ స్కోర్లు కలిగి ఉన్నాయి.

1999-2000 మధ్యకాలంలో EDIలో వచ్చిన మార్పులను నలభై ఐదు దేశాలలోనే విశ్లేషించవచ్చు. వీటిలో 31 దేశాలు పెరుగుదలను నమోదు చేశాయి. ఏడు కేసుల్లో పెరుగుదల గణనీయంగా ఉంది. ఇథియోపియా, మొజాంబిక్, నేపాల్‌లలో అంకెల పరంగా చూస్తే EDI విలువలు తక్కువగానే ఉన్నప్పటికీ అవి 20%కి పైగా పెరిగాయి. EDI 14 దేశాలలో తగ్గింది. చాడ్‌లో అత్యధిక తగ్గుదల నమోదైంది. ఆ దేశం 2006 EDI జాబితాలో అట్టడుగున, ఇతర దేశాలన్నింటికన్నా చాలా వెనుకబడి ఉంది.

EDI పెరుగుదలకు పాఠశాలలో ఎక్కువగా పాల్గొనడం ప్రధాన ప్రేరకం. 45 దేశాలలో మొత్తం ప్రాథమిక NER[6] నగటున 73 శాతం పెరిగింది. EDI తగ్గిన 14 దేశాలలో చాలా వాటిలో విద్యానాణ్యత లోపం ప్రధాన కారణాలలో ఒకటి.

### *మొత్తం మీద EFA సాధన: దేశాల మధ్య అసమానతలు కొనసాగుతున్నాయి.*

పైన చర్చించిన EDI ప్రమాణం జాతీయ నగటుల ఆధారంగా సంక్షిప్త వివరణ అందిస్తుంది. అయితే ఇది దేశాలలోపల గల తేడాలను చూపదు. ఈ లోపాన్ని అధిగమించడం కోసం 35 వర్ధమాన దేశాల కోసం EFA ఇన్‌ఈక్వాలిటీ ఇండెక్స్ ఫర్ ఇన్‌కమ్ గ్రూప్స్ (EIIIG) అనే వినూత్నమైన కొత్త విద్యా సూచికను కుటుంబ సర్వే డేటాను ఉపయోగిస్తూ రూపొందించారు. (చిత్రం.8). ఇది సంపద, గ్రామీణ, పట్టణ ప్రాంతం ఆధారంగా దేశాల లోపల EFA సాధన మొత్తం మీద ఏ విధంగా పంపిణీ అయింది అనేది పరిశీలిస్తుంది. ఈ సూచిక ఇలా వెల్లడించింది.


- పరిశీలించిన మొత్తం 35 దేశాలలో ఆదాయ వర్గాల మధ్య మొత్తం మీద EFA సాధనలో భారీ తేడాలు ఉన్నాయి. దేశాలలోపల తారతమ్యాలు దేశాల మధ్య ఉన్న తారతమ్యాలకు దాదాపుగా సమానంగా ఉన్నాయి. ముఖ్యంగా బెనిన్, బుర్కినఫాసో-చాడ్, ఇథియోపియా, మాలి, మొజాంబిక్, నైగర్‌లలో తేడాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ దేశాలలో అతి ధనిక బృందం EIIG అతి పేద బృందం EIIIGకి రెట్టింపుకన్నా ఎక్కువగా ఉంది.

- మెరుగ్గా పనిచేసే విద్యావ్యవస్థలు గల దేశాలు మొత్తం మీద EFA సాధనలో అత్యున్నత స్థాయిలో ఉండడమేకాక అసమానతలను తక్కువగా కలిగి ఉన్నాయి.

- మొత్తం మీద EFA సాధన దిశగా ప్రగతి అనేక దేశాలలో అత్యంత పేదలకు ప్రయోజనం చేకూర్చింది. 35 దేశాలలో 3/4 దేశాలలో, 5వ వంతు అతి ధనిక, అతి పేద జనాభా మధ్య తేడా తగ్గింది. బెనిన్, ఇథియోపియా, భారత్, నేపాల్‌లలో అతి ధనిక, అతి పేదల మధ్య తేడా 15% లేదా అంతకన్నా ఎక్కువ తగ్గింది.

- గ్రామీణ ప్రాంతాలలోకన్నా పట్టణ ప్రాంతాలలో మొత్తం మీద EFA సాధన అధికంగా ఉంది. బుర్కినఫాసో, చాడ్, ఇథియోపియాలలో గ్రామీణ ప్రాంతాలలో నమోదైన EIIIGలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో కనీసం రెట్టింపు స్థాయిలో నమోదయ్యాయి.

**సంపద పరిమాణం ఎంపిక చేసిన దేశాలు వారీగా EFA అసమానతల సూచిక. అత్యంత తాజా సంవత్సరం**




మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009 చిత్రం 2.44 చూడుము

పరిశీలించిన మొత్తం 35 దేశాలలో ఆదాయ వర్గాల మధ్య మొత్తం మీద EFA సాధనలో భారీ తేడాలు ఉన్నాయి.

6. ప్రాథమిక లేదా సెకండరీ విద్యలో నమోదైన ప్రాథమిక పాఠశాల వయసు పిల్లల అనుపాతం.

# అధ్యాయం: 3.

# నాణ్యతను పెంచడం, సమానత్వాన్ని పటిష్టపరచడం: పాలన ఎందుకు ముఖ్యం

విద్యలో సుపరిపాలన నైరూప్య విషయం. చక్కటి నిధులు కలిగిన, స్థానిక అవసరాలకు ప్రతిస్పందించగల, సుశిక్షితులైన, స్ఫూర్తి కలిగిన ఉపాధ్యాయులను కలిగిఉండే పాఠశాలలు పిల్లలకు అందుబాటులో ఉండాలని దీని అర్థం. విద్యావ్యవస్థ అన్ని స్థాయిలలో - మంత్రిత్వశాఖ నుండి మొదలుకొని సమాజం వరకు నిర్ణయం తీసుకునే విషయంలో అధికార పంపిణీ పాలన కిందకు వస్తుంది. అధ్యాయం 3 నాలుగు పాలనా రంగాలలో ప్రభుత్వాలు ఏ విధంగా విధానాలు సంస్కరణలను అమలుచేస్తున్నాయనే దానిపై దృష్టిసారిస్తుంది. ఈ రంగాలు: విద్యకు నిధులు; పాఠశాల విద్యలో ఎంపిక, పోటీ, స్వరంవినిపించడం, ఉపాధ్యాయులు - పర్యవేక్షణ, విద్య ప్రణాళికీకరణ - పేదరికం తగ్గింపు వ్యూహాలు. విద్యాపాలన నాణ్యతను పెంచుతోందా, ఎలా పెంచుతోంది. అసమానతలను తగ్గిస్తోందా, ఎలా తగ్గిస్తోంది అనేవి గుర్తించడానికి ఇది కృషి చేస్తుంది.



వేర్వేరుదారుల్లో ప్రయాణం: న్యూఢిల్లీలో పాఠశాల విద్యార్థులు, వీధి బాలలు

© Gurinder Osan/AP/SIPA

## విద్యాపాలన: డకార్ ఫ్రేమ్‌వర్క్, దానికి ఆవల

పాలనా సంస్కరణలు EFA ఎజెండాలో ప్రధాన భాగం. డకార్ కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్ ప్రతిస్పందనతో కూడిన, జవాబుదారీతనం కలిగిన పాల్గొనే విద్యావ్యవస్థలను సృష్టించడంతో పాటు విస్తృత సూత్రాలను రూపొందించింది. అన్నింటికీ ఒకే సైజును పరిపాలనా నమూనా సరిపోతుందని పేర్కొనకుండా డకార్ ఫ్రేమ్‌వర్క్ వ్యవస్థలను మరింత సమానత్వంతో రూపొందించాలనే ఉద్దేశంతో అట్టడుగు స్థాయి వరకు వికేంద్రీకరణను, నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది.

పాలనా సంస్కరణల్లో దేశాల అనుభవం విశాలమైనది, దీనిలో మిశ్రమ ఫలితాలు లభించాయని ఆధారాలను బట్టి తెలుస్తుంది. దీనికి రెండు సమస్యలను కారణంగా గుర్తించవచ్చు. అవి: స్థానిక పరిస్థితులను పరిష్కరించని నమూనాలను అన్వయించే ధోరణి. సమానత్వంపై తగినంత దృష్టిసారించకపోవడం.

పేదరికం, అసమానతలను తగ్గించే వ్యూహాలను సంస్కరణలకు కేంద్రంగా చేయడంలో విస్తృతంగా ఉన్న వైఫల్యం కూడా తరచుగా సమస్యగా మారింది. EFA లక్ష్యాల దిశగా దేశాలు తమ ప్రగతి వేగవంతం చేయాలంటే పాలనా సంస్కరణలలో సమానత్వానికి మరింత ప్రాధాన్యాన్ని ఇవ్వాలి.

విద్యా పాలనకు సంబంధించిన నాలుగు అంశాలను, అవి అసమానతలను ఏ విధంగా ఎదుర్కొంటున్నాయనేది పరిశీలించి నివేదిక ఈ క్రింది నిర్ణయాలకు వచ్చింది:

- **విద్యకు నిధులు:** వికేంద్రీకరణ ముఖ్యమైనదే అయినప్పటికీ విద్యకు నిధుల పంపిణీని సమానం చేయడంలో కేంద్ర ప్రభుత్వం దృఢమైన పాత్రను తనవద్దే ఉంచుకోవాలి.
- **పాఠశాల పాలన:** సముదాయాలకు, తల్లిదండ్రులకు, ప్రైవేటు ప్రొవైడర్లకు బాధ్యతలను బదిలీ చేయడమనేది ప్రభుత్వ ప్రాథమిక విద్యావ్యవస్థలను చక్కదిద్దడానికి ప్రత్యామ్నాయంకాదు.
- **ఉపాధ్యాయులు-పర్యవేక్షణ:** ప్రభుత్వాలు ఉపాధ్యాయుల భర్తీ, ప్రేరణలను పటిష్టపరచాలి; మెరుగైన జవాబుదారీతనం, సమానత్వం, నేర్చుకోవడానికి ప్రోత్సాహకాలను సృష్టించాలి; పర్యవేక్షణ కోసం విధానాలను రూపొందించాలి. వీటితో పాటు పాఠశాలలకు మద్దతు అందించాలి.
- **ప్రణాళికీకరణ – పేదరికం తగ్గింపు:** పేదరికం, తీవ్ర అసమానతలను అధిగమించడం కోసం విద్యను విస్తృత వ్యూహాలతో సమీకృతం చేయాలి.

## సమానత్వం కోసం విద్యకు నిధులు అందించడం

ప్రపంచం డకార్ లక్ష్యాలను సాధించాలంటే అదనపు నిధుల అవసరం ఉంది. కానీ నిధులను పెంచడం అనేది విద్యావిధానం ఎదుర్కొంటున్న విస్తృత సవాళ్లలో ఒకటి. EFA సాధించాలంటే దేశాలు సామర్థ్యాన్ని మెరుగుపరచాలి. ఆర్థిక వనరులను పెంచాలి, విద్యకు అందే నిధులలో అసమానతలను పరిష్కరించే వ్యూహాలను కూడా అవి రూపొందించాలి.

### *విద్యపై ప్రభుత్వ వ్యయం*

విద్యకు కేటాయించే జాతీయ ఆదాయం వాటా ప్రాంతాలు, ఆదాయ వర్గాలను బట్టి గణనీయంగా మారుతుంటుంది. (పట్టిక-1) ఉపసహారా ఆఫ్రికా, దక్షిణ, పశ్చిమ ఆసియాలోని తక్కువ ఆదాయ దేశాలు తమ GNPలో అతి తక్కువ వాటాను విద్యకోసం కేటాయిస్తున్నాయి. ఈ దేశాలలోనే సుమారు 80% బడికి వెళ్లని జనాభా ఉంది. ఉపసహారా ఆఫ్రికాలో, డేటా లభించిన 21 తక్కువ ఆదాయ దేశాలలో 11 దేశాలు తమ GNPలో 4 శాతం కన్నా తక్కువ వాటాను విద్యా కోసం ఖర్చుచేస్తున్నాయి. దక్షిణాసియాలో, బంగ్లాదేశ్ తన జాతీయాదాయంలో 2.6 శాతం, భారత్ 3.3 శాతం, పాకిస్థాన్ 2.7 శాతం, విద్యకు కేటాయిస్తున్నాయి. తక్కువ ఆదాయ దేశాలలో కూడా అంతరాలు భారీగా ఉన్నాయి. మధ్య ఆఫ్రికా రిపబ్లిక్ తన GNPలో 1.4 శాతం విద్య కోసం కేటాయిస్తుండగా, ఇథియోపియా 6 శాతం కేటాయిస్తోంది.

డేటా కలిగి ఉన్న అత్యధిక దేశాలలో డకార్ తరువాతి నుండి ప్రభుత్వ వ్యయం పెరిగింది. కొన్ని దేశాలు భారీ మొత్తాలను ఖర్చుచేసి EFA లక్ష్యాలలో గణనీయంగా ముందంజవేశాయి. ఇథియోపియా, కెన్యా, మొజాంబిక్, సెనగల్ GNPలో విద్యకు కేటాయింపును భారీగా పెంచాయి. ఈ దేశాలలో ప్రతి దేశంలో బడికి వెళ్లని పిల్లల సంఖ్య చెప్పుకోదగినంతగా తగ్గిపోయింది.

అయితే డేటా లభించిన 105 దేశాలలో, 40 దేశాలలో 1999-2006 మధ్య కాలంలో విద్యకు కేటాయించిన జాతీయాదాయం వాటా తగ్గిపోయింది. 12 దేశాలలో ఇది ఒక పర్సంటేజ్ పాయింటు కన్నా ఎక్కువ తగ్గింది. ఈ గ్రూపులో కాంగో, భారతదేశం వంటి బడికి వెళ్లని పిల్లల సంఖ్య అధికంగా ఉన్న అనేక దేశాలు ఉన్నాయి. దక్షిణ, పశ్చిమ ఆసియా, ఉపసహారా ఆఫ్రికాలోని ఇతర దేశాలలో ప్రభుత్వ వ్యయంలో మార్పులేదు. తక్కువ ఖర్చు చేస్తున్న ఈ దేశాలు ఖర్చు స్థాయితో పాటు విద్యపై ప్రభుత్వ వ్యయంలో సామర్థ్యాన్ని, సమానత్వాన్ని పెంచాలి.

EFA లక్ష్యాల దిశగా దేశాలు తమ ప్రగతి వేగవంతం చేయాలంటే పాలనా సంస్కరణలలో సమానత్వానికి మరింత ప్రాధాన్యాన్ని ఇవ్వాలి.


**పట్టిక 1. 2006లో ప్రాంతాల వారీగా జిఎన్‌పిలో %గా విద్యపై మొత్తం ప్రభుత్వ వ్యయంలో %గా విద్యపై మొత్తం వ్యయం.**

| ఉపసహారా ఆఫ్రికా | అరబ్ దేశాలు | మధ్య ఆసియా | తూర్పు ఆసియా; పసిఫిక్ | దక్షిణ, పశ్చిమ ఆసియా | లాటిన్ అమెరికా, పశ్చిమ కరీబియన్ | ఉత్తర అమెరికా, పశ్చిమ యూరోప్ | మధ్య, తూర్పు యూరోప్ |
|---|---|---|---|---|---|---|---|
| జిఎన్‌పిలో % గా మొత్తం ప్రభుత్వ వ్యయం, | | | | | | | |
| 4.4 | 4.6 | 3.4 | ... | 3.3 | 4.1 | 5.5 | 5.3 |
| మొత్తం ప్రభుత్వ వ్యయంలో % గా విద్యపై మొత్తం ప్రభుత్వ వ్యయం | | | | | | | |
| 18 | 21 | ... | ... | 15 | 15 | 12 | 13 |

మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లో పట్టిక 3.2, అనెక్స్ స్టాటిస్టికల్ టేబుల్ చూడుము.

ప్రపంచంలోని ఆదాయ అసమానతలు విద్యపై ఖర్చులో అసమానతలను ప్రతిబింబించాయి. 2006లో అనేక ఉపసహారా ఆఫ్రికా దేశాలలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఒక విద్యార్థిపై వ్యయం 300 అమెరికన్ డాలర్లకన్నా తక్కువగా ఉండగా అనేక అభివృద్ధి చెందిన దేశాలలో అది 5000 అమెరికన్ డాలర్లను దాటింది. (2005 డాలర్ల విలువ ప్రకారం)ప్రపంచంలో 5 నుండి 25 సంవత్సరాల వయస్సున్న వారిలో ఉపసహారా ఆఫ్రికాలో 15 శాతం మంది ఉండగా, విద్యపై ప్రపంచ ప్రభుత్వ వ్యయంలో కేవలం 2 శాతం మాత్రమే అక్కడ ఖర్చవుతోంది. ఈ వయోవర్గం వారు నాలుగోవంతు నివసించే దక్షిణ, పశ్చిమ ఆసియాలో కేవలం 7 శాతం ఖర్చవుతోంది. (చిత్రం 9)

**చిత్రం 9. 2004లో ప్రాంతాల వారీగా విశ్వ ప్రభుత్వ విద్య వ్యయం పంపిణీ**




*మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ 2009లో చిత్రం 3.4 చూడుము*

### *సామర్థ్యం పెంచడం, అవినీతి తగ్గించడం*

నిధుల పెరుగుదలతో పాటు ఆర్థికపరమైన సామర్థ్యం మెరుగుపడాలి, ఆర్థికపాలన పటిష్టం కావాలి. దేశాలలో విద్యపై జరుగుతున్న ఖర్చులో సామర్థ్యాన్ని కొలవడం కష్టమే అయినప్పటికీ ఆర్థిక ఫలితాలను పోల్చిచూడడం ద్వారా తెలుసుకోవచ్చు. ఉదాహరణకు సెనగల్, ఇథియోపియాల్లో 2006లో ప్రాథమిక పాఠశాల నమోదు రేట్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ ఒక్కొక్క విద్యార్థిపై ఇథియోపియా కంటే సెనగల్ రెట్టింపు ఖర్చు చేసింది. వనరులను పాఠశాల ప్రదేశాలకు వర్తింపజేయడంలో ఇథియోపియా విద్యావ్యవస్థ మరింత సమర్థంగా ఉందని ఇది సూచిస్తుంది. అయితే ఆయా దేశాల్లో పాఠశాల ప్రదేశం నాణ్యతలో తేడా ఉందా లేదా అనేది మాత్రం ఇది తెలపదు.

అవినీతి విద్యపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనేక దేశాలలో విభిన్న స్థాయిలలో నిధుల దుర్వినియోగం జరగడంవల్ల విద్యకు కేటాయించిన నిధులలో గణనీయమైన వాటా పాఠశాలలకు చేరడం లేదు. మెక్సికోలో 2003లో జరిపిన సర్వే ప్రకారం, చట్ట ప్రకారం ఉచితంగా లభించవలసిన ప్రభుత్వ విద్యను పొందడం కోసం కుటుంబాలు ఒక్కొక్కటి సగటున 30 అమెరికన్ డాలర్ల చొప్పున ఒక కోటి అమెరికన్ డాలర్లను లంచంగా చెల్లించాయని అంచనా. పేదలు ఎక్కువగా ప్రభుత్వ వ్యవస్థపై ఆధారపడ్తారు, వారికి న్యాయస్థానాల నుండి రక్షణ పొందే మార్గాలు తక్కువగా అందుబాటులో ఉంటాయి. అనియత చెల్లింపులు చేయలేరు కనుక అవినీతి వారికి ఎక్కువ చేటు చేస్తుంది. అవినీతిని తగ్గించడానికి చేపట్టిన జాతీయ ప్రయత్నానికి ఉదాహరణ ఇండోనేషియాలోని స్కూల్ ఇంప్రూవ్‌మెంట్ గ్రాంట్‌ప్రోగ్రాం. ఇది పాలనను పటిష్టపరచి, అవినీతిని ఎదుర్కొనడం కోసం వ్యవస్థాగత నిర్మాణాలను సమీకృతం చేసింది.

ఆర్థిక నిధులు అందజేయడంలో అధిక సమానత్వం కోసం వ్యూహాలు విద్యపై ప్రభుత్వ వ్యయానికి అసమానతలను తొలగించగల సామర్థ్యమే కాదు వాటిని ప్రబలం చేయగల సామర్థ్యం కూడా ఉంది. నిరుపేద ప్రాంతాలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే బృందాల కన్నా సంపన్న ప్రాంతాలకు, అనుకూల పరిస్థితులను ఉన్న బృందాలకు ఆర్థిక నిధుల పంపిణీ ఎక్కువగా జరుగుతుంది. కొన్ని కేసులలో, జాతులను బట్టి ఆర్థిక నిధులను అందజేయడంలో అసమానతలు పాటిస్తారు. ఉదాహరణకు, మాజీ యుగోస్లావ్ రిపబ్లిక్ ఆఫ్ మాసిడోనియాలో, మాసిడోనియా నేపధ్యం గల విద్యార్థులు చదివే స్కూళ్లలో ఒక్కొక్క విద్యార్థిపై ఖర్చుతో పోలిస్తే, అల్బేనియా నేపధ్యంగల స్కూళ్లలో ఒక్కొక్క విద్యార్థిపై చేసే ఖర్చు 20 శాతం తక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలోనైతే ఈ తేడా 37 శాతం కి పెరిగేది.

సమానత్వాన్ని పటిష్టపరచడానికి ఉద్దేశించిన విభిన్న దృక్పథాలను ప్రభుత్వాలు రూపొందించాయి. అనేక ఉపసహారా ఆఫ్రికా దేశాలలో స్కూలు ఫీజును రద్దు చేసిన తరువాత వ్యయం సమానంగా మారింది, మరింత మంది పేద పిల్లలకు పాఠశాలలోకి ప్రవేశించే అవకాశం లభించింది. ఉదాహరణకు సెనగల్, ఉగాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా, జాంబియాలలో పాఠశాలల్లో వినిమయ ఛార్జీలను రద్దు చేయడంతో పాటు ప్రాథమిక స్థాయిలో ఖర్చు పెంచాలని రాజకీయ నాయకులు తీసుకున్న నిర్ణయంవల్ల ప్రభుత్వ వ్యయంలో సమానత్వం పెరిగింది. ఇది నమోదుపై కూడా ఎంతో సానుకూల ప్రభావం చూపింది.

మరొక దృక్పథం - స్కూలు గ్రాంట్లను అందజేయడం. దీని కింద కేంద్ర అధికారులు స్థానిక సముదాయాలకు, పాఠశాలలకు నిధులు బదిలీ చేస్తారు. వారు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే విద్యార్థులకు అదనపు వనరులు అందజేయడం ద్వారా అసమానతలను తగ్గించగలగుతారు. ఘనాలో, ఒక స్కూలు గ్రాంట్ కార్యక్రమంవల్ల నమోదు నిష్పత్తులు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ప్రతికూల పరిస్థితులున్న ప్రాంతాలలో పిల్లల నమోదు పెరిగింది.

### *వికేంద్రీకరణ: అసమానతలను పారదోలే మార్గం*

ఆర్థికబాధ్యతలు, యాజమాన్యాలను దిగువస్థాయి ప్రభుత్వాలకు స్థానిక సముదాయాలకు, స్కూలు ప్రొవైడర్లకు బదిలీచేసే దేశాల సంఖ్య పెరుగుతోంది. నిర్ణయంతీసుకునే అధికారాన్ని సముదాయాలకు దగ్గరగాతెచ్చే ఈ వికేంద్రీకరణ వల్ల వ్యవస్థలు స్థానిక అవసరాలకు మరింత ప్రతిస్పందించగలవని, పేదలకు ప్రాధాన్యాన్ని ఇవ్వగలవని భావిస్తున్నారు.

అయితే ఆర్థిక నిధుల పంపిణీలో వికేంద్రీకరణవల్ల సమానత్వం ఒనగూరుతుందని నిర్దిష్టంగా చెప్పలేము. చైనా, ఇండోనేషియా, ఫిలిప్పీన్ తదితర అనేక దేశాల అనుభవం ఈ విషయాన్ని సూచిస్తుంది. ఆర్థిక బాధ్యతలను బదిలీ చేయడంవల్ల వనరుల సేకరణలో సంపన్న ప్రాంతాలు ముందుండి, అసమానతలు మరింత పెరుగుతాయని తెలిసింది. నైజీరియాలో అతి సంపన్న ప్రాంతాలకు, విద్యలో అత్యధికంగా పాల్గొనే ప్రాంతాలకు కేంద్ర వనరులలో సింహ భాగం దక్కుతోంది. కొన్ని కేసులలో సంపన్న ప్రాంతాలకు పేద ప్రాంతాలకన్నా ఐదు రెట్లు ఎక్కువగా నిధులు అందుతున్నాయి. నిరుపేద ప్రాంతాలలో స్థానిక ఆదాయ సేకరణ తక్కువగా ఉండడంవల్ల ఈ పరిస్థితి మరింత అసమానంగా మారుతోంది. ఈ పద్ధతి విద్యకు నిధులందజేయడంలో అసమానతలను మరింత ప్రబలం చేసింది.

సమానత్వాన్ని పటిష్టపరచడానికి ఉద్దేశించిన విభిన్న దృక్పథాలను ప్రభుత్వాలు రూపొందించాయి. అనేక ఉపసహారా ఆఫ్రికా దేశాలలో స్కూలు ఫీజును రద్దు చేసిన తరువాత వ్యయం సమానంగా మారింది, మరింత మంది పేద పిల్లలకు పాఠశాలలోకి ప్రవేశించే అవకాశం లభించింది.

ఇటువంటివి నివారించడానికిగల మార్గం - అతి పేద ప్రాంతాలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే బృందాలకు వనరుల పునఃపంపిణీలో కేంద్రప్రభుత్వం దృఢమైన పాత్రపోషించాలి. అయితే దీనివల్ల కలిగే ఫలితాలు ఒకే విధంగా ఉంటాయని చెప్పలేము. ఉదాహరణకు బ్రెజిల్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా, వియత్నాంలలో మేలుగానీ కీడుగానీ జరగలేదు వికేంద్రీకరణవల్ల సమానత్వానికి వికేంద్రీకరణ జరపాలా లేదా అన్నది ఇక్కడ కీలక ప్రశ్నకాదు ఎలా వికేంద్రీకరించాలి, ఎప్పుడు వికేంద్రీకరించాలన్నది అసలు ప్రశ్న. సమానత్వంతో కూడిన వికేంద్రీకరణ కోసం వ్యూహాలలో ఇవి ఉన్నాయి:

- వికేంద్రీకృత ఆదాయసేకరణ కోసం రాష్ట్రప్రభుత్వాలు కనీస విద్యపై రుసుము విధించడాన్ని నిషేధించడంవంటి స్పష్టమైన మార్గదర్శకాలు నెలకొల్పడం.
- పేదరికం, విద్య, ఆరోగ్య సూచికలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి స్థానిక స్థాయిలకు నిధులు బదిలీ చేయడం కోసం సమానత్వంతో కూడిన నిధుల పంపిణీ ఫార్ములాలు రూపొందించడం, అవి జాతీయ EFA లక్ష్యాల సాధన కోసం అంచనా వ్యయాలను ప్రతిబింబించేలా ఉండాలి.
- జాతీయ పేదరికం తగ్గింపు లక్ష్యాలు. డకార్ కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్ పట్ల గట్టి నిబద్ధత ప్రతిబింబించే స్పష్టమైన విధాన ఉద్దేశాలు నెలకొల్పడం.

## ఎంపికకు ప్రత్యామ్నాయాలు పోటీ, స్వరం వినిపించడం: పాఠశాల పాలనా సంస్కరణ, EFA

పాఠశాలల యాజమాన్యం, వాటికి నిధులందజేయడంలో ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, సముదాయాలు, ప్రైవేటు ప్రొవైడర్ల పాత్రలేమిటి? క్రింది చర్చ పాఠశాల పాలనా సంస్కరణలలో మూడు పోకడలపై దృష్టిసారిస్తుంది: పాఠశాలలు, స్థానిక సముదాయాలను అధికారం బదిలీ; పాఠశాల ఎంపికకు ప్రత్యామ్నాయాల విస్తరణ, పోటీ, తక్కువ ఫీజు వసూలు చేసే ప్రైవేటు స్కూళ్ళ పెరుగుదల. ఈ సంస్కరణలు పేదల స్వరాన్ని దృఢపరచగలవా, వారి ఎంపిక ప్రత్యామ్నాయాలను పెంచగలవా అనేవి నిర్ధారించుకోవడానికి ఇది ప్రయత్నిస్తుంది.

### *పాఠశాల ఆధారిత యాజమాన్యం: దృక్పథాలు, ఫలితాల విస్తృత శ్రేణి*

పాఠశాలల్లో నిర్ణయం తీసుకోవడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సముదాయాలకు మరింత స్వేచ్ఛను ఇచ్చే సంస్కరణల శ్రేణిని పాఠశాల ఆధారిత యాజమాన్యం వర్ణిస్తుంది. పాఠశాల ఆధారిత యాజమాన్యంవల్ల పాఠశాలలు స్థానిక అవసరాలకు మరింత ప్రతిస్పందించగలుగుతాయని, అవి తల్లిదండ్రులకు నిజమైన స్వరాన్ని ఇస్తాయని, ఉపాధ్యాయులలో పాల్గొనడాన్ని, స్ఫూర్తిని, జవాబుదారీతనాన్ని పటిష్టపరుస్తాయని పాఠశాల ఆధారిత యాజమాన్యాన్ని సమర్థించేవారంటారు.

కొన్ని కేసులలో పాఠశాల ఆధారిత యాజమాన్య సంస్కరణలు విద్యాఫలితాలను మెరుగుపరిచి, సమానత్వాన్ని పటిష్టపరచాయి. ఉదాహరణకు ఎల్‌సాల్వడార్‌లో EDUCO స్కూళ్ళ విద్యార్థులు, EDUCOకాని స్కూళ్ళ విద్యార్థులకన్నా గణితం, భాషలో ఎక్కువ మార్కులు సాధించారు. కానీ హోండురాస్‌లో ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనే పాఠశాల, సంప్రదాయ పాఠశాలల మార్కుల మధ్య పెద్ద తేడా కనబడలేదు. లాటిన్ అమెరికా, ఇతర ప్రాంతాలలో బోధనా పద్ధతులలో గమనించదగిన మార్పులేవీ కనబడలేదు.

'స్వరం' పై ప్రభావాలు కూడా అంత స్పష్టంగా లేవు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సంఘాలు, పాఠశాల నిర్వహించే సంస్థల వంటి నియత వ్యవస్థలను సృష్టించడం ద్వారా స్థానికంగా నిర్ణయం తీసుకునే అధికారాన్ని తల్లిదండ్రులు, సముదాయాలకు మరింత దగ్గరగా చేర్చవచ్చు. అయితే దీనివల్ల భారీ తారతమ్యాలు వాటంతట అవే తొలగిపోతాయని చెప్పలేము. ఉదాహరణకు, నేపాల్‌లో పాఠశాల యాజమాన్య కమీటీలు పెద్ద కులాల పురుషుల చేతుల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలోని స్కూలు బోర్డులలో అల్పసంఖ్యాక వర్గాల వారికి తగినంత ప్రాతినిధ్యం లేదు. పాల్గొనడం ద్వారా సమానత్వాన్ని సాధించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రస్తుతమున్న సామాజిక అసమానతలు, పేదరికం వంటి పరిస్థితులు దెబ్బతీస్తున్నాయి.

### *విద్య అందజేయడంలో ఎంచుకునే అవకాశం పోటీ*

దాదాపు అన్ని దేశాలలో పాఠశాల వ్యవస్థల బాధ్యత ఎట్టకేలకు ప్రభుత్వాలదే. దాని బాధ్యత విద్యకు నేరుగా అందజేయడం నుండి ప్రైవేటు ప్రొవైడర్ల యాజమాన్యం, నియంత్రణ వరకు ఉండొచ్చు. నాణ్యతను పెంపొందించడానికి పాఠశాలల ఎంపికలో తల్లిదండ్రుల ఎదుట ప్రత్యామ్నాయాలను విస్తరించడం అనేది ముఖ్యమని భావిస్తున్నారు. కొన్ని దేశాలలో, పాఠశాల ఎంచుకునే అవకాశం, పోటీని విస్తరించడం కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ప్రధాన సాధనంగా ఉంటోంది. ఇక్కడ ప్రైవేటు యాజమాన్యాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.

వర్ధమాన, అభివృద్ధి చెందిన దేశాలు రెండింటిలోనూ కొన్నిసార్లు ఏకోన్ముఖమైన చర్చలకు పాఠశాల ఎంచుకునే అవకాశం, పోటీ కేంద్ర బిందువుగా ఉన్నాయి. తల్లిదండ్రులకు ఎంచుకొనేందుకు ప్రత్యామ్నాయాలు అధికం చేయడంవల్ల విద్యా ఫలితాలు మెరుగవుతాయా, సమానత్వం పెరుగుతుందా? ఆధారాలను బట్టి ఒక నిర్ణయానికి రావడం కష్టం. పాఠశాల పోటీలవల్ల విద్యాఫలితాలు మెరుగయ్యాయి అని PISA మదింపులు పేర్కొనలేదు. అమెరికాలో, ఛార్టర్ స్కూళ్ళ అభివృద్ధి, ఓచర్ ప్రోగ్రాంల వాడకంవల్ల విద్యాఫలితాలు స్పష్టంగా మెరుగయ్యాయి లేదా అసమానతలను ఎదుర్కొన్నాయి. చిలీలోనూ ఇదే జరిగింది. ఎంచుకునే అవకాశం, పోటీపై పాలనా సంస్కరణలకు దీనిని ఆదర్శనమూనాగా భావిస్తుండగా, ఫలితాలు మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రభుత్వ సబ్సిడీలతో నడిచే ప్రైవేటు పాఠశాలలు మున్సిపల్ పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాలు చూపడంలేదు.

విద్యనాణ్యత, సమానత్వాలలో మెరుగుదలపరంగా చూసినట్లయితే ఎంచుకునే అవకాశం, పోటీవల్ల ఫలితం ఉందని చెప్పడానికి అమెరికా, చిలీ అనుభవాలు నిర్దిష్టమైన ఆధారాలు చూపడంలేదు. స్వీడన్ అనుభవం మరింత సానుకూలంగా ఉంది. 1990 తొలినాళ్ళ నుండి ఈ దేశం ప్రభుత్వేతర ప్రొవైడర్లను ఎంచుకుని, వారితో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందేందుకు తల్లిదండ్రులకు అనుమతినిచ్చింది. ఈ వ్యవస్థకు స్వీడన్‌లో విస్తృతమైన మద్దతు లభించింది. అయితే ఈ పద్ధతిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడమన్నది చర్చించవలసిన విషయం. పిల్లలందరికీ చక్కటి ప్రభుత్వ విద్యావ్యవస్థను అతి తక్కువ స్థాయి అసమానతలతో అందించే దేశంలో పోటీ ప్రవేశపెట్టబడింది. ప్రైవేటు ప్రొవైడర్లను నియంత్రించడానికి, వారిపై పర్యవేక్షణకు గట్టి ప్రభుత్వ సామర్థ్యం కూడా ఉంది. ఇటువంటి పరిస్థితులు వర్ధమాన దేశాల మాట అటుంచి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం లేవు.

తల్లిదండ్రులకు ఎంచుకొనేందుకు ప్రత్యామ్నాయాలు అధికం చేయడంవల్ల విద్యా ఫలితాలు మెరుగవుతాయా, సమానత్వం పెరుగుతుందా? ఆధారాలను బట్టి ఒక నిర్ణయానికి రావడం కష్టం.

ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే వారిని రక్షించేందుకు ఏర్పాట్లు చేయకుండా ప్రభుత్వం పాఠశాల ఎంచుకునే అవకాశాన్ని పెంచినట్లయితే పాఠశాల వ్యవస్థలు అసమానతలకు నెలవుగా మారుతాయి. అతిపేద దేశాలలో తగిన ఆర్థిక నిధులు అందే ప్రభుత్వ వ్యవస్థను అందరికీ అందుబాటులో ఉండేట్లు చేయడం ముఖ్యం.

### తక్కువ ఫీజు ప్రైవేటు పాఠశాలలు: ప్రభుత్వ వైఫల్య లక్షణం

ఘనా, భారతదేశం, కెన్యా, నైజీరియా, పాకిస్థాన్ వంటి దేశాలలో ఇటీవల తక్కువ ఫీజు తీసుకునే ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల సంఖ్య వేగంగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యత లోపించడం, ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలు. వాటి విస్తరణలో తేడా ఉన్నప్పటికీ, తక్కువ ఫీజు ప్రైవేటు పాఠశాలలు మురికివాడల పిల్లలతో పాటు అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేవారు నివసించే కొన్ని ప్రాంతాలలో వేగంగా విస్తరిస్తున్నాయి.

తక్కువ ఫీజు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ విద్యకు చక్కటి ప్రత్యామ్నాయమని కొందరు అంటారు. తల్లిదండ్రులు ఈ పాఠశాలలకు ఫీజు చెల్లించడానికి అంగీకరించారంటే ఈ స్కూళ్లు నిజమైన అవసరాలకు ప్రతిస్పందిస్తున్నాయని అర్థమని ఇవి అందుబాటులో ఉండి, తల్లిదండ్రులకు నిజమైన ఎంచుకునే అవకాశాన్ని అందిస్తున్నాయని వారు అంటారు.

అయితే ఈ వాదనలను ఆధారాలు బలపరచడంలేదు. సమాజంలో అత్యంత పేద వర్గాలవారు ఇతర రంగాలలో భారీ త్యాగాలు చేయకుండా స్కూలు ఫీజు చెల్లించడం చాలా కష్టం. ఇటువంటి పాఠశాలల్లో విద్య నాణ్యత తక్కువగా ఉండే అవకాశముంది. కొన్ని కేసులలో ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడంవల్ల వీటికి డిమాండ్ ఉండొచ్చు. ఉదాహరణకు కెన్యా రాజధాని నైరోబిలోని కొన్ని మురికివాడల వాసులు తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలకు పంపడాన్ని ఎంచుకోలేరు. ఎందుకంటే అక్కడ ప్రభుత్వ పాఠశాలలు లేవు.

కనీస విద్యకు వచ్చేసరికి ప్రైవేటు ఫైనాన్స్, ప్రైవేటు బళ్లు ఉత్తమ నాణ్యతగల ప్రభుత్వ విద్యా వ్యవస్థలకు ప్రత్యామ్నాయాలు కావు.



గ్రామీణ మాలీలో పిల్లలకు విద్యావకాశాల తలుపులు తెరుస్తున్న నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుని.

© Crispin Hughes/PANOS

తక్కువ ఫీజు ప్రైవేటు స్కూళ్లను, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వాములతో విలీనం చేసే ప్రయోగం చేయడానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. అందులో ముఖ్యమైనది పాకిస్థాన్. మొత్తం మీద నమోదు అతి తక్కువగా, లైంగిక తారతమ్యాలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో, స్వీడన్, అమెరికాలలో ఉన్నటువంటి ఓచర్, స్కూల్ సబ్సిడీ కార్యక్రమాన్ని తక్కువ ఫీజు ప్రైవేటు ప్రొవైడర్లకు చేయూత నివ్వడం కోసం ప్రవేశపెట్టగా కొంత సానుకూల ఫలితాలు కనబడ్డాయి. అయితే ప్రభుత్వ సామర్థ్యం తక్కువగా ఉండడం, బాహ్యనిధులపై ఆధారపడడంవల్ల ఈ కార్యక్రమం కొనసాగడంపై సందేహాలు తలెత్తాయి. అన్నిటికన్నా ముఖ్యంగా అనేక పేదకుటుంబాలు ప్రభుత్వం అందించే విద్యపైనే ఆధారపడ్తున్నాయి.

తక్కువ ఫీజు ప్రైవేటు పాఠశాలలు వేగంగా వ్యాపించడం అనేది నిజమైన డిమాండ్‌కు ప్రతిస్పందన కావచ్చు. ఇవి భరించగల, అందుబాటులో ఉండే, ఉన్నత నాణ్యతగల విద్యకు నిజమైన ఎంపిక అవకాశం అందించగలవా అనేది నిరూపించడానికి ఆధారాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రైవేటు ఫైనాన్స్‌కి, ప్రొవైడర్లకు కొంత పాత్ర ఉంది. సక్రమంగా అమలుచేసే జాతీయ వ్యూహాలలో అవి విలీనమయ్యేట్లు ప్రభుత్వాలు చూడాలి. అయితే కనీస విద్యకు వచ్చేసరికి ముఖ్యంగా అతిపేదదేశాలలో ప్రైవేటు ఫైనాన్స్, ప్రైవేటు బళ్లు ప్రతి ఒక్కరికి ఉత్తమ నాణ్యతగల విద్యను అందించే ప్రభుత్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయాలు కావు.

## ఉపాధ్యాయ పాలన, పర్యవేక్షణను పటిష్టపరచడం

నాణ్యత, సమానత్వాల కనీస ప్రమాణాలను కలిగిన విద్యను అందించడంలో అనేక పాఠశాల వ్యవస్థలు విఫలమవుతున్నాయి. ఈ పరిస్థితివల్ల లక్షలాది పిల్లలు పాఠశాలలకు వెళ్లిన తరువాత కూడా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన నైపుణ్యాలను అలవరచుకోలేకపోతున్నారు. విద్యనాణ్యతను మెరుగుపరచడానికీ, కొనసాగించడానికి కీలకమైన రెండు అంశాలను క్రింది చర్చ పరిశీలిస్తుంది.

### భర్తీ, మోహరింపు, ప్రేరణ

అత్యంత అవసరమున్న చోట యోగ్యతగల ఉపాధ్యాయులు తగినంతమంది ఉండేలా చూడడం అనేది విద్యా విధానంలో ఎదురయ్యే పెద్ద సవాలు. ఉపాధ్యాయులకు సంబంధించి నాలుగు పాలనా ఇతివృత్తాలకు నివేదిక పరిశీలిస్తుంది. అవి: వేతనాలు-జీవన ప్రమాణాలు భర్తీ, మోహరింపు ప్రేరణ.

*వేతనాలు-జీవన ప్రమాణాలు* ఉపాధ్యాయులకు వేతనాలు నిర్ధారించేటప్పుడు ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై చేసే ఖర్చు, విద్యలో ఇతర రంగాలపై ఖర్చుకు మధ్య సమతుల్యం పాటిస్తూ భర్తీ, ప్రేరణలకు ప్రోత్సాహకాలను సృష్టించే విషయంలో డైలమా ఎదుర్కొంటున్నాయి.

కొన్ని దేశాలలో వేతనస్థాయిలు కనీస కుటుంబ జీవన ఖర్చులకు కూడా సరిపోవని ఉపాధ్యాయులకు ప్రేరణపై ఇటీవలి సర్వేలు తెలిపాయి. అనేక ఉపసహారా ఆఫ్రికా, దక్షిణాసియా ప్రాంతాలలో ఉపాధ్యాయుల వేతన స్థాయిలు దారిద్ర్యరేఖకు దగ్గరగా లేదా అంతకన్నా తక్కువగా ఉన్నాయి. తక్కువ వేతనాలు, ఆలస్యంగా లభించే వేతనాల కారణంగా చక్కటి అర్హతలు గల సిబ్బందిని భర్తీ చేయడం దుర్లభంగా మారింది. ఇవి ఉపాధ్యాయుల స్ఫూర్తిని దెబ్బతీయడమేకాక, ఇతర పనులు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలా టీచర్లను ప్రోత్సహిస్తున్నాయి. ఇవన్నీ బోధన నాణ్యతను దెబ్బతీస్తాయి. అదనపు ఆదాయం కోసం టీచర్లు ప్రైవేటు ట్యూషన్లు చెబుతున్నట్లు మధ్య ఆసియా దేశాలలో నమోదైంది.

*కాంట్రాక్టు టీచర్లు:* నాణ్యత నమానత్వాలను పణంగాపెట్టి భర్తీలను పెంచుతున్నారా? సివిల్ సర్వీస్ అంగీకారాలను పక్కనపెట్టి కొన్ని దేశాలు ఉపాధ్యాయులను భర్తీ చేయడం ద్వారా ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కాంట్రాక్టు బోధన అనేక దేశాలలో ఉపాధ్యాయుల సరఫరా పెంచింది. పశ్చిమ ఆఫ్రికాలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది - గినియా, నైగర్, టోగోలలో 1/3 ఉపాధ్యాయులు కాంట్రాక్టు ఉపాధ్యాయులే.

కాంట్రాక్టు బోధన మార్గాన్ని పాటించడంవల్ల ప్రతికూల పర్యవసానాలు ఎదురవుతాయని కొన్ని ఆధారాలు తెలుపుతున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులలో 55 శాతం మందిని ప్రస్తుతం కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించిన టోగోలో తరగతులలో కాంట్రాక్టు టీచర్లుచెప్పే పాఠాలువినే విద్యార్థుల ఫలితాలు సివిల్ సర్వీస్ ఉపాధ్యాయుల పాఠాలు వినే విద్యార్థుల ఫలితాలువలె మెరుగ్గా లేవు. భారతదేశంలో మారుమూల గ్రామీణ పాఠశాలలో ఉపాధ్యాయుల సరఫరా పెంచడం కోసం కాంట్రాక్టు టీచర్లను ఉపయోగిస్తున్నారు. వారు తరచుగా సివిల్ సర్వీస్ టీచర్లకన్నా తక్కువ అర్హత, తక్కువ అనుభవం కలిగి ఉండడంవల్ల అన్ని ప్రాంతాలకు సమాన నాణ్యత గల బోధన అందించడం సమస్యాత్మకంగా మారింది.

EFA దృక్కోణంతో చూస్తే, నాణ్యత ప్రమాణాలను తగ్గించి, టీచర్ల సరఫరాను పెంచడంవల్ల ప్రయోజనం లేదు. అయితే తమ బోటాబోటి బడ్జెట్లలో ప్రభుత్వాలకు ఎక్కువ వెసులుబాటు ఉండడం లేదు. అతి పేద దేశాలలో ఉపాధ్యాయుల భర్తీ అవసరాలను తీర్చడంకోసం జాతీయ ప్రయత్నాలకు తోడుగా సహాయాన్ని పెంచడం అవసరం.

*ఉపాధ్యాయుల మోహరింపులో తేడాలను ఎదుర్కోవడం.* మారుమూల, పేద, అణగారిణ వర్గాల పిల్లలు నివసించే ప్రాంతాలలో తగినంత మంది ఉపాధ్యాయులు ఉండడం లేదు. ఉపాధ్యాయులకు ఎంచుకొనే అవకాశమ్ను చోట వారు మారుమూల ప్రదేశాలల్లో క్లిష్టమైన జీవన పరిస్థితుల మధ్య జీవించడానికి సుముఖత చూపడం లేదు. గ్రామీణ బళ్లలో అర్హులైన, అనుభవంగల ఉపాధ్యాయులు తక్కువ అనుపాతంలో పనిచేయడమే ప్రత్యేకంగా తీవ్రమైన అసమానతకు కారణం అవుతోంది. నమీబియాలో ఉత్తర ప్రాంతంలోని గ్రామీణ పాఠశాలలో టీచర్లలో 40 శాతం మంది మాత్రమే ఉపాధ్యాయ వృత్తికి అర్హులుకాగా, రాజధానిలో పనిచేస్తున్న వారిలో 92 శాతం అర్హతలు కలిగినవారు.

ఆర్థిక ప్రోత్సాహకాలను అందజేయడం, స్థానిక భర్తీని ప్రోత్సహించడం, కొన్ని కేసులలో తక్కువ ప్రాతినిధ్యంగల వర్గాలకు ఉపాధ్యాయ శిక్షణలో కోటా కల్పించడంవంటి ఆశచూపే విధానాల ద్వారా అటువంటి ప్రాంతాలలోపనిచేయడానికి ఉపాధ్యాయులను పొందవచ్చు. స్థానిక భర్తీ వలన అనర్హమైన ప్రాంతాలలో కూడా ఉపాధ్యాయుల సరఫరా పెరుగుతుంది, టీచర్లకు స్ఫూర్తి మెరుగవుతుంది. తల్లిదండ్రులు టీచర్లను దగ్గరుండి పర్యవేక్షించగలుగుతారు. అయితే ఆచరణాత్మకంగా చూస్తే తక్కువ ప్రాతినిధ్యంగల వర్గాల నుండి టీచర్లను భర్తీ చేయడంవల్ల వారి యాజమాన్యంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. కాంబోడియా, లావో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ అల్పసంఖ్యాక జాతుల నుండి ఎక్కువ మందిని ఉపాధ్యాయ శిక్షణలోకి తీసుకుని టీచర్ల భర్తీని పెంచడంలో సఫలమైనప్పటికీ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను వారి స్వస్థలాలకు పనిచేయడానికి పంపడంలో ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. బ్రెజిల్లో పేదప్రాంతాలలో ఉపాధ్యాయ భర్తీ, శిక్షణకు మద్దతు అందించడం కోసం ఆర్థిక వనరులను కేంద్ర ప్రభుత్వం పునఃపంపిణీ చేసే పద్ధతిని ఉపయోగించారు.

ఘర్షణకు గురైన దుర్బల దేశాలు ఉపాధ్యాయుల కేటాయింపులో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆఫ్ఘనిస్థాన్ ఉదాహరణ వెల్లడిస్తుంది. (బాక్స్.6)

**బాక్స్ 6: దుర్బల దేశంలో ఉపాధ్యాయుల మోహరింపు ఆఫ్ఘనిస్థాన్ అనుభవం.**

ఆఫ్ఘనిస్థాన్లో నమోదు భారీగా పెరిగిన దృష్ట్యా, బడికి వెళ్లే వయసు పిల్లల్లో చాలా మంది పిల్లలు ఇంకా బడికి వెళ్లకపోవడంవల్ల సత్వర ఉపాధ్యాయ శిక్షణ, భర్తీ లక్ష్యిత మోహరింపు ఎంతో కీలకమైనవి. ఇందుకోసం ప్రభుత్వం 38 ఉపాధ్యాయ శిక్షణా కాలేజీల వ్యవస్థను నిర్మించింది. అయితే మోహరింపు మాత్రం ఎక్కువగా పట్టణప్రాంతాల్లో జరిగింది. 20% ఉపాధ్యాయ శిక్షణ పొందిన విద్యార్థులలో 20 శాతంకి పైగ, రాజధాని కాబూల్లో నియమితులయ్యారు. వారిలో 40 శాతం మంది మహిళలు.

ఈ అసమతుల్యాన్ని పరిష్కరించడంకోసం విద్యామంత్రిత్వశాఖ కమ్యూనిటీ పాఠశాలలను ప్రభుత్వ వ్యవస్థలో విలీనం చేసే విధానాన్ని రూపొందించింది. అంతవరకు సముదాయాల నుండి తాత్కాలిక ప్రాతిపదికన వేతనం పొందుతున్న ఉపాధ్యాయులను భారీ సంఖ్యలో ప్రభుత్వ వేతనాలపై నియమించారు. ఇందుకోసం విద్యామంత్రిత్వశాఖ, నాలుగు ప్రభుత్వేతర సంస్థలు సమిష్టిగా చేసిన కృషి ఎంతో కీలకమైనది.

*పనితీరుతో ముడిపెట్టిన వేతనానికి గల పరిమితులు.* ఉపాధ్యాయులకు స్ఫూర్తి కొరవడడం, ఉన్న జవాబుదారీతనం తక్కువగా ఉండడం వంటి సమస్యలను పరిష్కరించడం కోసం విద్యార్థి పనితీరు ఆధారంగా ఉపాధ్యాయులకు బహుమతులిచ్చే దృక్పథం ఒకటి ఉంది. విధానం దృష్టితో చూసినట్లయితే ఇది తరచుగా సమస్యాత్మకంగా, వివాదాస్పదంగా మారుతుంది. మదింపు పరీక్షల్లో మెరుగైన ఫలితాల ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడంవల్ల ప్రతికూల ప్రభావం ఉంటుందని, బోధించే సబ్జెక్టులు పరిమితమైన పోతాయని, ఉత్తీర్ణులయ్యే అవకాశాల్లేని పిల్లలను వదిలేయడం జరుగుతుందని ఈ దృక్పథాన్ని వ్యతిరేకించేవారు వాదిస్తారు.

కేవలం కొన్ని దేశాలు మాత్రమే తమ విద్యావ్యవస్థలలో పనితీరు సంబంధిత వేతన సంస్కరణలను భారీ ఎత్తున ప్రవేశపెట్టాయి. అయితే వర్థమాన దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు రెండింటిలోనూ ఆధారాలు అసంపూర్ణంగా ఉన్నాయి. పనితీరు సంబంధిత వేతనం, ఉపాధ్యాయుని పనితీరు మధ్య కార్యకారక సంబంధంలేదని అమెరికాలో అధ్యయనాలు తెలిపాయి అంతేకాక పరీక్షల వైపు టీచర్లను నెట్టడంవల్ల సమానత్వంపై ప్రతికూల పర్యవసానాలు ఉంటాయని తెలిపాయి. ఉదాహరణకు చిలీలో, కార్యక్రమం ఇప్పుడిప్పుడే మెరుగుపడుతూ ఇంకా అభివృద్ధి చెందవలసి ఉన్న పాఠశాలలకన్నా ఇప్పటికే బాగా ఫలితాలు సాధిస్తున్న పాఠశాలలను సత్కరిస్తోంది. భారతదేశం కెన్యాలలో చిన్నస్థాయిలో జరిపిన ప్రయోగాలలో, టీచర్లు విద్యార్థులకు పరీక్ష కోసం శిక్షణ ఇవ్వడం, పాఠ్యప్రణాళికల్లోని మిగతా అంశాలను తరచు మినహాయించడం, అత్యుత్తమ విద్యార్థులపైనే టీచర్లు ఎక్కువగా దృష్టిసారించడం వంటి వాటి ద్వారా మెరుగైన పరీక్షా ఫలితాలు సాధించడం గమనించారు. కెన్యాలో మెరుగైన విద్యా ఫలితాలు తాత్కాలికమైనవని వెల్లడైంది.

EFA దృక్కోణంతో చూస్తే, నాణ్యత ప్రమాణాలను తగ్గించి, టీచర్ల సరఫరాను పెంచడంవల్ల ప్రయోజనం లేదు.

విద్యార్థుల పనితీరును మెరుగుపరచడంలో అనేక అంశాలు కలిసి ప్రభావం చూపుతాయి కనుక విద్యాఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులను అధిక వేతనాలతో సత్కరించడం క్లిష్టమైనది. అంతేకాక ఆర్థిక ప్రోత్సాహాలకన్నా ఉద్యోగ సంతృప్తి, ప్రభుత్వరంగ విలువలు, పనివరిస్థితులు అనేవి ఉపాధ్యాయులకు ప్రేరణనివ్వడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

## *పెంపొందించిన నాణ్యత, సమానత్వం కోసం విద్యావ్యవస్థల పర్యవేక్షణ*

విద్య పర్యవేక్షణను మెరుగుపరచడంకోసం రెండు విస్తృత వ్యూహాలను అవలంబిస్తున్నారు: భారీస్థాయి విద్యామదింపులను విస్తృతంగా వాడడం, స్కూలు పర్యవేక్షణ, తనిఖీ సేవల సంస్కరణ.

*విద్యామదింపులు: మరింత కవరేజి ఉన్నప్పటికీ ప్రణాళికీకరణ కోసం బలహీనమైన వారధులు:* విద్యాఫలితాలపై ప్రాధాన్యత పెరిగిందనడానికి ఇటీవల పెరిగిన భారీ స్థాయి విద్య మదింపుల సంఖ్య ఒక సూచిక. 2000-2006 మధ్య కాలంలో, ప్రపంచంలోని సగం దేశాలు కనీసం ఒక జాతీయ విద్యా మదింపును నిర్వహించి ఉంటాయి.

ఇటీవలి విద్యామదింపులలో చాలా మటుకు విద్యావ్యవస్థ మొత్తం మీద పనితీరును కొలవడానికి ఉద్దేశించినవే. ఇవి తరచుగా పాఠశాల చివర జరిగే పరీక్షల రూపంలో ఉండి, విద్యార్థుల పనితీరుకు విద్యార్థులు, ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తున్నాయి. ప్రమాణీకరించిన సెకండరీ స్కూలు నిష్క్రమణ పరీక్షలు ఉన్న దేశాలలో సెకండరీ స్కూలు విద్యార్థులు మిగతా దేశాల విద్యార్థులకన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. అయితే సగటు పాఠశాల స్కోర్లను పెంపొందించాలని ప్రయత్నించినప్పుడు బలహీన విద్యార్థులను ఒక భారంగా పరిగణిస్తున్నారు. కెన్యాలో తక్కువ మార్కులు సాధించేవారిని ప్రాథమిక పాఠశాల ఆఖరి పరీక్ష రాయడానికి అనుమతించకపోవడంవల్ల 6 నుండి 7 వ తరగతికి చేరిన విద్యార్థుల రేటు పాక్షికంగా తగ్గిపోయింది. లీగ్ టేబుల్స్‌లో వెల్లడించే తమ మొత్తం మీద సగటు బాగా చదవని విద్యార్థుల కారణంగా తగ్గడం పాఠశాలలకు ఇష్టంలేకపోవడం వలన వారిని పరీక్షలు రాయనీయలేదు.

*విధాన రూపకల్పనను మెరుగుపరచడానికి పర్యవేక్షణను ఉపయోగించడం:* విధాన నమూనాను తెలియజేయడంలో భారీస్థాయి విద్యా మదింపు ఫలితాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. క్రింది ఉదాహరణలు కొన్ని కీలక రంగాలను గుర్తించాయి:

- **కనీస విద్యాప్రమాణాలకు కొలబద్దలను రూపొందించడం:** లిసో, శ్రీలంకలో కనీస విద్యా ప్రమాణాలను గుర్తించడం కోసం జాతీయ విద్యా మదింపులను ఉపయోగిస్తున్నారు. వీటి ఆధారంగా ప్రతి రాష్ట్రంలో విద్యార్థుల విద్యా మదింపులను పర్యవేక్షిస్తున్నారు.
- **పాఠ్య ప్రణాళిక సంస్కరణలు తెలియజేయడం:** రొమేనియాలో TIMSS పై విద్యా మదింపు ఫలితాలు తక్కువగా ఉండడం మేల్కొలుపు హెచ్చరికవలె పనిచేసింది. ఫలితంగా, ప్రభుత్వం గణితం, విజ్ఞానశాస్త్ర పాఠ్యప్రణాళికను మార్చివేసి టీచర్ల కోసం కొత్త మార్గదర్శనావళిని బోధనా సామగ్రిని అభివృద్ధి చేసింది.
- **విధానాన్ని సమీక్షించడం:** సెనగల్ 1995-2000 మధ్య జరిగిన మదింపులు ప్రైమరీ స్కూలు విద్య ఫలితాలపై చదివిన తరగతినే మళ్లీ చదవడంవల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తెలియజెప్పాయి. ఫలితంగా ప్రభుత్వం కొన్ని ప్రాథమిక తరగతులలో రిపీటీషన్‌ను నిషేధించింది.
- **విద్య ప్రణాళికీకరణ, సంస్కరణకు తోడ్పడం:** ఉపసహారా ఆఫ్రికాలో SACMEQల ఫలితాలను మారిషస్, నమీబియా, జాంబియా, జాంజిబార్, జింబాబ్వేలలో విద్యారంగం, ఉపరంగం సంస్కరణలు రూపొందించడం కోసం ఉపయోగించారు.

విద్య నాణ్యత, సమానత్వాలలో ప్రగతిని పర్యవేక్షించే ప్రభావపూరిత వ్యవస్థలను ప్రభుత్వాలు అభివృద్ధిచేసి, తగినంత నిధులు అందజేయాలి.

## *పాఠశాల స్థాయి పర్యవేక్షణతో జాతీయ స్థాయి మదింపును జోడించడం*

తరగతి గదులకు, విద్యామంత్రిత్వశాఖకు మధ్యగల ఏకైక ప్రత్యక్ష సంస్థాగత వారధిగా పాఠశాల తనిఖీ విద్యావ్యవస్థల యాజమాన్యానికి ఎంతో ముఖ్యమైనది. పాఠశాల సందర్శనల ద్వారా పర్యవేక్షకులు పాఠశాలల్లో అధికార విధానాల అమలుకు మద్దతుఇచ్చి, పర్యవేక్షిస్తూ పాఠశాలల్లో వాస్తవాలను విధాన రూపకర్తల దృష్టికి తేగలుగుతారు. వర్థమాన దేశాలలో పాఠశాల పర్యవేక్షణ వ్యవస్థలపై పరిశోధనలు చాలా తక్కువగా జరిగినప్పటికీ, అప్పుడప్పుడు లభించిన ఆధారాలను బట్టి అవి పరిమితిని దాటి ఉంటున్నాయని తెలుస్తోంది. కొన్ని దేశాలు అత్యంత బలహీన పాఠశాలలకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయి. చిలీలో అనేక సంస్థలపై నియంత్రణ కలిగి ఉండడానికి బదులు పర్యవేక్షకులు ఇప్పుడు అతికొద్ది పాఠశాలలతో కలిసి పనిచేస్తూ మద్దతు అందిస్తున్నారు. పర్యవేక్షకులు మరింత సహాయధోరణితో వ్యవహరించేలా చేయడానికి ఈ చొరవ కొత్త ఉద్యోగ వర్ణనలు, శిక్షణ, కొత్త పనిముట్ల సృష్టి తనలో చేర్చుకుంది.

## విద్య-పేదరికం తగ్గింపు కోసం సమీకృత దృక్పథం: లోపించిన వారధి

డకార్‌లో ప్రభుత్వాలు సమావేశమైనప్పుడు అవి, EFA విధానాలను సమగ్ర పేదరిక నిర్మూలన, అభివృద్ధి వ్యూహాలను స్పష్టంగా ముడిపెట్టాలని కోరాయి. పేదరికం, అసమానతల తొలగింపుకు ఉద్దేశించిన విస్తృత వ్యూహాలలో, ముఖ్యంగా పేదరికం తగ్గింపు వ్యూహాత్మక పత్రాల (PRSP) ద్వారా విద్యను ఏమేరకు ఇమడ్చడం జరిగింది?

### *విద్యా ప్రణాళికీకరణ: పటిష్టంగా ఉన్నప్పటికీ కావలసినంత పటుత్వం కలిగలేదు*

ప్రభుత్వాలు తమ లక్ష్యాలు, ప్రాధాన్యతలు, వ్యూహాలను వాటిని సాధించడానికి తమ ఆర్థిక నిబద్ధతలను జాతీయ ప్రణాళికల ద్వారా పేర్కొన్నాయి. 2000 సంవత్సరం నుండి అనేక దేశాలలో విద్యాప్రణాళిక ప్రాధాన్యతలను, రంగాన్నిబట్టిగల పటిష్టమైన దృక్పథాలను, మధ్యకాలం నుండి దీర్ఘకాలిక ప్రణాళికలను వాటిలో ఇమడ్చడం జరిగింది.

అయితే ఎంతో సాధించినప్పటికీ విద్యలో కనీసం నాలుగు రంగాలలో శాస్త్రీయ ప్రణాళికీకరణ సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. మొదటిది, వ్యూహాలు, ప్రణాళికల మధ్య వారధి తరచుగా బలహీనంగా ఉండి వాస్తవ బడ్జెట్ కేటాయింపుల నుండి మద్దతు పొందడం లేదు. రెండవది, ప్రణాళిక పత్రాలు తరచుగా రాజకీయ లేదా సామాజిక నేపథ్యాలను పరిగణించడం లేదు. మూడవది, అనేక ప్రణాళికలు కీలక అంశాలైన ECCE, అక్షరాస్యత, అనియత విద్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. నాలుగవది విద్యను దెబ్బతీసే ఇతర రంగాలలో ప్రణాళికలకు తగిన వారథులు లోపిస్తున్నాయి. ఉదాహరణకు ప్రజారోగ్యం శిశుపోషకాహారంతో ముడిపడినవి. ఈ పరిమితులకు ఉన్నట్లయితే విద్యాప్రణాళికలు అందరికీ నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవాలన్న తన లక్ష్యాలను సాధించలేకపోవచ్చు.

### *పేదరికం తగ్గింపు వ్యూహాలు: కొత్త తరం, పాత సమస్యలు*

PRSPలు ప్రభుత్వాల కోసం విశాలమైన అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ధారించి, అంతర్జాతీయ సహాయం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను పాక్షికంగా అందిస్తున్నాయి. ప్రస్తుతం 54 దేశాలు ఆచరణాత్మక PRSPలు కలిగి ఉన్నాయి. వీటిలో అనేక దేశాలు తక్కువ ఆదాయ దేశాలు - వాటిలో సగానికి పైగా దేశాలు ఉపసహారా ఆఫ్రికాలో ఉన్నాయి. మొదటి, రెండవ PRSPని అభివృద్ధి చేసిన 18 దేశాల విశ్లేషణను నివేదిక అందజేస్తుంది. కొన్ని విజయగాథలను మినహాయిస్తే, అనేక PRSPలలో అత్యంత ప్రతికూల పరిస్థితులలో ఉన్నవారికి విద్యనందించే సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధి లేకుండా చేసిన ప్రయత్నాలే కనబడతాయి. సూటిగా చెప్పాలంటే నాలుగు ప్రధాన రంగాలలో PRSP విద్యను విఫలం చేశాయి. అవి: EFA ఎజెండాకు వారధి, లక్ష్యం నిర్ధారణ, విస్తృత ప్రభుత్వ సంస్కరణలు, రంగాల మధ్య విలీనం.

*EFA ఎజెండాకు బలహీన వారధి: ఇతర EFA లక్ష్యాల కన్నా* 2015 నాటికి UPE సాధించాలనే పరిమాణాత్మక లక్ష్యానికే అత్యధిక PRSPలు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చాయి. విస్తృత EFA లక్ష్యాలకు విశాలమైన పేదరికం తగ్గింపు ఎజెండాలో ప్రాధాన్యత ఇవ్వకపోవడమో లేక తొలగించడమో జరిగింది. అక్షరాస్యత, ECCE విజయవంతం కావాలంటే రెండింటికి బహుళ రంగాలతో సమన్వయం అవసరమైనప్పటికీ PRSPల నుండి ఈ వారధులు ఆశ్చర్యకరంగా మాయమయ్యాయి. మెడగాస్కర్ అనియత విద్యాకార్యక్రమంలో విజయవంతమైన దృక్పథం కనబడింది. అది జాతీయ PRSPలో అక్షరాస్యతకు పెద్దపీట వేస్తూ దానికి ప్రభుత్వ సంస్థలు, ఐక్యరాజ్య సమితి సంస్థల మధ్య దృఢమైన సహకారాన్ని మేళవించింది. అయితే అటువంటి లింకుల తయారీలో అనుభవం చాలా అరుదుగా లభిస్తుంది.

*లక్ష్యం నిర్ధారించడంలో సమస్యలు.* అవాస్తవికమైన, నిలకడలేని లక్ష్యాల నిర్ధారణ PRSPలలో సర్వసాధారణంగా కనబడుతుంది. లక్ష్యాలు, వ్యూహాలు, ఆర్థికనిబద్ధతల మధ్య సమన్వయం తరచుగా లోపించింది. ఉదాహరణకు కాంబోడియాలో పేర్కొన్న ప్రణాళికా ఉద్దేశాలకు, బడ్జెట్ లభ్యతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనబడుతుంది. అంతేకాక కేవలం కొన్ని దేశాలు మాత్రమే విద్యలో సమానత్వాన్ని పర్యవేక్షించేలా చూడడంకోసం నిర్దిష్ట లక్ష్యాలను కలిగి ఉన్నాయి. లింగానికి సంబంధించి లక్ష్య నిర్ధారణ దృఢంగా ఉన్నప్పటికీ అసమానతలు ఉన్న ఇతర రంగాలలో ఉదా జాతులు, పేదరికానికి సంబంధించిన వాటిలో లక్ష్యాల నిర్ధారణ అంత దృఢంగా లేదు.

*విద్యావ్యూహాలు, ప్రభుత్వ సంస్కరణ మధ్య విభజన*
PRSPలు విస్తృతశ్రేణిగల పాలనాసంస్కరణలలో జాతీయ నిబద్ధతలను తరచుగా చేరుస్తుంటాయి. అయితే విద్యలో సమానత్వం కోసం సంస్కరణ ప్రభావాన్ని సవివరంగా పరిగణనలోకి తీసుకోవడం అరుదుగా జరుగుతోంది. ఎంతో కీలకమైన పర్యవసానాలున్న సంస్కరణల విషయంలో కూడా ఇదే వైఖరి ద్యోతకమవుతోంది. వికేంద్రీకరణ ఇందుకు ముఖ్యమైన ఉదాహరణ. విద్య ప్రణాళికకు, విస్తృతమైన పేదరికం తగ్గింపు ప్రయత్నాలకు మధ్య వారధిని పటిష్టపరిచేలా చూసే పాలనా సంస్కరణ కోసం కొన్ని PRSPలు మాత్రమే ఆచరణాత్మక వ్యూహాలను నిర్ధారిస్తున్నాయి.

*వివిధ రంగాల మధ్య దృక్పథాలలో విద్యకు స్థానం లేదు*
విద్యతో ముడిపడిన పేదరికం, లింగం, ప్రాంతం, సాంస్కృతిక వెనుకబాటుతనం వంటి అంశాలలో లోతుగా పాతుకుపోయి కొనసాగుతున్న అసమానతలను పరిష్కరించడం కోసం విద్యారంగానికి మించి విస్తరించే విశాల పరిధి గల ఆచరణాత్మక విధానాలు అవసరం. EFA ప్రగతికి కీలకమైన విద్యకు అవలనున్న రంగాలలో లింగం, శిశుపోషకాహారలోపం, హెచ్ఐవి/ఎయిడ్స్ వైకల్యాలు, అణచివేత, ఘర్షణ రంగాలలో చేపట్టిన చొరవలతో వారధులు లేవని, ఉన్నాబలహీనంగా ఉన్నాయని PRSPలోని ఆధారాలు తెలుపుతున్నాయి.

అసమానతలను పరిష్కరించడం కోసం విద్యారంగాన్ని దాటి విస్తరించే విశాల పరిధి గల ఆచరణాత్మక విధానాలు అవసరం.

### *పేద, అణగారిన ప్రజల కోసం సమగ్ర సామాజిక రక్షణ*

సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అందించడంలో PRSPలు విఫలమవుతోన్నప్పటికీ ఆదర్శంగా స్వీకరించదగిన సకారాత్మక అనుభవాలు కొన్ని ఉన్నాయి. ఆరోగ్యం, పోషకాహారం, బాలకార్మిక వ్యవస్థ రంగాలలో సమస్యలను పరిష్కరిస్తూ సామాజిక రక్షణ కార్యక్రమాలు విద్యకు పటిష్టమైన తోడ్పాటును అందిస్తున్నాయి. బ్రెజిల్, చిలీ, ఈక్వెడార్, మెక్సికో వంటి లాటిన్ అమెరికా దేశాలలో లక్షిత నగదు బదిలీలు విజయవంతమయ్యాయి. ఉదాహరణకు, బ్రెజిల్‌లో బోల్సా ఫెమిలియా కార్యక్రమం 1.1 కోట్ల కుటుంబాలకు లభ్యమైంది. వారిలో అత్యధికులు సమాజంలోని నిరుపేదలు. ఈ కార్యక్రమం క్రింద పిల్లలను స్కూలులో ఉంచి, వారిని రెగ్యులర్‌గా హెల్త్ చెక్ అప్‌లకు పంపాలనే షరతులపై పిల్లలున్న పేద కుటుంబాలకు నెలకు 35 అమెరికన్ డాలర్ల వరకు నగదు బదిలీ చేస్తారు. తమ బాల్యంలో ఎక్కువ కాలాన్ని శిశుమద్దతు కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల పోషకాహారం మెరుగ్గా ఉందని దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిపిన అధ్యయనం వెల్లడించింది. ఈ కార్యక్రమం పాఠశాల నమోదుపై కూడా గణనీయమైన ప్రభావం చూపింది.

ఈ రకం కార్యక్రమాలు ఎంతగా విజయవంతమయ్యాయంటే అమెరికాలో వీటిలో ఒక దానిని ప్రయోగాత్మకంగా చేపట్టారు. (బాక్స్ 7) ఇతర నేపథ్యాలలో ఈ రకపు రంగాల మధ్య చేపట్టే కార్యక్రమాల కోసం ప్రభుత్వ పెట్టుబడిని, సహాయాన్ని పెంచాలనే విషయాన్ని పరిగణించేందుకు గట్టి ఆధారాలు ఉన్నాయి.

### *అత్యంత అణగారిన వర్గాల ప్రజల కోసం పార్టిసిపేటరీ ప్లానింగ్‌ని పటిష్టపరచడం*

డకార్ ఫ్రేమ్‌వర్క్ ప్రోత్సాహంతో పాటు PRSP ప్రక్రియలో భాగంగా పౌర సంస్థలు, అటువంటి సంస్థల జాతీయ సమాఖ్యలు జాతీయ విద్యాప్రణాళికలను సృష్టించడంలో ప్రభావపూరితమైన పాత్ర పోషిస్తున్నాయి. పరిమితులు ఉన్నప్పటికీ అవి పేదలు, అణగారిన వర్గాల వారి కోసం మద్దతు కూడగట్టడానికి చురుకుగా పనిచేస్తున్నాయి.

**పేదరికం, వెనుకగల కారణాలకు పార్టిసిపేటరీ ప్లానింగ్ మదింపులు కొత్త కోణాలను ఆవిష్కరించాయి.**

### బాక్స్ 7: మెక్సికోలోని ఆపర్చునిడేడ్స్ కార్యక్రమం నుండి పాఠాలు నేర్చుకుంటున్న న్యూయార్క్

మెక్సికోలో ఆపర్చునిడేడ్స్ కార్యక్రమం నమూనా ఆదర్శంగా న్యూయార్క్ నగరం ప్రయోగం చేస్తోంది. ఆపర్చునిటీ NYC అనే ప్రయోగాత్మక కార్యక్రమాన్ని అధిక పేదరికం, నిరుద్యోగం గల జిల్లాల్లోని 5000 మంది కోసం అమలుచేస్తోంది. రెండు సంవత్సరాల పాటు అమలయ్యే 5.3 కోట్ల అమెరికన్ డాలర్ల వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టుకు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్, ఇతర దాతలు నిధులు అందజేస్తున్నారు. ఆరోగ్యం, ఉద్యోగ శిక్షణ, విద్యలో షరతులకు లోబడి ఉన్నంతకాలం ఈ కార్యక్రమం కిందనున్న కుటుంబాలకు సంవత్సరానికి 4000 నుండి 6000 అమెరికన్ డాలర్లు అందజేస్తారు. విద్యాషరతులు కింద రెగ్యులర్‌గా స్కూలుకు హాజరుకావలసి ఉంటుంది. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలకు తల్లిదండ్రులు హాజరుకావలసి ఉంటుంది. లైబ్రరీకార్డు తీసుకోవలసి ఉంటుంది. తక్షణ సమస్యలను పరిష్కరించడం కోసం ఆర్థిక బదిలీలు అందజేయడం మాత్రమేకాక ప్రవర్తనలో మార్పు తేగల ప్రోత్సాహకాలను సృష్టించడం ఈ దృక్పథం ఉద్దేశం.

PRSP సంప్రదింపు ప్రక్రియలో భాగంగా అణగారిన వర్గాల వారిని నేరుగా ఇముడ్చుకునే ఉద్దేశం గలిగిన పార్టిసిపేటరీ పేదరిక మదింపులు అనేక దేశాలలో సృష్టించారు. పేదరికం, వెనుకబాటుతనాలకు వెనుకగల కారణాలకు అవి కొత్త కోణాలను ఆవిష్కరించాయి. ఉగాండాలో సేకరించిన ఆధారాలు జాతీయ పేదరికం తగ్గింపు ప్రాధాన్యత నిర్ధారించడాన్ని ప్రభావితం చేశాయి. PRSP డాక్యుమెంట్లను మరింత విస్తృతంగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదారణకు నేపాల్‌లో వాటిని జాతీయ భాషలలో ప్రచురించే ప్రయత్నాలు జరిగాయి.

సంప్రదింపు ప్రక్రియ ప్రశంసించదగినదే అయినప్పటికీ దానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. పేద, అణగారిన వర్గాల వారిని పాల్గొనేలా చేయడంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఇందుకు కారణాలెన్నో. నిరక్షరాస్యత, నిర్వహణ సామర్థ్యం తక్కువగా ఉండడం వంటివి కూడా ఈ కారణాలలో ఉన్నాయి. పేదల అవసరాలను పరిగణలోకి తీసుకుని వాటిని ప్రభుత్వ సంస్కరణలుగా మార్చే నిజమైన సంప్రదింపుల ప్రక్రియ నిరంతరాయ రాజకీయ చిత్తశుద్ధితో పాటు జాతీయ యాజమాన్యం, సమానత్వాల పట్ల నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది.


మెక్సికోలో పేదలు, ఆదివాసీలను చేరుకోవడం కోసం అమలవుతోన్న ఆపర్చునిడేడ్స్ కార్యక్రమం.

© Keith Dannemiller/CORBIS

# అధ్యాయం 4. సహాయాన్ని పెంచడం, పాలనను మెరుగుపరచడం

2000 సంవత్సరంలో ప్రపంచం విద్యకు లక్ష్యాలను నిర్ధారించినప్పుడు, తమ జాతీయ విద్యాప్రణాళికలను పటిష్టపరచుకుంటామని, అసమానతలతో పోరాడుతామని, జవాబుదారీతనాన్ని పెంపొందిస్తామని వర్ధమానదేశాలు వాగ్దానం చేశాయి. నిధుల కొరత కారణంగా విశ్వసనీయమైన జాతీయ ప్రణాళిక ఏదీ విఫలం కాకుండా చూస్తామని ధనిక దేశాలు వాగ్దానం చేశాయి. EFA లక్ష్యాలను సాధించాలంటే ప్రభావపూరితమైన సహాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాతలు తమ వాగ్దానాలను నెరవేరుస్తున్నారా?

విద్యకు, కనీస విద్యకు అందుతున్న సహాయంపై తాజా డేటాను నివేదిక సమీక్షిస్తుంది. సహాయాన్ని అందించే రీతిని మెరుగుపరచడం కోసం దాతలు, దేశాలు చేపట్టే చొరవలను పరిశీలిస్తుంది.

## విద్యకు సహాయం

### *మొత్తం సహాయం లభ్యత: దాతలు తమ హామీలను నిలబెట్టుకోవడం లేదు*

లభ్యతను పెంచి, సమానత్వాన్ని పెంపొందించి, విద్యానాణ్యతను మెరుగుపరిచేందుకు దోహదపడే విధానాలకు తోడ్పడంతో అంతర్జాతీయ సహాయం కీలక పాత్ర పోషిస్తుంది. యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాలో బడికి వెళ్లని పిల్లల సంఖ్యను 1990 నుండి 30 లక్షలు తగ్గించిన విద్యారంగ వ్యూహానికి సహాయం తోడ్పాటు అందించింది. ఇథియోపియాలో బడ్జెట్‌లో విద్యకు కేటాయించే వాటా 1999లో GNPలో 3.6 శాతం ఉండగా బాహ్య సహాయం అందడం వల్ల 2006లో 6% కి పెరిగింది. ఈ సమయంలో బడికి వెళ్లని పిల్లల సంఖ్య 70 లక్షల నుండి 37 లక్షలకు తగ్గింది. సహాయం అందనట్లయితే ఇంకా ఎందరో పిల్లలు బడికి వెళ్లలేకపోయేవారు, లేక కిక్కిరిసిన తరగతి గదుల్లో కూర్చుని, పుస్తకాలు, బల్లలు లేకుండానే విద్యాభ్యాసం చేసేవారు.

EFA లక్ష్యాలు, విస్తృతమైన MGDలను సాధించడానికి అనేక దేశాలకు సహాయం అత్యంత అవసరమే అయినప్పటికీ సహాయమందించడంలో ప్రపంచపోకడలు ఆందోళనకరంగా మారాయి. అధికారిక అభివృద్ధి సహాయం (ODA)ను పెంచుతామన్న తమ వాగ్దానాన్ని పలువురు దాతలు నిలబెట్టుకోలేకపోతున్నారు. 2010 నాటికి కోసం తమకు తాము నిర్ధారించుకున్న లక్ష్యాల కోసం అవసరమైన అనూహ్యమైన పెంపుదల వారికి సాధ్యంకావడం లేదు.

2005లో, సహాయం పెరుగుదల దిశలో ఉన్నప్పుడు దాతలు దానిని 2004లో ఉన్న 8000 కోట్ల అమెరికన్ బిలియన్ డాలర్ల నుండి 2010 నాటికి 13000 కోట్ల అమెరికన్ డాలర్లకు పెంచుతామని వాగ్దానం చేశారు (2004 ధరల ప్రకారం). 1995 నుండి 2005 వరకు ODA సాలుకు 8% చొప్పున పెరిగి 11000 కోట్ల అమెరికన్ డాలర్లకు చేరింది. ఇప్పుడది వరుసగా రెండు సంవత్సరాలుగా తగ్గుముఖంపట్టి 9700 కోట్ల అమెరికన్ డాలర్లకన్నా తక్కువ అయింది. ODAలో ప్రణాళీకరించిన పెరుగుదల 2010 కోసం దాతలు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి కావలసిన స్థాయి కన్నా చాలా తక్కువగా ఉందని భవిష్యత్తు ఖర్చుపై OECD మదింపులు తెలిపాయి. ఈ వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి మరో 3000 కోట్ల అమెరికన్ డాలర్లు అవసరం (2004 ధరల ప్రకారం).


### *విద్యకు సహాయంలో పెరుగుదల ఆగిపోయింది*

అభివృద్ధి చెందిన దేశాలు 2000 సంవత్సరాలలో డకార్ కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్‌పై సంతకం చేసినప్పుడు, అవి EFA లక్ష్యాల సాధనకు తోడ్పడడానికి కావలసిన అదనపు ఆర్థిక మద్దతును దేశాలకు అందజేస్తామని పలుమార్లు పునరుద్ఘాటించాయి. కానీ విద్యకు సహాయంతో పాటు కనీస విద్య సహాయం నెమ్మదించిందని తాజా డేటా వెల్లడిస్తోంది.

విద్యారంగానికి సహాయ హామీలను నిలబెట్టుకుంటున్న తీరును పరిశీలిస్తే అవి మొత్తం మీద సహాయ పోకడలనే విస్తృతంగా అనుసరిస్తున్నాయి. 1999 నుండి 2004 మధ్యకాలంలో విద్యకు సహాయం (730 కోట్ల అమెరికన్ డాలర్ల నుండి 1100 కోట్ల అమెరికన్ డాలర్లకు) గణనీయంగా పెరిగింది. కనీస విద్యకు అందిన సహాయంలోనూ ఇదే ధోరణి కనబడుతుంది. అది 2004 నాటికి 520 కోట్ల అమెరికన్ డాలర్లకు చేరింది అయితే 2005లో 370 కోట్ల డాలర్లకు పడిపోయింది. 2006లో సహాయం మళ్లీ పెరిగినప్పటికీ, అది 2004 స్థాయి కన్నా కొద్దిగా తక్కువగానే ఉంది (చిత్రం 10).

**విద్యకు సహాయంతో పాటు కనీస విద్యకు సహాయం నెమ్మదించిందని తాజా డేటా వెల్లడిస్తోంది.**

చిత్రం 10. 1 **1999-2006లో** విద్య, కనీస విద్యకు మొత్తం సహాయ హామీలు




మూలం EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లో చిత్రం 4.3 చూడుము.



© Ami Vitale/PANOS

స్థానిక సముదాయాలను సాధికారులను చేయడం: భారతదేశంలోని ఉత్తరప్రదేశ్‌లో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి, సమస్యలను పంచుకోవడానికి సమావేశమైన నిమ్న కులాల మహిళలు.

తక్కువ ఆదాయ దేశాలలో కేవలం మూడు EFA లక్ష్యాలు: UPE, వయోజన అక్షరాస్యత, ECCEలను సాధించేందుకు మద్దతునందించాలంటే సాలుకు 1100 కోట్ల అమెరికన్ డాలర్ల సహాయం అవసరమని 2007 నివేదిక తెలిపింది. ప్రస్తుతం అందుతున్న సహాయం ఇందుకు తక్కువ పడ్తోంది. పై మొత్తాన్ని చేరుకోవాలంటే ఇప్పుడు లభిస్తోన్న సహాయానికి మూడింతలు సహాయం అవసరం.

సహాయ పంపిణీ, ఫలానా సంవత్సరంలో దేశాలకు నిజంగా ఎంత సహాయాన్ని అందిస్తున్నారన్నది అంతకు ముందు సంవత్సరం అందిన సహాయాన్ని బట్టి ఉంటుంది. 2006లో విద్యకు పంపిణీలు 900 కోట్ల అమెరికన్ డాలర్లకు చేరాయి. 2002లో ఇది 2002లో 550 కోట్ల అమెరికన్ డాలర్లు ఉంది. కనీస విద్యకు పంపిణీలు కూడా ఇదే రేటుతో పెరిగి 2002లో ఉన్న 210 కోట్ల అమెరికన్ డాలర్ల నుండి 2006లో 350 కోట్ల చేరాయి. అయితే, 2004 నుండి సహాయం తగ్గడం వల్ల అది పెరుగుదల నెమ్మదించడానికి, పంపిణీలో పెరుగుదల నిలిచిపోవడానికి దారితీసే ప్రమాదం ఉంది.

### *అత్యంత అవసరమున్న వారికి సహాయం కేటాయించడం: సమానత్వం మెరుగవుతోందా?*

EFA లక్ష్యాలను సాధించడం కోసం సహాయం అది అత్యంత అవసరమైన దేశాలకు అందుతోందా? తక్కువ ఆదాయమున్న 68 దేశాలకు 2006లో 640 కోట్ల అమెరికన్ డాలర్ల సహాయం లభిస్తుంది. మొత్తం సొమ్ములో 75 శాతం సహాయం కనీస విద్యకు అందించబడింది. 2000 నుండి అందిన సహాయంలో ఇదే అత్యధికం (2004 మినహాయించి) ఈ సకారాత్మక పోకడలు ఉన్నప్పటికీ విద్యకు అందిన సహాయంలో 2/5 వంతు, కనీస విద్యకు అందిన సహాయంలో 1/4 వంతు మధ్య ఆదాయమున్న వర్థమాన దేశాలకు అందింది. అతిపేద 50 దేశాలకు అందిన సహాయాన్ని చూస్తే కనీస విద్యకు మొత్తం సహాయంలో దేశాల వాటా 2000-2002 నుంచి 2003-2005 మధ్య చాలా తక్కువగా 45 శాతం నుండి 46 శాతం కి పెరిగింది.

దుర్భల దేశాలుగా పేర్కొనే దేశాలకు విద్యకు సహాయం అవసరం ఎంతైనా ఉంది. కానీ 2006లో ఈ 35 దేశాలకు విద్యకు సహాయంగా 160 కోట్ల అమెరికన్ డాలర్లు అందాయి. దానిలో 90 కోట్ల అమెరికన్ డాలర్లు కనీస విద్యకు లభించింది. జనాభాతో పోలిస్తే ఆ దేశాలకు విద్యకు అందిన సహాయం ఇతర తక్కువ ఆదాయ దేశాలకు అందిన సహాయంకన్నా ఎక్కువ కాదు.

సహాయాన్ని సమర్థంగా ఉపయోగించుకోగల దేశాలకు అధిక సహాయాన్ని కేటాయిస్తున్నారా? సహాయం అత్యంత అవసరమున్న దేశాలకు, సహాయాన్ని అత్యంత సమర్థంగా ఉపయోగించే దేశాలకు సహాయాన్ని అత్యంత సమర్థంగా ఉపయోగించే దేశాలకు సహాయాన్ని అందించడంపై దృష్టిసారిస్తున్నారని కొన్ని ఆధారాలు సూచిస్తున్నాయి. అయితే వీటి మధ్య సంబంధం బలహీనంగా ఉంది. అత్యంత అవసరమున్న దేశాలకు, ప్రగతి నమోదు చేస్తున్న దేశాలకు సహాయాన్ని పెంచవలసిన అవసరం ఉందనడానికి కారణాలు దృఢంగా ఉన్నాయి.

## *దాతల పనితీరు, మిశ్రమ రికార్డు*


తమ సొంత కార్యక్రమాల ద్వారా, లేక ఫాస్ట్ ట్రాక్ ఇనిష్యేటివ్ (FTI) ఉత్ప్రేరక నిధికి మద్దతు ద్వారా EFA లక్ష్యాలకు సహాయాన్ని అందించడాన్ని పలువురు దాతలు ప్రాధాన్యతగా చేయడం. 2005-2006 మధ్యకాలంలో కనీస విద్యకు సహాయం పెరిగినప్పటికీ అది అంతర్జాతీయ సముదాయం చేసిన విశాలమైన ప్రయత్నఫలితం కాకుండా కేవలం కొద్ది మంది దాతలు అందించిన సహాయం కావడం గమనార్హం.

2006లో విద్యకు అందిన సహాయం కొందరు కీలక దాతల నుండి ఎక్కువగా లభించింది: ఫ్రాన్స్ (190 కోట్ల అమెరికన్ డాలర్లు), జర్మనీ (140 కోట్ల అమెరికన్ డాలర్లు) యునైటెడ్ కింగ్డమ్ (140 కోట్ల అమెరికన్ డాలర్లు), ప్రపంచ బ్యాంకు ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోషియేషన్ (IDI, 110 కోట్ల అమెరికన్ డాలర్లు). కనీస విద్యకు అందిన సహాయం విషయానికి వస్తే అది కేవలం ముగ్గురు దాతల నుండి లభించింది. నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్డమ్, IDI, నెదర్లాండ్స్ కనీస విద్యకు సహాయమందించిన పెద్ద దాత, ఈ దేశం 110 కోట్ల అమెరికన్ డాలర్లు అంటే మొత్తం ప్రపంచ సహాయంలో దాదాపు 1/4 వంతు అందించింది. ఆదాయం తక్కువ దేశాలకు కనీస విద్యకు అందిన మొత్తం సహాయంలో ఈ మూడు దేశాల ఉమ్మడి వాటా 60 శాతం ఉంది మరో పక్క ఫ్రాన్స్ తాను విద్యకు అందించే మొత్తం సహాయంలో కేవలం 17 శాతం కనీస విద్యకు అందిస్తోండగా, జర్మనీ కేవలం 11 శాతం అందిస్తోంది. ఈ దేశాలు తమ సహాయాన్ని ఎక్కువగా తృతీయ స్థాయి విద్యార్థుల వైపు మళ్లిస్తున్నాయి. ఈ దేశాలు జపాన్, సహాయం అత్యంత అవసరమైన తక్కువ ఆదాయ దేశాలలో కనీస విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయి. (చిత్రం.11 2005-2006 సంవత్సరానికి వార్షిక సగటులను సమర్పిస్తుంది)

2006లో అనేక ద్వైపాక్షిక దాతలు విద్యకు మొత్తం మీద సహాయాన్ని, 21 దేశాలలో, 7 దేశాలు మాత్రమే కనీస విద్యకు సహాయాన్ని భారీగా పెంచినప్పటికీ 2005లోగణనీయంగా తగ్గిన సహాయంవల్ల ఏర్పడిన లోటును అవి తగ్గించలేకపోయాయి. కనీస విద్యకు కేవలం కొందరు దాతలు మాత్రమే సహాయం అందించడం చూస్తే డకార్‌లో చేసిన వాగ్దానంపట్ల దాతదేశాల నిబద్ధత గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

OECD డెవలప్‌మెంట్ అసిస్టెంట్ కమిటీ (DAC)కి వెలుపలనున్న ద్వైపాక్షిక దాతలు కూడా వర్ధమాన దేశాలలో విద్యకు సాయమందిస్తున్నాయి. హ్యూలెట్, గేట్స్ ఫౌండేషన్స్ వంటి ప్రైవేటు ఫౌండేషన్లు కనీస విద్యకు సహాయపడుతున్నాయి. ఈ సంస్థలు ప్రాథమిక, సెకండరీ విద్య నాణ్యత మెరుగుపరచడం కోసం 6 కోట్ల అమెరికన్ డాలర్ల గ్రాంట్లు అందించాయి. దుబాయ్ కేర్స్ ఫౌండేషన్ పిల్లలకు విద్యను అందించడం కోసం యూనిసెఫ్, సేవ్ ద చిల్డ్రన్‌లతో కలిసి 100 కోట్ల అమెరికన్ డాలర్లను సేకరించింది.

**చిత్రం 11: తక్కువ ఆదాయ దేశాలు, కనీస విద్యకు ప్రాధాన్యత ప్రధాన దాతలు, హామీలు ప్రాధాన్యత 2005-2006 వార్షిక సగటు.**




మూలం: EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్, 2009లోని చిత్రం 4.13 నుండి గ్రహించబడింది.

## *ఫాస్ట్ ట్రాక్ ఇనిష్యేటివ్: ఆకాంక్షలు నెరవేర్చడం లేదు*

FTI ఉత్ప్రేరక నిధి అనేక తక్కువ ఆదాయ దేశాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. కానీ అది తగినన్ని నిధులు సమకూర్చులేకపోయినందువల్ల తీవ్ర లోటును ఎదుర్కొంటోంది. 2004-2011లో 130 కోట్ల అమెరికన్ డాలర్ల సహాయం అందజేస్తామని 17 దాతలు హామీ ఇచ్చారు. అయితే వీటిలో అత్యధిక భాగం నెదర్లాండ్స్. యునైటెడ్ కింగ్డమ్, యూరోపియన్ కమీషన్, స్పెయిన్‌ల నుండి లభిస్తుంది. వాగ్దానం చేసిన మొత్తంలో కేవలం 32.9 కోట్ల అమెరికన్ డాలర్లకు అంగీకారాలు కుదిరినప్పటికీ, కేవలం 27 కోట్లు అమెరికన్ డాలర్ల సాయం మాత్రమే ఫిబ్రవరి 2008 చివరివరకు దేశాలకు అందింది. సహాయంలో అత్యధిక మొత్తాలను కేవలం ఐదు దేశాలకు మాత్రమే కేటాయించడం జరిగింది.[7] మరో 13 దేశాలకు అందిన సహాయం కోటి మిలియన్ డాలర్లకు మించదు.

ప్రస్తుత రేటుతో అంచనా వేసిన అవసరాల మేరకు సాయం లభించదు. ప్రస్తుతం FTI కిందనున్న 35 దేశాలతో చేరిన 8 దేశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే ఆమోదింపబడిన ప్రణాళికలు గల దేశాలకు 100 కోట్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక లోటు ఎదురయ్యే వీలుంది. 2010 నాటికి మరో 13 దేశాలు FTI లో చేరినట్లయితే ఈ సంఖ్య 220 కోట్ల అమెరికన్ డాలర్లకు పెరగవచ్చు. ఉత్ప్రేరక నిధి 40% నుండి 50% ఆర్థిక లోటును భరిస్తుందని అంచనా వేసినప్పటికీ దాదాపు మరో 100 కోట్ల అమెరికన్ డాలర్ల కొరత ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం సహాయం పొందుతున్న కొన్ని దేశాలకు అందే సహాయంలో అంతరాయాలు ఏర్పడనున్నాయి లేదా సహాయాన్ని పూర్తిగా నిలిపివేయవచ్చు కూడా!

కనీస విద్యకు కేవలం కొందరు దాతలు మాత్రమే సహాయం అందించడం చూస్తే డకార్‌లో చేసిన వాగ్దానంపట్ల ఒక బృందంగా దాతదేశాల నిబద్ధత గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

7. ఘనా, కెన్యా, మెడగాస్కర్, నికరాగువా యెమన్

## పాలన-సహాయం ప్రభావం

ఎంత సహాయం లభిస్తుందనేది ఎంత ముఖ్యమో, సహాయం ఏ విధంగా లభిస్తుందనేది కూడా అంతే ముఖ్యం. ఊహించని సహాయం, దాతల వ్యాప్తి, బలహీనమైన సమన్వయం సమస్యలు దాతలు, గ్రహీత దేశాలకు తలనొప్పిగా మారాయి. సమస్యలలో తాము కూడా భాగమని గుర్తించిన దాతలు గ్రహీత దేశాలతో కలిసి 2005లో ప్యారిస్ డిక్లరేషన్ ఆన్ ఎయిడ్ ఎఫెక్టివ్‌నెస్‌లో సహాయంపాలనకు కొత్త విజన్ ఆమోదించాయి. జాతీయ యాజమాన్యం, అలైన్‌మెంట్, సమన్వయీకరణ ప్రధాన సూత్రాలుగా కలిగిన ఈ విజన్‌లో సహాయం ఎంత అందుతుందనేది ఊహించడం (ప్రెడిక్టబిలిటీ) జాతీయ సంస్థలు, ఆర్థిక వ్యవస్థలను ఉపయోగించడం, దాతల సమన్వయం ద్వారా లావాదేవీల ఖర్చులు తగ్గించడం లక్ష్యంగా కలిగి ఉండాలని OECD-DAC సభ్యులు అంగీకరించారు.

అన్ని రంగాలలో ప్రగతిలో తేడాలుంటాయి. సహాయ సంబంధాలలో ఇంకా తీవ్ర సమస్యలు ఉన్నట్లు తాజా OECD సర్వే స్పష్టమైన రుజువు అందించింది.

## మెరుగైన సహాయ పాలన కోసం నాలుగు సూత్రాలు

ఈ నివేదిక సహాయ పాలనలో సంస్కరణకు నాలుగు రంగాలను, విద్యకు సహాయంపై వాటి ప్రభావాన్ని పరిశీలిస్తుంది.

> విద్యా రంగం ప్రణాళికలు, జాతీయ యాజమాన్య వ్యవస్థలకు సహాయాన్ని ముడిపెట్టడం సానుకూల ఫలితాలను అందిస్తాయి.

*వ్యక్తిగత ప్రాజెక్టుల నుండి వ్యవస్థ వ్యాప్త కార్యక్రమాల వైపు మళ్లింపు* విస్తృత రంగకార్యక్రమాలకు సహాయమందించడం కోసం దాతలు కలిసి కృషి చేసిన చోట, ఇది జాతీయ యాజమాన్యాన్ని పటిష్టపరిచి, క్షేత్ర స్థాయిలో ఫలితాలను అందిస్తుంది. 2010 నాటికి జమచేసి అందించే బడ్జెట్ మద్దతు, రంగపరమైన దృక్పథాలకు అందజేసే సహాయం వాటా 2/3 వంతు పెంచాలని ప్యారిస్ డిక్లరేషన్ ఆశయం. విద్యలో, అటువంటి కార్యక్రమ ఆధారిత మద్దతు 1999-2000లో ఉన్న 33 శాతం నుండి 2005-2006లో 54 శాతం కి పెరిగింది. ఈ మార్పు సహాయంపై ఎక్కువగా ఆధారపడిన తక్కువ ఆదాయమున్న దేశాలలో దృఢంగా ఉంది. ఇది ఇతర దేశాల బృందాలలో తక్కువగా ఉంది; మధ్య ఆదాయ దేశాలు దాతలతో వేరుగా సంప్రదించాలని కోరుకుంటుండగా, దుర్బల దేశాల ప్రభుత్వాలకు నేతృత్వం వహించే సామర్థ్యం తరచుగా కొరవడుతోంది.

విద్యలో రంగపరమైన దృక్పథాలతో (SWAP) ముడిపడిన అనేక విజయగాథలు ఉన్నాయి. ఈ నమూనాను అవలంబించిన బుర్కినఫాసో, ఇథియోపియా, భారతదేశం, నేపాల్, ఉగాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా, జాంబియా వంటి అనేక దేశాలలో నమోదు బాగా పెరిగింది. కానీ సవాళ్లు ఇంకా మిగిలే ఉన్నాయి. అదీకాక ఈ నమూనాలో ఎన్నో మెలికలు ఉన్నాయి. SWApలు విజయవంతం కావాలంటే అవి దృఢమైన రాజకీయ చిత్తశుద్ధిపై ఆధారపడి ఉండాలి, ప్రభుత్వ విభాగాలు అవసరమైన సామర్థ్యం ఉండాలి.

*జాతీయ యాజమాన్యం:* పటిష్టపరిచిన జాతీయ యాజమాన్యం జాతీయ ప్రభుత్వాలు, దాతల మధ్య రెండువైపులా ఉండే భాగస్వామ్యంపై ఆధారపడి ఉంది. సైద్ధాంతికంగా, దాతలు దేశ నాయకత్వాన్ని గౌరవిస్తూ, సామర్థ్యాన్ని పటిష్టపరుస్తుండగా ప్రభుత్వాలు జాతీయ అభివృద్ధి వ్యూహాలు రూపొందించి అమలు చేయాలి. కానీ మొజాంబిక్, భారతదేశంలో విరుద్ధమైన అనుభవాల వలె ప్రభుత్వ నాయకత్వ పరిస్థితులు ఆచరణలో మారుతుంటాయి. భారతదేశంలో సహాయంపై తక్కువగా ఆధారపడడంవల్ల ప్రభుత్వ సామర్థ్యం అధికంగా ఉండడం, సామర్థ్యం అభివృద్ధికి దృఢమైన జాతీయ సంస్థలు ఉండడంవల్ల ఆ దేశం UPE సాధించడంకోసం ప్రాధాన్యతలు నిర్ధారించడంలోనూ, తన జాతీయ కార్యక్రమాన్ని అమలు చేయడంలోనూ పూర్తి నియంత్రణ కలిగిఉంది. మొజాంబిక్‌లో అంతర్యుద్ధం నుండి బయటపడడంవల్ల పాలనా వ్యవస్థ బలహీనంగా ఉండి ప్రక్రియకు నేతృత్వం వహించే సామర్థ్యం లోపించింది. విద్యలో దాని ప్రస్తుత SWAps రూపొందించడానికి మూడేళ్లు పట్టి, ఒప్పందానికి అంగీకరించడానికి ప్రభుత్వానికి, దాతలకుగల సామర్థ్యాన్ని పరీక్షకు పెట్టింది. ఇరువైపులా నైరాశ్యం ఆవరించినప్పటికీ కాలక్రమేణా SWAps, మొజాంబిక్ ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంపొందించి జాతీయ విద్యాకార్యక్రమాన్ని తన చేతుల్లోకి తీసుకొనేలా చేశాయి.

*జాతీయ ప్రాధాన్యాలను సహాయంతో ముడిపెట్టడం, ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించడం* దాతలు దేశాల ప్రాధాన్యతలు, వ్యవస్థలకు అనుగుణంగా వ్యవహరించాలని కొత్త సహాయ అజెండా కోరుతుంది. ప్రక్రియలు సులువుకాకపోయినా, విద్యా రంగం ప్రణాళికలు, జాతీయ యాజమాన్య వ్యవస్థలకు సహాయాన్ని ముడిపెట్టడం సానుకూల ఫలితాలను అందిస్తాయి. వీటిలో రంగాల మధ్య అధిక సమన్వయం, దాతల కార్యకలాపాలను మెరుగ్గా గమనించడం, అధిక ఆర్థిక వెసులుబాటుతో పాటు అభివృద్ధి వ్యయం, తిరిగి జరిగే వ్యయాలకు వర్తించే సహాయం ఉన్నాయి. కాంబోడియాలో 2001లో ప్రారంభించిన ఎడ్యుకేషన్ స్ట్రాటెజిక్ ప్లాన్ ప్రభుత్వం, దాతల మధ్య సన్నిహిత సహకారానికి నాంది పలికింది. ఈ ప్రణాళిక రంగాల మధ్య సమన్వయానికి వాహనం వలె పనిచేసి దాతల చర్యలపై విద్యామంత్రిత్వశాఖ పరిజ్ఞానాన్ని, ప్రభావాన్ని మెరుగుపరిచింది. బుర్కిన ఫాసోలో, ప్రభుత్వ యాజమాన్య వ్యవస్థల ద్వారా సహాయం అందజేయడంవల్ల కనీస విద్యా మంత్రిత్వశాఖ బడ్జెటింగ్, ఆర్థిక రిపోర్టింగ్ మరింత మెరుగ్గా మారి, క్రమేణా దాతలు సాధారణ నిధులందించే ఏర్పాటుకు అంగీకరించడం జరిగింది. జాతీయ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం కెనడా, నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్డమ్‌తో పాటు కొన్ని దాతలు జాతీయ వ్యవస్థల లోటుపాట్లను అంగీకరించి వాటి ద్వారా సహాయాన్ని అందజేయడానికి సుముఖంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా, పోర్చుగల్, అమెరికా వంటి ఇతర దాతలు జాతీయ వ్యవస్థలు మెరుగ్గా పనిచేసేంత వరకు వేచి చూడాలని నిర్ణయించాయి.

దేశాలు సహాయాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలంటే ఎంత సహాయం, ఎప్పుడు అందుతుందో వాటికి తెలియాలి. సహాయం ఎప్పుడు అందుతునేది ముందుగా తెలుసుకోవడం (ప్రెడిక్టబిలిటీ) కోసం జరిగిన ప్రగతి పరిమితంగా ఉంది. స్వల్పకాలిక ప్రెడిక్టబిలిటీ అధికంగా ఉంది. రంగపరంగా బడ్జెట్టుకు సహాయం మరింత ఊహించగల మధ్యకాలిక లేదా దీర్ఘకాలిక సహాయంగా మారలేదు. వర్థమాన దేశాలలో పాలనా పద్ధతులు బలహీనంగా ఉండడమే ఇందుకు కారణం. యూరోపియన్ కమీషన్ MGD కాంట్రాక్టులు, అమెరికా మిల్లెనియం ఛాలెంజ్ కార్పొరేషన్ వంటి తాజా చొరవలు బహుళ సంవత్సర నిబద్ధతలు అందజేయడం ద్వారా దీనిని పరిష్కరిస్తున్నాయి.

*దాతల మధ్య సమన్వయం పెంచడం:* అసమర్థత, లావాదేవీ ఖర్చులను తగ్గించేందుకు ఉద్దేశించిన దాతల మధ్య మెరుగైన సమన్వయానికి కీలక చర్యలను ప్యారిస్ డిక్లరేషన్ గుర్తించింది.

- **సంయుక్త మిషన్లను పెంచడం:** ఒక దేశానికి దాతల మిషన్లను బృందంగా తయారు చేయడంవల్ల లావాదేవీ ఖర్చులు తగ్గుతాయి. సీనియర్ సిబ్బందిని ప్రభుత్వాలు మరింత మెరుగ్గా ఉపయోగించుకోవడానికి ఇది అనుమతిస్తుంది. 2007లో మొత్తం దాతల మిషన్లలో కేవలం 20 శాతం ఉమ్మడిగా నిర్వహించబడ్డాయి. ఇది లక్ష్యం 40 శాతం కన్నా చాలా తక్కువ అయినప్పటికీ ఇతర రంగాలకన్నా విద్యారంగం మరింత ప్రగతి సాధించింది. ఉదాహరణకు హోండురాస్‌లో 2007లో విద్యారంగంలో మొత్తం దాతల మిషన్లలో 73 శాతం జాయింట్ మిషన్లు.

- **దాతల బృందాలను సృష్టించడం:** అనేక దేశాలలో విద్యారంగంలో నియమించిన ప్రధాన దాతలతో దాతల బృందాలు ఏర్పాటవుతున్నాయి. FTI ఉత్ప్రేరక నిధి నుండి నిధులు అందుకునే దేశాలలో ఒక్కటి మినహా అన్ని దేశాలు ఇటువంటి బృందాలు సృష్టించాయి. అయితే దాతలు అందరూ ఒకేవిధంగా ఉండరు, వారందరూ ఒకే వేగంతో పనిచేయడం లేదు. ఉదాహరణకు, నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్‌డమ్, కొన్ని స్కాండినేవియా దేశాలు ఇతరులతో తమ పద్ధతులను సమన్వయపరుస్తూ మార్గదర్శకత్వం వహిస్తుండగా అమెరికా జపాన్ వంటి ఇతర దాతలు సమాంతర వ్యవస్థలతో పనిచేయడాన్ని, కొనసాగించడానికి మొగ్గుచూపుతున్నాయి.

- నహాయం అందించడాన్ని హేతుబద్ధం చేయడం: కొద్ది మంది దాతలు కొద్ది మొత్తాల్లో సహాయాన్ని అందించడంవల్ల లావాదేవీ ఖర్చులు పెరుగుతాయి, నిర్వహణ అసమర్థంగా మారుతుంది. తక్కువ దేశాలకు ఎక్కువ మొత్తం చొప్పున ఒక్కొక్క దేశానికి సహాయం అందజేయడానికి దాతలు చేసిన ప్రయత్నాలు ఇంతవరకు పరిమితంగా ఉన్నాయి. 2005-2006లో 18 దేశాలు, కనీస విద్యకుగాను 12 దాతల నుండి సహాయం స్వీకరించాయి. 2002-2006లో మధ్య కాలంలో అనేక దాతలు గ్రహీత దేశాల సంఖ్య పెంచాయి. అదే సమయంలో కనీస విద్యకు తాము అందించే సహాయాన్ని పెంచాయి. ఆస్ట్రియా, గ్రీస్, ఐర్లాండ్, జపాన్, స్పెయిన్‌తో పాటు అనేక దాతలు సహాయ స్థాయిల కన్నా వేగంగా గ్రహీత దేశాల సంఖ్యను పెంచాయి. దానితో ఒక్కొక్క దేశానికి అందే సహాయం తగ్గిపోయింది. ఇందుకు భిన్నంగా నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్‌డమ్ కనీస విద్యకు తమ పంపిణీలను రెట్టింపు చేసి గ్రహీత దేశాల సంఖ్యను తగ్గించాయి.

### *సహాయం ద్వారా సుపరిపాలనను ప్రోత్సహించడం*

దాతలు సుపరిపాలనపై అధిక పెట్టుబడులు పెడ్తున్నాయి. సహాయ కార్యక్రమాలలో పెరుగుతున్న పాలనాంశాల సంఖ్యను బట్టి వాటికి కేటాయింపులు చేస్తున్నాయి. 2006లో దాతలు మొత్తం రంగపరమైన సహాయంలో 9 శాతం పాలన, పౌరసమాజాలకు కేటాయించాయి. ఇతర రంగాలన్నింటికన్నా దీనికే కేటాయింపు అధికంగా ఉంది.

2006, 2007లో అనేక ప్రధాన దాతలు పాలనపై కొత్త వ్యూహాలను అవలంబించాయి. ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు, యూరోపియన్ కమీషన్ తమ సహాయ కార్యక్రమాల ద్వారా సుపరిపాలనను చురుకుగా ప్రోత్సహిస్తున్నాయి. ఆర్థిక యాజమాన్యం, వికేంద్రీకరణ, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రభుత్వరంగ ఉపాధి అంశాలపై అవి దృష్టిసారిస్తున్నాయి. దాతలు కూడా దేశపు పాలనా ఏర్పాట్ల స్థాయిని కొలిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదాహరణకు యునైటెడ్ కింగ్‌డమ్ అంతర్జాతీయ అభివృద్ధి విభాగం రూపొందించిన దేశపాలన విశ్లేషణ సహాయం తీసుకుంటున్నారు.

దాత దేశాలకు గ్రహీత దేశాల పాలన పట్ల పెరిగిన ఆసక్తి విద్యారంగంలో గ్రహీత దేశాల విధానాలు, కార్యక్రమాలను ప్రభావితం చేస్తోందా? కనీస విద్యను ఇటీవలి ప్రపంచ బ్యాంకు విద్యా ప్రాజెక్టులు, కార్యక్రమాల సమీక్ష పాలన ఏజెండా పట్ల పెరుగుతున్న ఆసక్తిని వెల్లడించింది. హోండూరాస్‌లో పాఠశాలల్లో సముదాయాలను అధికంగా పాల్గొనేలా చేయడాన్ని ప్రోత్సహించడంలో పాలనా అంశాలు కనబడగా, ఇండోనేషియాలో ఉపాధ్యాయుల భర్తీ మోహరింపు, పర్యవేక్షణలో, ఫిలిప్పీన్స్‌లో పాఠశాల ఆధారిత యాజమాన్యంలో ఇవి కనబడ్డాయి. బంగ్లాదేశ్, కెన్యా, పాకిస్థాన్‌లలో SWAPs మరింత బృహత్తరమైన పాలనా అజెండాను ప్రోత్సహిస్తున్నాయి. టీచర్లు, సముదాయం అధికంగా పాల్గొనడం, ప్రైవేటు రంగం భాగస్వామ్యాల ప్రాధాన్యం వంటివి ఇందులో కొన్ని.

పేద దేశాలకు ఏది వర్తిస్తుందో, ఏది ఎక్కువ అవసరమనే దానినిబట్టి కాకుండా దాతలు తమ తమ దేశాలలో ప్రస్తుత దృక్పథాల ఆధారంగా విద్యారంగంలో ఏది చక్కటి పాలన అవుతుందనేది నిర్వచించి, ప్రాధాన్యాలను కేటాయించే ప్రమాదం ఉంది. విద్యలో సుపరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఏది సుపరిపాలన అనేది నిర్ణయించే గుత్తాధిపత్యం దాతలకు ఉండదు.

మొత్తం మీద విద్యకు, కనీస విద్యకు సహాయం స్థాయిలు పెరగకపోవడంవల్ల EFA లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక లోటు తగ్గడం లేదు. అది తగ్గే అవకాశం కూడా కనబడడం లేదు. సహాయ పాలనను మెరుగుపరిచే మార్గాలను దాతలు, దేశాలు గుర్తించి ఉండొచ్చు కానీ ప్రగతి నత్తనడకన సాగుతోంది. మొత్తం మీద సహాయాన్ని పెంచి, దానిని మరింత ప్రభావవపూరితంగా చేయడానికి పటిష్టమైన అంతర్జాతీయ నిబద్ధత లేకుండా EFA లక్ష్యాల సాధన దిశలో సత్వర ప్రగతి సాధించడం అసాధ్యం.

దాతలు తమ తమ దేశాలలో ప్రస్తుత దృక్పథాల ఆధారంగా విద్యారంగంలో ఏది చక్కటి పాలన అవుతుందనేది నిర్వచించి, ప్రాధాన్యాలను కేటాయించే ప్రమాదం ఉంది.

# అధ్యాయం 5.
# విధాన ముగింపులు, సిఫారసులు



విద్యకు గమ్యం చాలా దూరం: యెమెన్‌లో పాఠశాలకు వెళ్లడానికి ఎడారిలో నడుస్తోన్న బాలుడు.

© Abbie Trayler-Smith/PANOS/PANOS

డకార్ కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్‌లో నిర్ధారించిన లక్ష్యాలను సాధించడానికి సాహసోపేతమైన రాజకీయ నాయకత్వం, అనేక స్థాయిలలో మార్పు అవసరం. ప్రభుత్వాలు ఉదాహరణకు ప్రీ-స్కూల్ అవకాశాలను విస్తరించవలసిన ఆవశ్యకత ఉంది. స్కూళ్లలో లక్షలాది పిల్లలను చేర్పించి విద్య పూర్తి చేయించాలి, విద్యా ప్రమాణాలు పెంచాలి, యువత, వయోజనులకు విద్యావకాశాలు విస్తరించాలి. పాలనా సంస్కరణలలో ప్రగతి అతి ముఖ్యం.

ఈ నివేదిక EFA లక్ష్యాల పర్యవేక్షణ ద్వారా వెలువడే పాఠాలను, దృక్పథాల నుండి పాలనా సంస్కరణలను పరిశీలిస్తుంది. ఆఖరి అధ్యాయం విస్తృతమైన ముగింపులకు వచ్చి, విధాన సిఫారసులు చేస్తుంది.

## EFA లక్ష్యాల దిశగా ప్రగతి

EFA లక్ష్యాల దిశగా ప్రగతిని పర్యవేక్షించడం ద్వారా మిశ్రమ చిత్రం లభిస్తుంది. ప్రపంచంలోని కొన్ని అతిపేద దేశాలు అద్భుతంగా ముందంజ వేసి, లభ్యతను పెంపొందించి, UPE దిశలో వేగంగా పురోగమించి, లైంగిక అసమానతలు తగ్గించాయి. అయితే మొత్తం మీద ప్రగతి డకార్ లక్ష్యం సాధించడానికి కావలసినంత వేగంగా లేదు. ప్రగతి మందకొడిగా సాగుతూ ఎన్నో అసమానతలు కలిగిఉంది.

అత్యున్నత స్థాయి అసమానతలు విద్యలో ప్రగతికి, విస్తృత అభివృద్ధి లక్ష్యాలకు అవరోధంగా ఉన్నాయి. EFA లక్ష్యాలను సాధించే విషయమై ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నట్లయితే అవి సమానత్వం, ఇముడ్చుకునే విద్యపై తమ నిబద్ధతను పటిష్టపరచుకోవాలి. నివేదిక ముఖ్యమైన ప్రాధాన్యతలను పేర్కొంది.

### *బాల్యం ఆరంభంలో సంరక్షణ-విద్య*

దేశాల మధ్య తేడాలు లోపల రెండింటిలోనూ ECCE దిశలో ప్రగతి నిరాశజనకంగా, అనేక అసమానతలతో కూడుకుని ఉండి, విద్యలో ప్రగతిని అడ్డుకుంటోంది. ప్రభుత్వాలు, దాతలను నివేదిక ఈ క్రింది విధంగా కోరుతోంది.

- నగదు బదిలీ కార్యక్రమాలు, లక్ష్యిత ఆరోగ్య చొరవలు, ఆరోగ్యరంగాలలో మరింత సమానాంతర ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేయడం వంటి చర్యల ద్వారా విద్యాప్రణాళికలు, పిల్లలకు ఆహార కల్పన మధ్య **వారధులను పటిష్టపరచాలి.**
- పిల్లలందరి కోసం రూపొందించిన ప్రణాళికలలో ప్రతికూల పరిస్థితులలో ఉన్న, అణగారిన వర్గాలకు చెందిన పిల్లలకు కల్పించే ప్రోత్సాహకాలతో **బాల్యం ఆరంభంలో విద్య, సంరక్షణలకు ప్రాధాన్యత** ఇవ్వాలి.

■ పేద కుటుంబాలకు ఉద్దేశించిన వినూత్నమైన సామాజిక సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగిస్తూ పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా **విస్తృత పేదరిక నిర్మూలన నిబద్ధతలను పటిష్టం చేయాలి.**

## సార్వత్రిక ప్రాథమిక విద్య

UPE దిశలో ప్రగతిని వేగిరపరచడానికి రాజకీయ నాయకత్వం ఎంతో అవసరం. చక్కగా పనిచేసిన వారి నుండి గ్రహించిన మూడు పాఠాలను నివేదిక అందిస్తుంది;

■ ప్రాథమిక విద్య లభ్యత, దానిలో పాల్గొనడం, దానిని పూర్తిచేయడంలో వాస్తవికమైన ప్రణాళికతో తగినంత ప్రగతి సాధించేలా చూడడం కోసం మధ్యకాలిక నుండి దీర్ఘకాలిక బడ్జెటరీ కేటాయింపుల మద్దతుతో **బృహత్తర దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ధారించడం.**

■ సమానత్వంతో కూడిన విద్యకు మద్దతునిచ్చే ఆచరణాత్మకమైన వ్యూహాలతో పాటు అసమానతలను తగ్గించడం కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్ధారించడం ద్వారా బాలికలు, ప్రతికూల పరిస్థితులలో ఉన్న బృందాలు, అనర్హమైన ప్రాంతాలలో **సమానత్వానికి మద్దతు ఇవ్వడం.**

■ సాఫీగా ముందుకు సాగడంపై మెరుగైన విద్యా ఫలితాలపై దృష్టిసారించడం, పాఠ్యపుస్తకాల లభ్యత, నాణ్యతలను పెంచడం, ఉపాధ్యాయులకు శిక్షణ, మద్దతును పటిష్టపరచడం, తరగతి పరిమాణాలను చదువు నేర్చుకోవడానికి అనుకూలంగా ఉంచడం ద్వారా **లభ్యతను విస్తరిస్తూ నాణ్యతను పెంచడం.**

## విద్యనాణ్యత

విద్యాభ్యాసంలో లోటుపాట్లను అధిగమించడం కోసం నేపథ్యం లేదా నివాసంతో నిమిత్తం లేకుండా పిల్లలందరు తమ సామర్థ్యాలను పొందడానికి కావలసిన నైపుణ్యాలు, విద్యాఫలితాలతో పాఠశాలల నుండి బయటకు వచ్చేలా చూడడం కోసం జాతీయ అధికారులు, కమ్యూనిటీ అధికారులు, స్థానిక పాఠశాల అధికారులు కలిసి కృషి చేయాలి. చర్య తీసుకోవడానికి కీలకమైన ఐదు రంగాలను నివేదిక గుర్తించింది.

■ తగిన సౌకర్యాలు, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, ఉపయోగపడే పాఠ్యప్రణాళికలు, స్పష్టంగా గుర్తించిన విద్యాఫలితాలతో విద్యార్థులందరికోసం, నాణ్యతగల విద్యను అందించడం ప్రభావపూరితమైన విద్యా వాతావరణాలను సృష్టించడం కోసం **విధాన నిబద్ధతలను పటిష్టం చేయడం.**

■ పిల్లలందరూ కనీసం నాలుగైదు సంవత్సరాలు ప్రాథమిక పాఠశాలకు హాజరయ్యేలా చూసి తమ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కావలసిన కనీస **అక్షరాస్యత, సంఖ్యా జ్ఞాన నైపుణ్యాలు పొందేలా చూడడం.**

■ విద్యాపరిస్థితులు (మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, తరగతి పరిమాణాలు), ప్రక్రియలు (భాష, బోధనా సమయం) ఫలితాలు, ప్రాంతాలు, సముదాయాలు పాఠశాలల మధ్య అంతరాలను కొలవడం, పర్యవేక్షించడం, విద్య నాణ్యతను మదింపుచేయడం చేయడం కోసం సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం.

■ **పిల్లలకు తగినంత బోధనా సమయం** లభించేలా చూడడం కోసం ప్రస్తుత విధానాలు, నిబంధనలను సవరించడం. ఉద్దేశించిన, వాస్తవ బోధనా సమయాల మధ్య అంతరాన్ని అన్ని పాఠశాలలు తగ్గించడం.

■ తులనాత్మక ప్రాంతీయ, అంతర్జాతీయ విద్యామదింపులలో పాల్గొనడం, జాతీయ విధానంలో నేర్చుకున్న పాఠాలను అమలుచేయడం, ప్రతి దేశపు ప్రత్యేక అవసరాలు, లక్ష్యాలను అత్యుత్తమంగా ప్రతిబింబించే జాతీయ మదింపులను అభివృద్ధి చేయడం.

## అసమానతల అధిగమించడం - జాతీయ పాలనా సంస్కరణల నుండి పాఠాలు.

EFA లక్ష్యాలు సాధించి, విద్యార్థి విద్యాఫలితాలు మెరుగుపరచి, అవకాశాలను సమానం చేయడానికి విద్యలో చక్కటి పాలన అవసరం. కానీ అనేక దేశాలలో పాలన సంస్కరణలలో రెండు ప్రధాన లోపాలు ఉన్నాయి. అసమానతలను ఎదుర్కోవడంపట్ల శ్రద్ధ లేకపోవడం, నమూనాలను అమలుచేసే వైఖరి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రైవేటు రంగాన్ని ఆశ్రయించడం. విద్య పాలనలో కొత్త దృక్పథాలు అవసరం. ప్రభుత్వ చర్య అవసరమైన రంగాలను నివేదిక గుర్తించింది.

■ **సంపద, ప్రాంతం, జాతి, లింగం** ఇతర ప్రతికూల సూచికల ఆధారంగా అసమానతలను తగ్గించడానికి నిబద్ధులు కావడం. అసమానతలు తగ్గించడం. తమ ఫలితం దిశగా ప్రగతిని పర్యవేక్షించడం కోసం ప్రభుత్వాలు చక్కగా నిర్వచించిన లక్ష్యాలను అభివృద్ధి చేయాలి.

■ **ప్రభుత్వాల లోపల, దానికి అవల** (పౌర సమాజం, ప్రైవేటు రంగం, బలహీన వర్గాలు) మెరుగైన సమన్వయం, స్పష్టమైన విధాన ఉద్దేశాల ద్వారా అసమానతలు ఎదుర్కోవడం, విద్య లక్ష్యాలు సాధించడం కోసం రాజకీయ నాయకత్వాన్ని కొనసాగించడం.

■ అందరికీ విద్య దిశలో ప్రగతికి అవరోధంగా మారిన లోతైన సాంఘిక అసమానతలు, **పేదరికాన్ని తగ్గించే విధానాలను పటిష్టం చేయడం.**

■ ప్రాంతాలు, సముదాయాలు, పాఠశాలల మధ్య విద్యా ఫలితాలలో అసమానతలను తగ్గించేలా చూడడం, **విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంచడం.**

■ ముఖ్యంగా విద్యపై అతి తక్కువగా పెట్టుబడిపెడ్తోన్న **వర్ధమాన దేశాలలో జాతీయ విద్య వ్యయాన్ని పెంచడం.**

■ **అసమానతలు తగ్గించడం కోసం మరింత ఖచ్చితమైన అంచనా** వ్యయాలు, బలహీన వర్గాలను చేరుకోవడం కోసం ప్రోత్సాహకాల అభివృద్ధి ద్వారా ప్రతికూల పరిస్థితులలో ఉన్న పిల్లలను చేరుకోవడం కోసం ఆర్థిక వ్యూహాలకు నట్టనడుమ సమానత్వాన్ని ఉంచడం.

EFA లక్ష్యాలు సాధించి, విద్యార్థి విద్యాఫలితాలు మెరుగుపరచి, అవకాశాలను సమానం చేయడానికి విద్యలో చక్కటి పాలన అవసరం.

- వనరులను పేదరికం స్థాయిలతో, విద్య లభ్యంకాకపోవడాలతో అనుసంధానించే ఆర్థిక సూత్రాల ద్వారా సమానత్వం పట్ల అంతర్గత నిబద్ధత **వికేంద్రీకరణలో ఉండేలా చూడడం.**

- **స్కూలులో పోటీ, ఎంచుకునే అవకాశం,** ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలకు వాటి పరిమితులు ఉన్నాయని గుర్తించడం. ప్రభుత్వ విద్యావ్యవస్థ సక్రమంగా పనిచేయనట్లయితే దానిని చక్కదిద్దడానికి ప్రాధాన్యత ఇవ్వడం.

- **అన్ని ప్రాంతాలు, పాఠశాలల్లో ముఖ్యంగా మారుమూల,** అనర్హమైన ప్రాంతాలలో తగినంత మంది యోగ్యులైన ఉపాధ్యాయులు ఉండేలా చూడడం కోసం ఉపాధ్యాయుల భర్తీ, మోహరింపు, ప్రేరణలను పటిష్టపరచడం.

దాతలు కనీస విద్యకు సహాయం పెంచాలి ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలకు సహాయం పెంచాలి.

## సహాయదాతలు: హామీలు నిలబెట్టుకోవడం

వర్ధమాన దేశాల ప్రభుత్వాలపై EFA లక్ష్యాలను సాధించవలసిన బాధ్యత ఉంది. తమ ఆర్థిక హామీలను పెంచడం, సహాయ హామీలను మెరుగుపరచడం, జాతీయ ప్రాధాన్యతలకు మద్దతుగా సహాయం ఉపయోగించేలా చూడడం ద్వారా అభివృద్ధి చెందిన దేశాలు వాటికి సహాయపడగలవు. ఈ నివేదిక అనేక కీలక రంగాలలో తీసుకోవలసిన చర్యలను ప్రతిపాదించింది.

- **కనీస విద్యకు సహాయం పెంచడం** ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలకు ప్రధాన EFA రంగాలలో ఆర్థిక అసమానతలు అధిగమించడం కోసం దాదాపు 700 కోట్ల అమెరికన్ డాలర్ల సహాయాన్ని అందించడం.

- EFA లక్ష్యాలకు ఆర్థిక సహాయం కొనసాగేలా చూడడం కోసం, కనీస విద్యకు సహాయం అందించడం కోసం **నిబద్ధులైన దాత దేశాల బృందాన్ని విస్తరించడం.**

- **తక్కువ ఆదాయ దేశాలకు కనీస విద్య కోసం మరిన్ని నిధులు** అందించడం ద్వారా విద్యకు సహాయం అందించడంలో సమానత్వానికి నిబద్ధులుకావడం. అనేక దాతలు - ఫ్రాన్స్, జర్మనీలతో సహా - తమ సహాయ కేటాయింపులను తక్షణం సమీక్షించాలి.

- **ఫాస్ట్‌ట్రాక్ ఇనిషియేటివ్‌కు ప్రోత్సాహాన్ని** ఇచ్చి అంచనావేసిన ఆర్థిక లోటును పూరించడం - ఇది ఆమోదిత ప్రణాళికలుగల దేశాలలో 2010 నాటికి యేటా 220 కోట్ల అమెరికన్ డాలర్లు ఉంటుందని అంచనా.

- ప్యారిస్ డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లుగా, జాతీయ ప్రాధాన్యతలతో సహాయాన్ని ముడిపెట్టడం. మెరుగైన సమన్వయం, **జాతీయ ఆర్థిక యాజమాన్య వ్యవస్థలను ఎక్కువగా ఉపయోగించడం,** సహాయం సరఫరాలో ఎక్కువ ప్రెడిక్టబిలిటీ ద్వారా సహాయాన్ని మెరుగ్గా ఉపయోగించుకోవడం, లావాదేవీ ఖర్చులు తగ్గించడం.

## ప్రభుత్వేతర పాత్రధారులు - కీలక పాత్ర

నివేదిక విద్యలో ప్రభుత్వ నాయకత్వం, ప్రభుత్వ విధానాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఇది ప్రభుత్వేతర పాత్రధారుల పాత్రను తగ్గించదు. EFA లక్ష్యాలను సాధించడానికి అనేక స్థాయిలలో భాగస్వామ్యాలు అవసరం. పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య, పౌర సమాజ సంస్థ, ప్రభుత్వ పాత్రధారుల మధ్య, విద్యనందించే ప్రభుత్వ - ప్రభుత్వేతర సంస్థల మధ్య, పౌరసమాజ సంస్థలు కూటమిలు ఇవి చేయాలి:

- **గొంతులేని వారికి ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలి.** విద్యను అందించే ప్రక్రియలో, బలహీన వర్గాలు, మురికి వాడల వాసులు, బాలకార్మికులు, నిమ్న కులాలు, ఆదివాసీలు - వంటివారికి ప్రాతినిధ్యం కొనసాగించాలి.

- **విద్య లభ్యతకు మద్దతు ఇవ్వడం,** సామర్థ్యం నిర్మించడానికి ప్రభుత్వాలను జవాబుదారీగా చేయాలి.

అసమానతలు అధిగమించడానికి సుపరిపాలన అనేది ప్రభుత్వ విధానాలన్నింటికీ కేంద్ర బిందువు కావాలి. పిల్లలందరి అవసరాలు తీర్చగల ముఖ్యంగా అత్యంత అణగారిన వర్గాల వారిని కలుపుకునిపోయే, ప్రతిస్పందించే విద్యావ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఇది అవసరం - 2015 నాటికి ప్రపంచం EFA లక్ష్యాలను సాధించాలంటే సమానత్వాన్ని పెంపొందించే విద్యావ్యవస్థలను నిర్మించడం ఎంతో ముఖ్యం.

# అసమానతలు అధిగమించడం:
# పాలన ఎందుకు ముఖ్యం

విద్య ఒక ప్రాథమిక మానవ హక్కు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సంపద, లింగం, ప్రాంతం, భాష, ఇతర ప్రతికూలతల సూచికల ఆధారంగా విద్యలో అసమానతలు విస్తృతంగా ఉన్నాయి. 2000లో 160పైగా ప్రభుత్వాలు ఆమోదించిన అందరికీ విద్య (EFA) ఆరు లక్ష్యాలను సాధించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఈ అంతరాయం గండికొట్టే ప్రమాదం ఉంది. అధిక సమానత్వాన్ని సాధించేందుకు ఉద్దేశించిన వ్యూహాలను EFA ఎజెండాకు కేంద్రబిందువు వద్ద ఉంచలేకపోవడంవల్ల లక్షల మంది పిల్లలు, యువతీయువకులు, వయోజనులు విద్యను పొందే అవకాశాలను కోల్పోతున్నారు. వారు తమ సామర్థ్యాన్ని సాధించి, పేదరికం నుండి బయటపడి, సమాజంలో పూర్తి పాల్గొనడం కోసం వారికి విద్యను పొందే అవకాశాలు అవసరం.

ఇది EFA గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ ఏడవ ఎడిషన్ సారాంశం. EFA లక్ష్యాల దిశగా జరుగుతున్న ప్రగతిని ఇది వివరిస్తుంది. వదిలివేసిన వాటిపై దృష్టిసారిస్తూ నివేదిక విద్యపాలనా సంస్కరణలలో ప్రస్తుత దృక్పథాలను పరిశీలిస్తుంది, అవి విద్య అందుబాటు, నాణ్యత, పాల్గొనడం, జవాబుదారీతనాలను మెరుగుపరచడానికి తోడ్పడుతున్నాయా అనేది మదింపు చేస్తుంది. అది సహాయ పాలనను కూడా పరిశీలిస్తుంది. నిధుల కొరత కారణంగా ఏ జాతీయ విద్యావ్యూహం విఫలం కాకుండా చూస్తామని ధనిక దేశాలు వాగ్దానం చేశాయి. కానీ ఈ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదు.

పూర్తి నివేదిక సమగ్ర విద్య గణాంకాలు, సూచికలు ఇతర భాష ఎడిషన్లు ఆన్‌లైన్‌లో www.efareport.unesco.org లభిస్తాయి.

యునెస్కో
ప్రచురణ

United Nations
Educational, Scientific and
Cultural Organization

EFA GMR
అందరికీ
విద్య
గ్లోబల్
మానిటరింగ్
రిపోర్ట్

ముఖచిత్రం

ఇండోనేషియాకు చెందిన ఈ బాలుడు పేద కుటుంబాలకు చెందిన తన వయసు ఇతర పిల్లల వలె కాకుండా బడిలో చదవడం, రాయడం నేర్చుకుంటున్నాడు.

© బాడీఫిలిప్ / హెచ్‌డిఎ-క్యుయుఐ